శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి
జీవితచరిత్ర

UDL/ROP
2662/ROP
Acc no 20700

రచన – సంకలనం :

పొట్లూరి ప్రసాద్

శ్రీ అమరనాగలింగేశ్వర స్వామివారి దేవస్థానములు
ఎరుకలపూడి : : తెనాలి మండలం
గుంటూరు జిల్లా.

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి జీవితచరిత్ర

రచన - సంకలనం
పొట్లూరి ప్రసాద్, స్టెనో

ప్రతులు : 5000

ప్రథమ ముద్రణ : జనవరి 1995

కాపీరైట్స్ :
శ్రీ అమరనాగలింగేశ్వరస్వామివార్ల దేవస్థానములు,
ఎరుకలపూడి, తెనాలి మండలం గుంటూరు జిల్లా.
522 306

వెల : రూ. **25/-**

ప్రతులకు :

శ్రీ శింగంశెట్టి రాధాకృష్ణమూర్తి
అధ్యక్షులు,
శ్రీ అమరనాగలింగేశ్వరస్వామివారి దేవస్థానములు
ఎరుకలపూడి గ్రామం, తెనాలిమండలం,
గుంటూరుజిల్లా.

ఇంటి అడ్రసు :

డిప్యూటీ తహాశీల్దారు
1/3 విద్యానగర్, రింగురోడ్డు
గుంటూరు - 522 007.

Printed at :

Sree Lakshmi Press,
14/1, Arundelpet, Guntur.
Phone : 230643

ACC NO
20700

అంకితం

శ్రీ అమరనాగలింగేశ్వరస్వామివారి

అష్టమ వార్షికోత్సవ మహోత్సవాలలో

26-1-95 - 27-1-95 తేదీలలో

ద్విగుణీకృత ఉత్సాహంతో పాల్గొనుచున్న

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి

దివ్య చరణారవిందములకు

భక్తిపూర్వక సమర్పణ

27-1-95

శ్రీ ఆత్మూరి సర్వేశ్వరరావు
జయలక్ష్మి

ఓం సాయిరాం



శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామీజి

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతాం ।
ధర్మసంస్థాపనార్థాయ
సంభవామి యుగేయుగే ॥

– శ్రీ అమరనాగలింగేశ్వర సేవాసమితి

విషయ సూచిక

విషయము	పేజీనెం.
1. ముందుమాట	i
2. శ్రీ చిన్నిస్వామివారి ఆధ్యాత్మిక ప్రబోధము	ii
3. కృతజ్ఞతాకుసుమాంజలి	iv
4. ఉపోద్ఘాతము	vi
5. శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి జీవితవృత్తాంతము	17
6. శ్రీ చిన్నిస్వామివారి మహిమలు - మహత్మ్యములు	30
7. శ్రీ చిన్నిస్వామివారి కార్యక్రమాలు - మనోభావాలు	38
8. శ్రీ చిన్నిస్వామివారి దివ్యస్వప్నానుభూతులు	40
9. శ్రీ చిన్నిస్వామివారి దివ్యసందేశములు - సూక్తులు	43
10. శ్రీ షిరిడి సాయిరాం వారి దివ్యసందేశములు - కలియుగ ప్రళయాలు - శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి ద్వారా ప్రవచింపబడినది	45
11. మానససరోవరం - హిమాలయప్రదక్షణ	53
12. దైవదూతలు	55
13. మాట్లాడే దేవుడు	63
14. శ్రీ చిన్నిస్వామి గురించి	64
15. సంతానదేవత - నాగేంద్రస్వామి	65
16. శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి వారి ఆశీస్సులతో దేవస్థానం దినదినాభివృద్ధి - ఒక సమీక్ష	66
17. దేవస్థానములో విశేష పర్వదినములు	67
18. శ్రీశ్రీశ్రీ చిన్నస్వామివారి పూజ, ప్రశ్నకార్యక్రమములు - ఆదివారం	69
19. శ్రీ నాగేంద్రస్వామి - శ్రీ షిరిడిసాయి - శ్రీ చిన్నిస్వామి సాయిప్రభ మాసపత్రిక విశ్లేషణ	71

గ్రంథ ముద్రణకు ద్రవ్య సహాయమొసంగిన దాతలు : శ్రీ ఆత్మూరి సర్వేశ్వరరావు, జయలక్ష్మి దంపతులు, విజయవాడ

ముందుమాట

మానవరూపంలో దైవశక్తిని ఆరాధిస్తూ, సేవించటం పూర్వజన్మ సుకృతం. శ్రీ చిన్నిస్వామి వారి సేవలో నా జీవితం ధన్యమైంది. శ్రీ షిరిడి సాయిబాబా వారి దివ్యాత్మతో శ్రీ చిన్నిస్వామివారి ఆధ్యాత్మిక సంభాషణ 7 భాషలలో ప్రతి ఆదివారం వినటం జీవితంలో అత్యంత ఆనందదాయకమైతే, ఆ దివ్య సందేశాలను వ్రాసుకోగల అర్హత పొందిన నా జన్మ పునీతమైంది. శ్రీ షిరిడి సాయిబాబా వారి అనుగ్రహం మారుమూల పల్లెలకు సైతం ప్రసరించి వేల సంఖ్యలో బాబా మందిరాలు వెలసాయి. కోట్లాది జీవులు శ్రీ సాయిబాబాను విశ్వసించి భక్తి పారవశ్యంతో సర్వకాల సర్వావస్థలందు ఆ మహాత్ముని అనుగ్రహం పొందుతున్నారు. శ్రీ చిన్నిస్వామి వారు సాక్షాత్తు ఆ శ్రీ సాయిబాబా అంశ. కారణజన్మురాలు కావుననే శ్రీ చిన్నిస్వామి ప్రత్యక్షంగా శ్రీ సాయిబాబా వారితో ఆత్మసంభాషణ చేయగలుగుతున్నారు. వేరే ఏ మందిరంలో గాని ఏ భక్తులకు గాని యీ దివ్య దైవాంశ సంక్రమించియుండలేదు. ఆ దివ్య దైవ సంభాషణలలో కృత, త్రేతా, ద్వాపర యుగములలో జరిగిన జ్ఞాన, ధ్యాన, యోగ, తపస్సు విశేషాల విశదీకరణే కాక కలియుగంలో భవిషద్వాణి గురించి వివరించటం అపూర్వ విశేషం. శ్రీ చిన్నిస్వామివారి జీవితచరిత్రతో పాటు శ్రీ షిరిడి బాబా దివ్య దైవసందేశాలను రచించటం నాకు శ్రీ చిన్నిస్వామి వారు అనుగ్రహించిన మహాదవకాశం. ఈ గ్రంధరచనతో నా జీవితంలో ఇప్పటివరకు తెలిసి - తెలియక చేసిన పాప కృత్యాల ప్రక్షాళనమైనదని సగర్వంగా వ్రాయగలుగుతున్నానంటే - కేవలం శ్రీ చిన్నిస్వామివారి అనుగ్రహ ఆదరణలని తదాత్మకంగా మనవిచేసుకొంటున్నాను.

పుట్ట క్షేత్రమునకు వచ్చు మార్గములు :

i) బస్సు మార్గము : a) తెనాలి - విజయవాడ మార్గములో నందివెలుగు వద్ద దిగి 2 కిలోమీటర్లు దూరములో నున్న పుట్టవద్దకు చేరుటకు ఆటో వసతి గలదు.

b) తెనాలి - గుంటూరు (వయా నందివెలుగు) మార్గములో ఎరుకలపూడి అడ్డరోడ్డువద్ద దిగవలెను.

ii) రైలు మార్గము : తెనాలి - విజయవాడ రైలు మార్గములో కొలకలూరు రైల్వేస్టేషను వద్ద దిగిన 2 కిలోమీటర్ల దూరములో క్షేత్రము గలదు.

ఓం నమో శ్రీ చిన్నిస్వామి

ఇట్లు
పొట్లూరి ప్రసాద్, స్టెనో
రచయిత

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి వారి
ఫోన్ నెం :
తెనాలి - 08644-81-364

శ్రీ చిన్నిస్వామివారి ఆధ్యాత్మిక ప్రబోధం

ఆత్మ స్వరూపులారా!

మానవసేవయే మాధవ సేవ "జీవో దేవస్సనాతనః" జీవుడే దైవము. జీవుడు దైవమనే సంగతి గ్రహించిన ప్రతివారూ తమ నిజస్వరూపములను గ్రహించి ప్రేమతోను సహకారభావముతోను జీవిస్తూ హెచ్చుతగ్గుల తారతమ్యములు పేద ధనిక భావములు లేక అంతా ఒక్కటే అంతా దైవ ప్రతిరూపాలేనన్న జ్ఞప్తితో జీవిస్తూంటారు. ప్రతి దైవస్వరూపము వివిధ రూపాలలో ఆనందాన్ని పొందుతుంది. ఒకరు ఆధ్యాత్మిక జ్ఞానభిక్షవల్ల ఆనందం పొందుతుంటే వేరొకరు కలిలో ఉన్న ఆకలి లోటుపాట్లను తీర్చుకొనుటకు అన్నదానభిక్షవల్ల తృప్తి పొందవచ్చు.

జీవుల్లో కూడా అనేక రకాలు ఉన్నవి. లౌకిక జీవనము సాగించటానికి మానవునకు కావలసినది ఆహారము. దివ్యజీవనాన్ని సాగించేవారికి కావలసినది ఆధ్యాత్మిక జ్ఞానభిక్ష - ప్రేమభిక్ష. ఇవి లౌకిక భిక్షలు. ధనముతో కొనజాలనివి. కాని లౌకికజీవనం సాగించటానికి లౌకిక ధనము కావలయును.

యుగయుగములకు శాస్త్రములు అనేక విధములుగా తెలియపరచుచున్నవి.

కృతయుగంలో – తపస్సు
త్రేతాయుగంలో – జ్ఞానము
ద్వాపరయుగంలో – యజ్ఞము
కలికాలములో – దానము

ఎవరైనను ఎందుమూలముగానైనను విరివిగా అన్నదానము చేయుదురో వారే గొప్ప అదృష్టవంతులు. తైత్తిరీయోపనిషత్తులో నుడివిన విధముగానే ఆహారమే బ్రహ్మస్వరూపము. ఆహారము నుండియే సమస్త జీవులు జన్మించినవి. చనిపోయిన తరువాత అవి తిరిగి ఆహారంలో ప్రవేశించును. అన్నదానము లేకున్నచో ఇతరదానములెన్ని చేసినను ప్రకాశించవు. ఎట్లనగా చంద్రుడు లేని నక్షత్రమువలె భక్తి లేని భజనవలె, ఉప్పులేని మజ్జిగవలే రుచించవు. అందువలననే ఏ పుణ్యకార్యమందైన అన్నదానము చేయుదురు. కలియుగాన నిర్వర్తించగల కార్యములు మోక్షసాధనలు భగవన్నామస్మరణము, యోగము, ధ్యానము అవకాశాన్ని బట్టి ఏదైనను నిర్వహించవచ్చు.

మానవులు సాధువులు కాకపోయినా సరళస్వభావం కావడం సాంఘిక జీవనానికి అవసరం. మనుష్యుల తత్వం మోసం. భగవంతుడు భోళాశంకరుడు - సరళస్వభావుడు. భగవంతుని దర్శించటం బ్రహ్మానందం తద్వారా మనస్సు పరవశమౌతుంది. కపటం వలన హృదయం కుచించుకుపోతుంది. కుంచిత హృదయంలోకి పరమాత్మ్ముడు ప్రవేశింపలేడు. పరమాత్మ్మని తమ హృదయంలో నిలుపుకోవాలన్న వాళ్ళు హృదయాలను సరళం చేసుకోవడం, క్షమాగుణం, అహింస, సత్యవాక్కు, సమత, ఇంద్రియాలను గెలవడం, శమం, త్యాగం - వీటిలో ఏవైనా మానవుడిని ఉన్నతదశకు చేర్చగలవు. నరులలోని మానవతా లక్షణాలు నిరంతరాభ్యాసము వల్ల వచ్చేవి. తపస్సు యితరులకు చూపించేది కాదు. మానవుడు స్వచ్ఛందంగాను ఆనందంతోను భగవదన్వేషణ సాధారణంగా ప్రారంభించడు. తన మనస్సును మరల్చుకోలేని ప్రాపంచిక విషయాల యెడ కలిగిన అసంతృప్తి వల్ల నిస్సహాయతకు గురయిన క్షణంలో మానవుడు భగవంతుని యందు మనస్సు కేంద్రీకృతం చేయగలడు. భగవత్చైతన్యం పొందాలని భక్తి పిపాసలతో తహతహలాడుతూ సత్యాన్ని గురించి ఉన్నతమైన అనుభూతి కొరకై అన్వేషణ సాగించాలనే స్థితికి ప్రతి ఆత్మ ఏదో ఒక జీవితకాలంలో సిద్ధపడవలసినదే. మానవుడు తన్ను అధోగతిలోనుంచిన కారణాల కై తన హృదయంలో వెదుకుకుని ముళ్ళవంటి పుంఖాలను త్రెంచుకుని భగవంతుని కనుగొనుటే జీవిత పరమావధియనిపించినపుడు ఆత్మ భగవత్సాక్షాత్కారము పొందుతుంది. మానవుడు సుఖం, కోరిక, మృత్యువుల స్వభావాన్ని అర్థం చేసుకోవటం ద్వారా భయాందోళనల నుండి విముక్తి పొందగలడు. నిర్భీతి నిరీహ నిర్మాత్సర్యాలతో జీవించగలిగితే సత్ఫలితాలు కలుగుతాయి. మనసు కేంద్రీకృతం చేయుటకు సమయం రావాలి అనుకొనుట పొరపాటు.

మానవులు సత్య, ధర్మ, శాంతి, ప్రేమల మేళవింపయిన సన్మార్గములో జీవన విధానాన్ని క్రమబద్ధీకరణ చేయగలిగితే అశాంతి మానసిక రుగ్మతలనధిగమించి ద్విగుణీకృతమైన ఆనందహేలలో సర్వేశ్వరానుగ్రహం పొందగలరు.

ఓం తత్సత్

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి

కృతజ్ఞతా కుసుమాంజలి

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి శ్రీ నాగేంద్రస్వామి అవాహముతో శ్రీ షిరిడి సాయి బాబా అంశతో సౌభాగ్య బ్రహ్మానంద ప్రసాదమును ప్రసాదించే ఆత్మస్వరూపురాలయి, మానవ కళ్యాణమునకు కంకణబద్ధురాలై ఎరుకలపూడి గ్రామ పొలిమేరలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన యజ్ఞపుణ్యవల్మీకప్రాంగణమందు భక్తకోటిని పునీతులను చేస్తూ ప్రతి ఆదివారం వేలాది భక్తవరేణ్యులనాశీర్వదించి వారి శారీరక, మానసిక, ఆర్థిక పరిస్థితులను అడుగకనే దివ్యదైవదృష్టిశక్తితో ఏమియు ధనమాశింపక విశదీకరించుట ఈ కలియుగములో అపూర్వము అద్వితీయము. యీ అనన్య మహిమగల శ్రీ చిన్నిస్వామి వారి జీవిత చరిత్ర గ్రంధరూపంలో మలచవలెనను కోర్కె శ్రీ అమరలింగేశ్వరస్వామివారి సేవాసమితి కమిటీసభ్యులకు ప్రేరేపించటం శ్రీ నాగేంద్ర శ్రీ షిరిడిబాబాల దైవాదేశము వలన శ్రీ చిన్నిస్వామి వారికి సంక్రమించిన అవ్యాజ ఈశ్వరకరుణతో చేయు మానవసేవను విస్తృతంగా ప్రచారం చేసి యావదాంధ్ర ప్రజానీకమునకు అందచేసిన భక్తులు పరవశించుటయే కాక శ్రీ చిన్నిస్వామివారిని దర్శించి తరించెదరని ఆకాంక్ష.

జీవితచరిత్ర రచయిత, స్టెనో ప్రసాద్ అత్యంత విశ్వాసపాత్రుడే కాక శ్రీ చిన్నిస్వామివారిచే గుర్తింపబడి ముఖ్యశిష్యుడిగా అనుగ్రహింపబడిన జీవన్ముక్తుడు. ఎంతోకృషితో ఈ గ్రంధానికి 1948 నుండి ఉన్నచరిత్రను, శ్రీ స్వామి మహిమలను, వివిధ ఆధ్యాత్మిక దివ్యదైవసందేశాలను, కలియుగ మారణహోమాది విశేషాలను - భవిషధ్వాణిని - సేకరించి రచనారూపు చేసినందుకు కృతజ్ఞులు.

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారు నిర్వర్తించు ఆధ్యాత్మిక కార్యక్రమములు 8 సంవత్సరముల నుండి ఈ దేవాలయమునకు ఆర్థికముగా ఏ మాత్రము వనరులు అధికంగా అనుగ్రహింపక కేవలం దేవాలయ అభివృద్ధికి మాత్రమే సరిపోవు ధనము సమకూర్చుచు నిస్వార్థ సేవాకారణంగా, ఈ చిన్ని గ్రంథరాజ ముద్రణకు తగినన్ని వనరులు లభించలేదు. ఈ తరుణములో శ్రీ స్వామివారి అత్యంత ప్రీతిపాత్రుడైన భక్తశ్రేష్ఠుడు శ్రీ ఆత్మూరి సర్వేశ్వరరావు భార్య జయలక్ష్మి గార్లు పరమానందముతో క్షేత్రములో నిర్వహించు ప్రతి కార్యక్రమమునకు ప్రాముఖ్యత వహించి ఆర్థిక పరంగా ఏ లోటు రానివ్వని యీ భక్తాగ్రేసరులు ఈ గ్రంధమును ముద్రించి శ్రీ చిన్ని

స్వామివారికి అంకితమొనర్చుటకు నిర్ణయించుకున్నందుకు వారికి కృతజ్ఞతాంజలులు సమర్పించుకొంటున్నాను.

ఈ గ్రంథరాజాన్ని యుద్ధ ప్రాతిపదికపై ముద్రించి సకాలంలో గ్రంధావిష్కరణకు తోడ్పడిన శ్రీ లక్ష్మిప్రెస్, గుంటూరు యాజమాన్యం, వర్కర్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు.

శ్రీ రాయపాటి సాంబశివరావు గారు బహువిధ ప్రజ్ఞాదురంధరులు - ప్రముఖ రాజకీయవేత్తయే గాక, ఆధ్యాత్మికంగా తారాజువ్వమాదిరి దూసుకువెళుతున్న దివ్యాత్మస్వరూపులు. శ్రీ చిన్నిస్వామివారి అనుగ్రహంతో వారు ఈ గ్రంథరాజమును శ్రీ అమరనాగేంద్రస్వామి ఆవాహకురాలైన శ్రీ చిన్నిస్వామివారి సమక్షములో గ్రంధావిష్కరణ చేసి ఆ సర్వేశ్వరుని అనుగ్రహపాత్రులవగా, మా కమిటీ తరపున కృతజ్ఞతా కుసుమాలు సమర్పించుట మా ధర్మము.

ఇట్లు
శ్రీ శింగంశెట్టి రాధాకృష్ణమూర్తి,
అధ్యక్షులు
శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి సేవాసమితి

- ఓం సాయిరాం -

ఉపోద్ఘాతము

మన ఇంద్రియాలకు, మనస్సుకు ఎన్నడూ గోచరించని భగవంతుడు, పరలోకము, పునర్జన్మలాంటివి వున్నాయని మానవజాతికి ఎలా తెలిసింది. ఈ ఆధ్యాత్మిక విద్యకు మూలం వేదాలు, ఉపనిషత్తులు, బైబిలు, ఖురాను - మరియు బౌద్ధ, జైన, పార్శీ, క్రైస్తవ, ముస్లిం మతప్రవక్తల దివ్యానుభవసత్యాలు. కాని ఏ గ్రంధాలు గాని, ప్రవక్తలు గాని జననమరణ రహస్యాల్ని తెలుపలేకపోయాయి. ఈ పరిస్థితిలో మానవజాతి దేనిని విశ్వసించాలి ఏ మార్గాన్ని అనుసరించాలి. మానవులకు గోచరం కాని అపూర్వశక్తి ఈ కాలచక్రాన్ని నడిపిస్తూందనేది సత్యం. సృష్టి మొదలయినప్పటి నుండి భూమి, ఆకాశం, నీరు, గాలి వాటి ప్రకృతి ధర్మాలను నిర్వర్తిస్తూనే వున్నాయి. మానవ జీవనావసరములకు కావలసిన అన్ని వనరులు సమకూరుతూనే ఉన్నాయి. కాని ఈ కలియుగ ప్రభావం వలన మానవత్వం దిగజారిపోతూంది. కాలక్రమేణా ఒకప్రక్క బక్కచిక్కిన ప్రేగులతో, గూడులేక, కుంటి, కుష్టు, గ్రుడ్డి, చెవిటి, మూగ అనాధ బాలబాలికలు, వృద్ధులు ఒకపూట అన్నంకోసం ఆక్రోశిస్తూ వుంటే మరోవైపు బీరువాల నిండుగా రెపరెపలాడే వస్త్రాలు, లెక్కపెట్టే ఓపికలేనంత ధనసంపద, ఆధునికనాగరికతతో పెట్రేగిపోతున్న విచ్చలవిడి జీవనవిధానం - ఎందుకని ఈ దుస్థితి. కలికాల మహిమనుకోవాలా? బ్రహ్మంగారి కాలజ్ఞానం, నోష్టర్‌డామన్ భవిష్యద్వాణి, బైబిలు-ఖురాన్‌లలో వివరింపబడినవిధంగా కలియుగాంతం రానున్నదా! ఈ పరిస్థితులలో మానవులు నిర్వహించవలసిన క్రతువులు ఏమీగోచరం అగుటలేదు. మానవులు శాస్త్రాధారంగా ఎంతో ప్రగతిసాధించారు. కాని ఒక గులాబీపూవును కాని, నెత్తుటిబొట్టును గాని, గడ్డిపోచను గాని సృష్టించలేకపోయారు. ఈ ప్రకృతి యింతలయబద్ధంగా ఎవరు శాసిస్తున్నారు? ఎందుకు శాసిస్తున్నారు? ఏ శక్తి యీ సకలచరాచర జగత్తుని క్రమబద్దం చేస్తుందో, ఏ శక్తి ఋతుపవనాలను, ప్రకృతిని, మానవులను, పశుపక్ష్యాదులను లయబద్ధం చేస్తుందో నేటివరకు ఆ శక్తి మానవ మేధస్సుకి అగమ్యగోచరంగానే వుంది. అలానే జననమరణాలు కూడా నిగూఢంగానే ఉండిపోయాయి. మానవులకు గడిచే ప్రతి ఒక్కరోజు మృత్యువుకు దగ్గరవుతున్నారనేది సత్యమే కదా. మరి మనం ఏం చేయాలి. ఏమీచేయలేం. ఎందుకంటే నేటి జీవనప్రమాణం పూర్తిగా స్వార్ధపూరితమయిపోయింది. మానవుడు ప్రకృతి ధర్మముతో సహకరించి జీవితము సాగించుటకు బదులు, స్వతంత్రుడనని, ప్రయోజకుడనని,

ప్రకృతిని శాస్త్రపరంగా శాసించగలనని, సుఖమే పరిణామగమ్యమని అజ్ఞానముతో అహంకారపూరితుడయి ప్రకృతిధర్మము నెదిరించి దుఃఖము పొందుచున్నాడు.

మనస్సుకు కావలసినది జ్ఞానము. పొందవలసినది మోక్షము అనుభవించవల్సినది ఆత్మానందము. కాని మనస్సు కోతివలె చపలచిత్తయగుటవలన స్థిరత్వము లేక మలినముతో మిళితమైయున్నది. ఇంద్రియనిగ్రహము లేక ప్రాపంచిక వస్తువుల ఆకర్షణలో ధర్మమార్గాన్ని వదిలేశారు. మనస్సును అనుభవజ్ఞానముతో లయబద్ధం చేసుకోగలిగితే ప్రకృతిలోని చైతన్య పరిణామాన్ని సత్యముగా గుర్తించగలుగుతుంది.

ప్రేమ - నిస్వార్థప్రేమ - ఆకాశమంత ఎత్తు - సముద్రమంత లోతు - నిడివి కల అకుంఠిత ప్రేమ మాత్రమే ఈ సమాజాన్ని మానవత్వం వైపు పురోగమించకలుగుతుంది.

నీ గురించి

ఎన్నిసార్లు స్నానం చేశావు
మంత్రం జపించావు
గుడి ప్రదక్షణలు చేశావు
ఉపవాసాలున్నావు
నిత్యారాధన చేశావు

అనికాదు ధర్మపదం. నీవు నీ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తించావు, నిస్వార్థముతో ఎందరికి సేవలు చేశావు. కష్టాలలో ఉన్న ఎందరికి సహాయపడ్డావు అనేది మానవత్వం. రాబోవు కలియుగ ప్రళయాలు ఈ దుస్థితి నుండి మానవులను సత్యజీవనము వైపు నడిపింపగలవని ఆశిద్దాం.

శ్రీ ఆత్మూరి సర్వేశ్వరరావు
సాయిరాం థియేటరు
షిర్డిహోటలు
విజయవాడ.

- ఓంసాయి శ్రీసాయి - జయజయసాయి -



ఆలయ ప్రాంగణంలో దర్శనమిచ్చే విఘ్నేశ్వరుడు

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం
శశి వర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే



స్వామీజీచే అభిషేకింపబడిన
శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి



స్వామీజీ విద్యార్థినిగా
1987

స్వామీజీ తల్లిదండ్రులు శ్రీ ముళ్ళపూడి సాంబశివరావు, లక్ష్మీకాంత కౌసల్యాదేవి

శ్రీ చిన్నిస్వామిచే పూజలందుకొంటున్న "తులసికోట" ఆలయ ప్రాంగణంలో

శ్రీ నాగేంద్రస్వామి వేంచేసియున్న యజ్ఞవల్మీకము

స్వామీజీ పూజలు సల్పుచున్న ఆలయ ప్రాంగణంలోని చిన్నవల్మీకము

నాగులచవితి పర్వదినాన పుట్టపై నాగిని నృత్యాన్ని
నిజస్వరూపంగా ముందుకు వస్తున్న చిన్నిస్వామీజీ

అధ్యక్షులు శ్రీ శింగంశెట్టి రాధాకృష్ణమూర్తి
కుటుంబ సభ్యులతో చిన్నిస్వామి (11-12-94)

శ్లో॥ అనన్యాశ్చింతయన్తోమాం
యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం
యోగక్షేమం వహామ్యహమ్

సమస్త ప్రాణకోటి సుఖినోభవంతు
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఉత్సవంలో స్వామీజీ (8-6-94)

నాగులచవితి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామిని
పూలపై నడిపించుచున్న శ్రీ అత్మూరి సర్వేశ్వరరావు

నాగులచవితి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారికి
"క్షీరాభిషేకం" గావిస్తున్న అంబటి రామయ్య దంపతులు

స్వామీజీ పూజామందిరంలో ఎరుకలపూడి గ్రామపెద్ద
డాక్టర్ చందు వెంకట్రావుగారు



స్వామిజీ "విశ్వరూపం"

నాగేంద్రస్వామికి "మహానైవేద్యాన్ని" సమర్పించే కార్యక్రమంలో స్వామీజీ

భక్తుల్ని ఆశీర్వదిస్తున్న స్వామీజీ

ఉపాసానంతరం స్వామి నిష్క్రమణ సమయంలో చిన్నిస్వామి

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి జీవిత వృత్తాంతము

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారు 8-6-1975 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం, ఎరుకలపూడి గ్రామములో శ్రీ ముళ్ళపూడి సాంబశివరావు మరియు వారి శ్రీమతి లక్ష్మికాంతకౌసల్యాదేవి దంపతులకు జన్మించి శ్రీలతగా 12 సంవత్సరములు సాధారణ బాలిక జీవితము గడిపినది. శ్రీలత యీ గ్రామములోనే జన్మించుటకు కారణము వూరి పొలిమేరలోనున్న యజ్ఞపుణ్యావల్మీకము [పుట్ట]. వాల్మీకిమహర్షి ఈ వల్మీకము వద్ద తపస్సొనరించినారని శ్రీ చిన్నిస్వామివారే శలవిచ్చిరి. ఈ వల్మీక విశేషము 1948వ సంవత్సరములోనే వెలుగులోకి రావడం నేటి ఈ క్షేత్ర వైభవానికినాంది.

1948 మార్చి నెలలో ఎరుకలపూడి నివాసి శ్రీ ముళ్ళపూడి రామచంద్రయ్య ఒక బీదరైతు. ప్రస్తుతము శ్రీ చిన్నిస్వామి ప్రాభవంతో వెలుగొందుచున్న వల్మీకముపై ఓ సాయంసమయమున వల్మీకముపై తాను వేసిన బెండకంపను తీయుచున్నప్పుడు ఒక మట్టిగడ్డ పుట్ట కలుగులోని జారిపడినది. పుట్టలో గ్రుడ్లు వున్నందువలన ఈ గడ్డ ఒక గ్రుడ్డుమీదపడి ఆ గ్రుడ్డు పగిలిపోయినది. అందుకు కోపించిన పుట్టలోని సర్పరాజము అతనిని చంపాలనే కసితో సాయంసమయం 7 గంటలకు అతని యింటికి వచ్చెను. ఆ సమయమున అతడు భోజనంచేయుచున్నాడని గ్రహించి సర్పరాజు పంచలో ఉన్న కోళ్ళబుట్టలో దూరెను. సర్పరాజును చూచి భీతిల్లిన కోళ్ళు అరవసాగినవి. ఆ అరుపు విని అతని భార్య వెళ్ళి గంపఎత్తి చూడగా అందులోని సర్పరాజము బుసకొట్టి పైకిలేచెను. భీతిల్లిన భార్యాభర్తలిద్దరూ వెర్రికేకలు వేయసాగిరి. ఇదివిని చుట్టుప్రక్కనే వున్నప్రజలు కర్రలతోవచ్చి సర్పరాజును నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపిరి. చనిపోయిన సర్పరాజును రామచంద్రయ్య కసితో కర్రతో తలమీదవేసి నుజ్జునుజ్జుగా చేసి కనులుపొడిచెను. ఆ ప్రక్కనే ఎలిమెంటరీ స్కూలునందు ప్రవేటు చదువుకుంటున్న ముళ్ళపూడి సాంబశివరావు - 10 సంవత్సరముల వయసు - యీ చంపబడిన సర్పరాజును ధైర్యముగా తోకపట్టుకుని తీసుకెళ్ళి పొలములో మోకాలు ఎత్తున ఉన్న ఒదలో పారవేసివచ్చెను. తెల్లవారుతూనే రామచంద్రయ్య తన జీవనానికి తెనాలి వెళ్ళుటకు సిద్దమవుతూవుండగా కళ్ళు కనబడకుండెను.

కళ్ళుకానరానందున రామచంద్రయ్య భీతిల్లి బిగ్గరగా ఏడ్చుచుండ, చుట్టుప్రక్కల వారు పోగయిరి. వారిలో ప్రక్కయింటిలోనున్న స్త్రీ ఒంటిమీద శ్రీ నాగేంద్రస్వామి ఆవహించి ఆమెద్వారా జరిగిన విషయము చెప్పించి తనను చంపించి కళ్ళు పొడిచినందున రామచంద్రయ్య కనులు పోగొట్టితినని చెప్పెను. అది శ్రీ నాగేంద్రస్వామి

మహిమ అని చెప్పెను. అందుకు అందరూ ఆశ్చర్యముతో, దుఃఖ సంతోషముల మేళ వింపుతో శ్రీ నాగేంద్రస్వామికి ప్రణమిల్లి అపరాధమును మన్నింపమని వేడుకొనగా శ్రీ స్వామి దయాళుడై తన మృతకళేబరమునకు శాస్త్రయుక్తంగా దహనసంస్కారాలు నిర్వర్తించి (మేళతాళములతో) మూడువారములు ఏకచిత్తముతో పుట్టవద్ద పరుండి శక్త్యానుసారము భజనకార్యక్రమములు నిర్వహించిన మూడువారముల తర్వాత రామ చంద్రయ్య కళ్ళు యథావిధిగా వచ్చునని శలవిచ్చిరి. అంత ఎల్లరూ సంతసించి సర్పరాజు మృతకళేబరమునకై వెదకగా దొరకదాయె. అంతట ప్రక్కనే రాఘవయ్య పంతులు గారు ట్యూషన్‌కువచ్చి పరుండిన ముళ్ళపూడి సాంబశివరావును లేపి అడుగగా, అతను ఆ పొలములోకి వెళ్ళుచుండగా ఆ సర్పరాజు భౌతిక కళేబరము కాళ్ళకే తగిలెను. అతను దానిని ఒక బేసినులో వేసుకుని తెచ్చి రామచంద్రయ్య యింటిముందుంచెను. [ఈ కారణముననే ముళ్ళపూడి సాంబశివరావుకి 10వ ఏటనే నాగేంద్రస్వామి కరుణా కటాక్షములో అనుగ్రహింపబడి తదుపరి శ్రీలత జన్మించటం దైవీకం]

ప్రజలెల్లరూ సంతసించి పండితుని పిలిపించి శ్రీనాగేంద్రస్వామి అంశ అయిన సర్పరాజును రామచంద్రయ్య తలపై ఉంచి, మేళతాళములతో నృత్య, గాన, భజనలతో ఊరేగించి శాస్త్రయుక్తముగా దహనసంస్కారమొనర్చిరి. మూడువారములు పుట్టవద్ద భజనకార్యక్రమములు నిర్విరామంగా నిర్వర్తించిరి. ఈ విశేషమును తెలుసుకుని భక్తులు వందల సంఖ్యలో పుట్టవద్దకు వచ్చి మూడువారముల తర్వాత ఏమిజరుగునో అని నిరీక్షించగా మూడువారములు కాగానే రామచంద్రయ్యకు చూపువచ్చెను. అంతట శ్రీ నాగేంద్రస్వామి మహిమ తెలుసుకొనిన ప్రజలు పుట్టవద్ద పందిళ్ళు, పాకలు, దుకాణములు ఏర్పాటుచేసి ప్రతి ఆదివారము భజన-పూజ కార్యక్రమములు నిర్వహింపసాగిరి. పీడిత భక్తులు తడిబట్టలతో పుట్ట చుట్టూ ప్రదక్షిణములు చేసుకుని అక్కడే ప్రాణాచారముపడి నిద్రచేసెడివారు. అట్టివారికి శ్రీ నాగేంద్రస్వామి స్వప్న దర్శనమిచ్చి సమస్యలకు నివారణగోచరింపచేసేవారు. ఈ విధముగా ఈ పుట్టవద్ద $2\frac{1}{2}$ సంవత్సరముల కాలము ఈ కార్యక్రమములు జరిపించితిరి. కాలగమనములో కొంతమంది భక్తుల విరుద్ధ పద్ధతుల కారణంగా క్రమక్రమముగా ప్రాముఖ్యత తగ్గిపోయి కార్యక్రమములు ఆగిపోయినవి. ఈ విషయము జ్ఞానపుటల నుండి తొలగిపోయినను, అప్పటి మహిమను గుర్తుంచుకుని ప్రతి నాగులచవితి నాడు మాత్రము అనగా సంవత్సరమునకు ఒకసారి గ్రామస్థులెల్లరూ పూజలుచేసి ఆవుపాలుపోసి, పొంగళ్ళు పెట్టుచుండెడివారు.

కాలచక్రపరిభ్రమణలో 1986వ సంవత్సరం జరుగుచుండగా మరొకసారి ఈ పుట్ట శ్రీ నాగేంద్రస్వామి వెలుగులోకి వచ్చారు. ఎరుకలపూడి గ్రామములో శ్రీ ముళ్ళపూడి

సాంబశివరావు, వారి సతీమణి లక్ష్మీకాంతకౌసల్యాదేవి నివసించుచుండిరి. శ్రీ సాంబశివరావు, తల్లితండ్రులకు 9వ సంతానము. 8 మంది పుట్టి చనిపోగా తండ్రి నర్సయ్య తల్లి సుబ్బమ్మ పూర్వాచారముల నమ్మకముతో సాంబశివరావు జన్మించగానే ఒక చాకలి కుటుంబానికి యిచ్చివేసిరి. చాకలి-చింతలపూడి కోటయ్య కుమారుడు ఆంజనేయులు, సాంబశివరావును 7 సంవత్సరములు ప్రేమతో సాకిరి. అటులనే కౌసల్యాదేవి తల్లి సౌభాగ్యమ్మ [చిన్నమ్మాయి]కి చాలాకాలం సంతానం కలుగకపోతే 40 రోజులు ప్రతిరోజు తెల్లవారు సమయాన పుట్టవద్దకు ఒంటరిగా వెళ్ళి ఆవుపాలు శ్రీ నాగేంద్రస్వామికి సమర్పించుకున్న పిదప కౌసల్యాదేవి పుట్టటం జరిగింది. ఈ విధంగా యీ దంపతులకు జన్మ విశేషంకలదు. శ్రీ నాగేంద్రుని అనుగ్రహంతో వున్నందువనే వారికి రెండవ సంతానముగా 8.6.1975వ తేదీ అర్థరాత్రి శ్రీలత జన్మించింది. చిన్నవయసులోనే శ్రీలత చాలాగడుసరిగా గారాబంగా పెరిగింది. ఆటపాటలలో చదువులో మేటిగా వర్తించుచూ "చిన్ని" అని ముద్దుపేరుతో 12వ సంవత్సరము వచ్చుసరికి 9వ తరగతి పాసయినది. 10వ తరగతిలో ఉండగా కొలకలూరు ఉపాధ్యాయులు ఈమెకు అపారమైన తెలివితేటలున్నను వయసు తక్కువ కనుక పబ్లిక్ పరీక్ష వ్రాయుటకు అనుమతింపలేదు. తండ్రి సాంబశివరావు ఉపాధ్యాయులను బ్రతిమలాడి చదువుకొనసాగించిరి. ఓ సాయంసమయమున చిన్ని బడినుండి వచ్చి యింట్లో కూర్చున్నది కూర్చున్నట్లుగానే హఠాత్తుగా క్రిందపడిపోయినది. స్పృహ కోల్పోయి చూపు, మాట, స్పర్శ జ్ఞానము నశించినవి. శ్రీలతను వెంటనే ఒక డాక్టరుకు చూపించగా మూర్ఛ అని చెప్పి ఇంజక్షన్ చేసినారు. అయినా స్పృహ రాలేదు. మరొక డాక్టరుకు చూపించగా ఆయన కూడా మూర్ఛ అనుకుని ఇంజక్షను ఇచ్చి సెలైన్ పెట్టిరి. రాత్రంతయు స్పృహరాలేదు. ఉదయం నందివెలుగు డాక్టరును కొలకలూరు పిలిపించి చూపగా ఆయన సలహామేరకు తెనాలి తీసుకెళ్ళిరి. అక్కడ డాక్టరు పరీక్షించి "చిన్ని"కి మెదడువాపు జబ్బుని చెప్పగా తల్లిదండ్రులు తల్లడిల్లిరి. వెన్ను నుండి నీరుతీసి పరీక్షించి యిది ఆ వ్యాధికాదని నిర్ణయించిరి. ఆ తర్వాత 5 రోజులకు స్పృహ వచ్చినది కాని కాళ్ళు, చేతులు, నడుము చలనములేక బోర్లగామాత్రమేపరుండగలిగెను. ప్రక్కకు తిరుగలేక ఎంతో బాధపడుతుండెడిది. కాలక్రమమున కుదుటపడునని డాక్టరు చెప్పినా విశ్వాసములేక వేరొక పెద్ద డాక్టరుకి చూపించగా ఆయన చిన్నికి ఏమీ జబ్బు లేదు అని ఆస్పత్రిలో చేర్చుకోలేదు. అంతట మరొక ఆస్పత్రిలో చేర్చగా ఆ డాక్టరు 2 మాసములు వైద్యము చేసిన ఏమియు ఫలితము కనబడలేదు. అందువలన శ్రీలతను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించిరి. అచటకూడా పరీక్షలలో ఏమియూ తెలియరాలేదు. ఏమాత్రము వ్యాధి నివారణకానందున గుంటూరులో మరొక ఆస్పత్రికి తరలించిరి. చిన్నిని ఎక్సరేలు తీసినా వ్యాధి అంతుపట్టలేదు. మరొక ప్రత్యేక కంటి డాక్టరు

పరీక్షించి శ్రీలతకు వెన్నెముక నుండి నీరు తీసినపుడు సూది స్పైనల్ కార్డుకు తగిలినందువ రక్తం గడ్డకట్టి నడుముపడిపోయినది కావున కరుగుటకు కరెంటు వైద్యము చేయవలెనని రోజుకు రెండుసార్లు చేయవలెనని సలహా యిచ్చిరి. అలా రోజుకి రెండు పర్యాయములు కరెంటు పెట్టగా చిన్నికి విపరీతమైన వణుకురాగా భయపడి ఈమెను న్యూరాలజిష్టుకి చూపిరి. ఇచటకూడా 4,5 దినముల వైద్యము తర్వాత చిన్ని స్పృహకోల్పోయి మత్తులోకి జారిపోయిన స్థితికి వచ్చింది. తండ్రి మిక్కిలి దుఃఖించి, శ్రీలత వైద్య సంబంధమైన కాగితములు తీసుకుని విజయవాడలో డా.సుబ్బలక్ష్మికి చూపగా ఆమె గుంటూరు వచ్చి చిన్నిని పరీక్షించి ఆమె బ్రతుకుట దుర్లభమని, వెంటనే హైదరాబాద్ నిజాంహాస్పటల్‌లో ఉన్న స్పెషలిష్టు డా.సోమరాజు మాత్రమే వైద్యం చేయగలరని సలహాయిచ్చిరి. అంతట శ్రీలతను ఎరుకలపూడిలో ఇంటిలో దిగవిడిచి, తండ్రి హైదరాబాద్ వెళ్ళి డా.సోమరాజును సంప్రదించగా వారము వరకు ఆ డాక్టరు చూడలేనని చెప్పిరి. చిన్ని మరణశయ్యపై నున్నదని కడుదుఃఖముతో సాంబశివరావు వేడుకొనగా రెండవరోజు తీసుకురమ్మనిరి. సాంబశివరావు వెంటనే విజయవాడ వచ్చి రైలులో టిక్కెట్లు రిజర్వుచేసుకుని చిన్నిని హైదరాబాద్ తీసుకెళ్ళుటకు ఎరుకలపూడి చేరెను. అప్పుడు సమయం సాయంత్రం 5 గంటలయినది. ఆరోజు నాగులచవితి పండుగ దినము. కావున వూరి బయటగల పురాతన శ్రీ నాగేంద్రస్వామి పుట్టకి యథావిధిగా పూజలుసల్పి, పొంగళ్ళు పెట్టు చుండిరి. ఆ నాగులచవితిరోజు పుట్టవద్ద ఒక స్త్రీని శ్రీ నాగేంద్రస్వామి ఆవహించి తాను చిన్నిని బాగుచేసెదనని, ఈ పుట్ట క్షేత్రమును ఒక దివ్యపుణ్య క్షేత్రము చేసెదనని విశదీకరించెను. అంతకు కొన్నిరోజులు క్రితమే చిన్ని తల్లి కౌసల్యాదేవి ఒంటరిగా పుట్టవద్దకు వచ్చి కొబ్బరికాయ కొట్టి శ్రీ నాగేంద్రస్వామిని ప్రార్థించినది- శ్రీలతను స్వస్థురాలను చేయమని, నాగులచవితి పర్వదినాన శ్రీ నాగేంద్రస్వామి చాటిన శ్రీలత విషయం తెలుసుకుని పసుపులేటి సరస్వతమ్మ మరికొందరు స్త్రీలు సాంబశివరావు యింటిలో లేని సమయముగాన చిన్నిని బుజానవేసుకుని పుట్టవద్దకు తీసుకెళ్ళి మామిడిచెట్టు క్రిందపరుండచేసిరి. పొంగళ్ళు అయినపిదప వారందరూ చిన్నిచే పుట్టలోని శ్రీ నాగేంద్రస్వామికి ఆవుపాలు ఆరగింపచేసిరి. చిన్నిని ఇంటికి తీసుకెళుతుండగా పెద్దవర్షము పడగా చిన్నిని ముళ్ళపూడి వసంతరావు యింటిలో చేర్చిరి. అచట చిన్ని ముళ్ళపూడి రామచంద్రయ్య భార్యజుట్టు పట్టుకుని పీకుచూ తన తండ్రిని 1948లో పాట్టనపెట్టుకున్న తర్వాత పుట్టలో ఉన్నవారిని ఎవరూ యిన్ని సంవత్సరములుగా పూజించి, నైవేద్యం పెట్టలేదని గద్దించగా ఆమె తప్పయిపోయినదని వేడుకున్నది. [ఈ సందర్భముగా 1948లో ముళ్ళపూడి రామచంద్రయ్య ఇంటిలో చంపబడిన సర్పరాజు ఈ పుట్టకు చెందినట్లుగాను-శ్రీలత ఆ విషయంగుర్తించినట్లు గమనించదగును]. అంతలో ఒక 16 సంవత్సరముల వయసున్న యువకుడు ఈ

నాగేంద్రస్వామి-దేముడు అంతా బూటకమని వాదించెను. యిదివిని చిన్ని అతని మెడపట్టుకుని పిసుకుతూ, చెంపమీద కొట్టుచూ అలా దైవదూషణ నాగదూషణ చేసినందుకు శిక్షిస్తూండగా అందరూ చిన్నిని బ్రతిమలాడి ఆ కుర్రవాడిని మంద లించిరి. అంతలో తండ్రి హైదరాబాదు నుండి వచ్చి చిన్నిని చూసి యింటికి రమ్మని అడిగెను. చిన్ని యింటికిరాననియు తను పుట్టవద్దకు పోయెదననియు చెప్పగా తండ్రి ఒప్పుకొనక యింటికి రమ్మనియు శ్రీ నాగేంద్రస్వామి-దేముడు యిదంతా నమ్మననియు చెప్పెను. చిన్ని తండ్రిని నీకేమి కావలయునని అడుగగా, సాంబశివరావు తనకేమియు వలదనియు, తన కూతురు ఆరోగ్యవంతురాలయిన చాలుననియు తెల్పెను. చిన్ని అట్లే జరుగుననియు, వెంటనే అక్కడ వున్నవారిని భజనచేయమని కోరెను. అట్లువారంతా కొంతతడవు భజనచేసిరి. ఈలోగా దూళ్ళ శీతారామయ్య యింట్లో 30 మంది కొత్తగా భజననేర్చుకుని, నాగులచవితి పర్వదినము కనుక ఆ రాత్రి భజన ప్రారంభించిరి. అంత అనారోగ్యవంతురాలయినను "చిన్ని", వసంతరావు యింట్లో భజన ఆపినందున, అచటి నుండి స్వయముగా నడచుకుంటూ [అప్పటి వరకు బోర్లమాత్రమే పడుకునివున్న స్థితి] శీతారామయ్య యింటికి వెళ్ళి భజనలో ఆడసాగెను. అచట జనులెల్లరూ అచ్చెరు వొంద, రామచంద్రయ్య భార్య శ్రీ నాగేంద్రస్వామి కరుణతో చిన్ని ఆరోగ్యవంతురాలయినదని చెప్పినది. ఇంతలో చిన్ని తండ్రి తన పెద్ద కుమారునితో అచటకు వచ్చి చిన్నిని యింటికి రమ్మనగా రానని చెప్పినందున చిన్నిని అన్న నాగేశ్వరరావు ఎత్తుకొనిపోయి చిన్ని శరీరము నుండి వేడి శగలు తగిలి భీతిల్లి దూరముగాపోయి-తండ్రికి చెప్పెను-తండ్రి కోపించి నాగేశ్వరరావును చెంపమీద కొట్టి తాను చిన్నిని చేయిపట్టుకొనబోగా చిన్ని అతనిని అవలీలగా త్రోసి క్రిందపడవేసినది. అంతట అచటనే వున్న ముళ్ళపూడి వెంకటేశ్వ రరావు చిన్ని తండ్రిని వారించెను. అట్లు కొంతసమయము భజనచేశాక, అచటనే వున్న శ్రీరాములవారి ఫోటో తీసుకుని, రామమందిరమునకు వెళ్ళి ఆ పటము అచట ఉంచి మరల పుట్టవద్దకు బయలుదేరెను. అపుదు తండ్రి, యితరులు ప్రార్థింపగా 11 మంది ముత్తయిదువులు తనతో పుట్టవద్ద నిద్ర చేయవలెననియు, 9 బావుల నుండి 9 బిందెల నీరు తెచ్చి స్నానం చేయించవలెననియు కోరగా, ఒప్పుకొనిరి. అంతట యింటికి వచ్చి 9 బావుల నుండి 9 బిందెల నీటితో స్నానించిరాగా అంతలో పసుపులేటి వీరవెంకయ్య వచ్చి చిన్నికి నమస్కరించి ఎదురుగా కుర్చొనగా, అతనిని చూసి చిన్ని అతను వ్యాధిగ్రస్థుడనియు, ఆహారంలో పురుగులు కనబడుచున్నవనియు చెప్పగా అతడు ఆశ్చర్యముతో నిజమేనని చెప్పెను. అతనికి చిన్ని పసుపుకుంకుమలు చేతిలోవేసి ఆహారంలో కలుపుకుని తింటే ఆ దోషం పోయి ఆరోగ్యవంతుడవుతాడని శలవివ్వగా సంతోషముతో ఆ భక్తుడు నమస్కరించి వెళ్ళెను. [ఈ భక్తునికి ఆ దినము నుండి చిన్ని యిచ్చిన పసుపు, కుంకుములుకలిపిన ఆహారం తీసుకున్నపిదప

అపురుగుల బెడదవదిలినది- ఆరోగ్యవంతుడయినాడు] ఈ భక్తుడు తెల్లవారినందున తమ గేదెపాలుపిండి తెచ్చి చిన్నికి సమర్పింపగా కొంచెం త్రాగియిచ్చెను. సాక్షాత్తు శ్రీ నాగేంద్రస్వామిగా విశ్వసించిన గ్రామస్థులందరూ ఆ పాలను శ్రీ స్వామితీర్థముగా కడుభక్తిపారవశ్యముతో స్వీకరించిరి. పరమనాస్తికుడయిన తండ్రి సాంబశివరావు ఈ చర్యను అసహ్యించుకుంటూ విమర్శించెను. కొంత తడవు చిన్ని అలా కూర్చుండి మరలలేచి 9 బిందెల నీళ్ళు 9 బావుల నుండి తెప్పించుకుని స్నానంచేసి అప్పుడే ఉదయిస్తున్న సూర్యునికభిముఖముగా శివభంగిమలో ఒంటికాలిపై ధ్యానముద్రలో 5 నిమిషములు నిలబడి హఠాత్తుగా పడిపోయెను. ఈ చర్య అంతయు రాత్రి తెల్లవారులు గ్రామస్థులు విస్మయముతో వీక్షించుచూనే సంతోషముతో హరనామఘోషచేసిరి. అలా 5 నిముషములు సుషుప్తిలో ఉండి తిరిగి స్పృహలోకి వచ్చి లేచి చుట్టూవున్నవారిని చూసి ఏమిజరిగినది ఎందుకుయింతమంది యీ ఉదయాన్నే యిక్కడకు వచ్చినారు అని అడిగినది. అందుకు వారందరూ "చిన్ని" జబ్బునుండి విముక్తురాలయినదనియు, శ్రీ నాగేంద్రస్వామి కరుణించి అనుగ్రహించినాడనియు నమ్మిరి. అంతటి అస్వస్థత నుండి మరణశయ్య నుండి స్వస్థురాలైన చిన్నిని చూచుటకు గ్రామస్థులందరూ యింటివద్ద గుమిగూడి చిన్నిని పరామర్శించి-అటు ఇటునడవమని వేడుకుని ఆమె నడవగా వారి ఆనందమునకు అవధిలేకపోయెను. చిన్ని స్కూలుకి సైకిలుమీద బయలుదేరి వెళ్తూంటే గ్రాస్థులందరూ అత్యంత ఆసక్తికరంగా ఆమెను చూడసాగిరి. చిన్ని యధావిధిగా స్కూలుకు వెళ్ళసాగెను. స్కూలులో ఆమెకు ప్రత్యేక గుర్తింపుకల్గుట సహజమేకదా. ఆ స్కూలులో ఆమెకు ప్రత్యేక స్థానము యివ్వబడినది.

మరల ఆదివారమురాగా గ్రామస్థులు మేళతాళములతో పుట్టవద్దకు వెళ్ళి పూజలుచేసిరి. చిన్ని స్నానాదులు ముగించుకుని 09.30 గంటలకు భజనలకు పారవశ్యముచెంది పుట్టవద్దకు వెళ్ళి పుట్ట శిఖరాగ్రముపై నాగనృత్యము చేయసాగెను. గ్రామస్థులందరూ భజనలు, పాటలు పాడిరి. తర్వాత చిన్ని పుట్టదిగి మామిడిచెట్టు క్రింద కూర్చొనగా గ్రామస్థులు చిన్నిని చుట్టుముట్టి యోగక్షేమములు విచారించిరి. సాయంకాలం 5 గంటల వరకు వచ్చినవారందరి పరామర్శలకు చిన్ని సమాధానము చెప్పుచుండెడిది. సాయంకాలం 5 గంటలకు చిన్ని సూర్యునికి అభిముఖంగా శివభంగిమలో నిలబడి 5 నిమిషములు ధ్యానముచేసి క్రింద పడిపోయెను. 30 నిమిషముల తర్వాత స్పృహలోనికి వచ్చెను. అందరిని గుర్తించి పలుకరించి, యింటికి చేరెను. ఈ విధముగా జరుగుతూండగా పుట్ట, శ్రీ నాగేంద్రస్వామి యొక్క నివాసముగా గుర్తించి భక్తులు కొబ్బరికాయలు, మేళము, పూజాద్రవ్యములతో చిన్నిని శ్రీ చిన్నిస్వామిగా ఆదరిస్తూ, అనుసరించి పుట్టవద్దకు వచ్చి ఆదివారం సాయంకాలం వరకు కార్యక్రమ నిర్వహణచేయసాగిరి. యిట్లు 4 ఆదివారములు గడువగా శ్రీచిన్నిస్వామి స్వస్థత, శ్రీ నాగేంద్రస్వామి అనుగ్రహము, ఆవాహము

చుట్టుప్రక్కల గ్రామాలలో ప్రచారమవగా, భక్తులు ఆదివారం పుట్టవద్దకు రాసాగిరి. శ్రీ చిన్నిస్వామి మామిడిచెట్టు కింద కూర్చుని సాయంత్రం వరకు ఎవరు ఏ ప్రశ్న అడిగినను సమాధానమిచ్చుచుండెను. శ్రీ చిన్నిస్వామి స్కూలుకెళ్ళగా, కొలకలూరులో ఆమెను చూచుటకు ప్రజలు విపరీతముగా వచ్చుట చూసి శ్రీ చిన్నిస్వామి తను స్కూలుకు వెళ్ళుట యిబ్బందిగా నున్నందున స్కూలు మానివేసెను. మిక్కిలి చింతించిన తండ్రి మరల ఆదివారంరాగా ఎవరిని యింటిలోనికి రానీయక తలుపులుమూసివేసి కార్యక్రమ మునకు అవాంతరము కల్పించెను. 09.30 గంటలకు శ్రీ చిన్నిస్వామి యింటిలోనే శివభంగిమలో ఒంటికాలిపై నిలబడగా తండ్రి నాస్తికత్వముతో శ్రీ చిన్నిస్వామిని పుట్టవద్దకు వెళ్ళనీయడాయెను. అంతటు శ్రీ చిన్నిస్వామి క్రిందపడిపోయి స్పృహ పోయెను. సేవక బృందము యింటి బయట మేళతాళములతో పూజా ద్రవ్యములతో ఎంతో భక్తితో వేచి ఉండిరి. శ్రీ చిన్నిస్వామికి ఎంతకూ స్పృహరాకుండెను. తండ్రి భయముతో తలుపులు తీయగా స్త్రీలందరూ అతనిని నిందించి, శ్రీ చిన్నిస్వామిని ఎత్తుకుని భజనలు చేసుకుంటూ పుట్టవద్దకు చేరిరి. ఎంతో తన్మయత్మంగా భజనలు చేయుచుండగా కొంతమంది స్త్రీలు పూనకములో శ్రీ చిన్నిస్వామిని ఆవహించినది శ్రీ నాగేంద్రస్వామి అనియు, ఆమె శ్రీ నాగేంద్రస్వామి బిడ్డయనియు సాంబశివరావు బిడ్డకాదనియు, తెలియచేసెను. ఇంతలో ఓ కురువృద్ధుడు పుట్ట ఎదురుగా నిలబడి ఎలుగెత్తి అరుస్తూ యిది "శ్రీ అమరనాగలింగేశ్వరుడి గుడి"-అని పదే పదే అరుచుకుంటూ క్రిందపడి భక్తిపారవశ్యంలో దొర్లసాగాడు. ఒకవైపు శ్రీ చిన్నిస్వామిని శ్రీ నాగేంద్రస్వామి ఆవహించి ఉండుట, మరోవైపు ఈ అరుపులు వినిన ప్రజలకు స్పష్టముగా విదితమైనది యిదిఒక పవిత్ర పుణ్యక్షేత్రమని శ్రీ నాగేంద్రస్వామి పుట్టలో నివాసమున్నాడని. యీలోగా ఒక స్త్రీ ఆవాహంలో, శ్రీ చిన్నిస్వామి తల్లితండ్రి వచ్చి స్నానముచేసి పుట్టకు ప్రదక్షణలుచేసి కొబ్బరికాయకొట్టి శ్రీ చిన్నిస్వామిని శ్రీ నాగేంద్రస్వామికి అంకితమివ్వనిదే శ్రీ చిన్నిస్వామి స్పృహలోకి రాదని చెప్పసాగినది. యీ విషయం యింటికి వెళ్ళి సాంబశివరావుకి చెప్పగా ఆయన మూర్ఖత్వంతో రానని చెప్పి, తల్లినికూడా రానివ్వలేదు. ఈ విషయం భక్తులు వచ్చి ఆవాహంలోనున్న స్త్రీకి చెప్పగా ఆమెమరి ఏమియు చెప్పక మిన్నకుండెను. ఈ విధముగా ఆదివారముగడిచి, సోమవారము కూడా శ్రీ చిన్నిస్వామి పుట్టవద్దనే పడి ఉండెను. గ్రామస్థులు, సేవాబృందము భజనలు, పాటలతో అచటనే ఉండిరి. సోమవారం మరల సాంబశివరావుకు పరిస్థితి చెప్పగా, ఆయన వళ్ళుపెరగటం, శ్రీ నాగేంద్రస్వామి వగయిరా అంతా నమ్మననియు ఏమి జరిగితే అది జరుగుతుందనియు, తాను మాత్రము పుట్టవద్దకు రానని భీష్మించెను. మంగళవారం కూడా అదే పరిస్థితి. శ్రీ నాగేంద్రస్వామి కొందరు స్త్రీలను ఆవహించి సాంబశివరావును తోడ్కొని రమ్మని ఆదేశించుచుండెను. మంగళవారం ఉదయం 9 గంటలకు మూడురోజుల ఓర్పు

నశించిన భక్తబృందము ఉద్రిక్తులయి సాంబశివరావు యింటికి వెళ్ళి రాకున్న చంపెదమని కర్రలు, కత్తులతో ఆవేశపడిరి. యీ సమయములో తెనాలి నుండి వచ్చిన ఒక వృద్ధ బ్రాహ్మణుడు-షుమారు 90 సంవత్సరముల వయసు-అక్కడికి వచ్చి సాంబశివరావు కాళ్ళుపట్టుకుని ఏడుస్తూ శ్రీ చిన్నిస్వామి దైవాంశయని వారు ఎంతో అదృష్టవంతులని అందరూ కోరినవిధముగా చేయమని-అట్లు చెయనిచో తానుకాళ్ళు వదలనని రోదించసాగెను. అంతట మానసికముగా పశ్చాత్తాప్తుడయి సాంబశివరావు వారి కోర్కెను అంగీకరించి పుట్టవద్దకు వచ్చిరి. అక్కడ మూడు రోజులుగా నిరాహారంగా అపస్మారకస్థితిలో నోటినుండి తెల్లటి బుడగలు వస్తూ వాసనవేయుచున్న శ్రీ చిన్నిస్వామిని గాంచి కదు దుఃఖితుడై, భార్యా సమేతంగా స్నానించి కొంగుముడితో కదుభక్తిగా పుట్టకు ప్రదక్షిణలు చేసి శ్రీ నాగేంద్రస్వామికి కొబ్బరికాయ కొట్టి తమ బిడ్డను స్వామికి అంకితం చేశామని అందరి సమక్షంలో చెప్పిరి.

ఎంతో ఆశ్చర్యకరంగా మూడురోజులు స్పృహలేని శ్రీ చిన్నిస్వామి హఠాత్తుగా లేచి శివభంగిమలో ఒంటికాలిపై నిలబడి ధ్యానించి, పడిపోయి, నాగనృత్యము చేస్తూ పుట్టపై ఆశీనురాలాయెను. అచట చేరిన భక్తులకు, సేవాబృందానికి ఎంతో సంతోషమాయెను. తండ్రి శ్రీ చిన్నిస్వామిని యింటికి రమ్మనగా, రాననియు, స్వామికి అంకితమయివాననియు చెప్పిరి. తండ్రి కోపించి అంకితమవ్వటానికి కొబ్బరికాయ కొట్టినాను కాని పుట్టవద్దే ఉండిపోవటానికి అంగీకరించలేదు అని వాదించెను. శ్రీ చిన్నిస్వామి తండ్రితో అంకితమిచ్చావు కనుక యిక్కడే ఉండిపోతాననియు, లేకున్న పళని (సుబ్రహ్మణ్యస్వామి జన్మస్థానం) వెళ్ళిపోయేవాడినని వక్కాణించెను. పుట్టకు అంకితం చేసినాడు కనుక తండ్రిని ఏమికావాలో కోరుకుంటే వరమిస్తానని చెప్పెను. తండ్రి తనకే కోరిక లేదనియు తనబిడ్డ మాత్రమే కావలెనని తెలిపెను. అందుకంగీకరింపక శ్రీ చిన్నిస్వామి తాను శ్రీ నాగేంద్రస్వామిననియు, ఈ పుట్టను పవిత్ర క్షేత్రముగా చేసెదననియు, తండ్రిని ఉద్ధరించెదననియు తెల్పగా, తండ్రి అంగీకరించక మొండిగానుండెను. అంతట శ్రీ చిన్నిస్వామి ఆరుమాసములు తనను పుట్టవద్దనే వదలిపెట్టమనియు, మహిమలు, దైవపద్ధతులు నేర్పిన పిదప యింటికి వచ్చెదననియు, తదుపరి ఒక్క ఆదివారము మాత్రమే ఈ పుట్టవద్దకు వచ్చి కార్యక్రమములు నిర్వహించి ఈ పుట్టను ఒక మహాపుణ్యక్షేత్రముగా చేసెదననియు తెలిపెను. భక్తులందరు తండ్రిని అంగీకరింపమని వేడుకొనిరి. వృద్ధబ్రాహ్మణుడయితే గోలుగోలున ఏడ్చుచూ తాను 75 సంవత్సరముల నుండి సుబ్రహ్మణ్యస్వామి వుపాసకుడననియు, స్వామి ఆజ్ఞానుసారముగా శ్రీ చిన్నిస్వామిని అంకితమివ్వమనగా అంగీకరించెను. వెంటనే పరవశించిన భక్తులు పుట్టవద్దనే ఒక పూరిపాక ఏర్పరచి వంతులవారిగా తామంతా 6 మాసములు శ్రీ చిన్నిస్వామితోనే పుట్టవద్ద వుండెదమని వాగ్దానము చేసిరి. ఈ

విధముగా శ్రీ చిన్నిస్వామి శ్రీ నాగేంద్రస్వామికి అంకితం కాబడి ఆ దినము నుండి శ్రీ చిన్నిస్వామిగా (బాల్యము నుండి "చిన్ని" అని పిలువబడటం యాధృశ్చికం) గుర్తింపబడినారు. శ్రీ చిన్నిస్వామికి పుట్టవద్ద కార్యక్రమముల నిర్వహణకు ఊరిలో అనేకమంది భక్తులు సహకరించసాగిరి. శ్రీ పసుపులేటి సాంబశివరావు ఉరఫ్ చిరంజీవి ముఖ్య సేవికుడిగా సేవిస్తూండేవాడు. అతనికి పుట్టప్రాంగణములో ఒక నాగేంద్ర పడగ శిలాకృతిలో ఏర్పరచవలెనన్న ఆలోచన కలిగి ఒక దినమున తెనాలి వెళ్ళుచుండగా ఒక వృద్దుడు ఆయనను కలిసి మాటలు కలిపి తానొక శిల్పినని క్వారీ నుండి ఒకే రాయి తెచ్చిన పంచముఖ నాగేంద్రస్వామితో కూడిన శివలింగము రూపొందించెదననియు అది పుట్టవద్ద ప్రతిష్ఠించిన బాగుండునని చెప్పెను. అందుకు అంగీకరించి చిరంజీవి క్వారీనుండి ఒక పెద్ద నల్లరాయి తెచ్చి శిల్పికి అప్పగింపగా అతడు శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి విగ్రహమును అతిసుందరముగా మలచెను. శ్రీ చిన్నిస్వామి ఆశీర్వాదముతో స్వామి సూచించిన సరిహద్దులతో నిర్ణయించిన పడమటివైపు స్థలములో ది.27-1-87 న శ్రీ అమరనాగలింగస్వామి ప్రతిష్ట, అత్యంత వైభవముగా విగ్రహమును వూరి పొలిమేరల నుండి 101 జ్యోతులతో ఊరేగిస్తూ తీసుకువచ్చి ప్రతిష్టించిరి. నాటినుండి శ్రీ చిన్నిస్వామి పుట్ట పూజాకార్యక్రమములు, చిరంజీవి, చందు జగన్నాధరావు, చందు వెంకట్రావు, ముళ్ళపూడి శ్యామశివప్రసాద్ నిర్వర్తించసాగిరి. శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి విగ్రహము ప్రతిష్టించిన పిదప, విగ్రహం క్రిందనున్న గదిలో శ్రీ చిన్నిస్వామి ప్రశ్నాకార్యక్రమములు జరుపుచుండిరి.

దూళ్ళ శీతారామయ్య అను భక్తుడు భార్య కాకాని నుండి శ్రీ నాగేంద్రస్వామి ఫోటో తెమ్మని కోరగా నిరాకరించి అవహేళన చేసెను. అంతట ఒకరాత్రి శీతారామయ్య నిద్రించుచుండగా అతని మొహంమీద పిల్లిబడినట్లు భ్రాంతి చెంది లేచి చూడగా, అది ఒక సర్పరాజము. అతని ముఖముపై గాటుపెట్టి వెళ్ళుచుండగా చూచి భయపడగా-తదుపరి ఆదివారం శ్రీ చిన్నిస్వామి ఈ దృష్టాంతమును వివరిస్తూ దూళ్ళ శీతారామయ్యను మందలిస్తూ ప్రతిఫలంగా ప్రతి ఆదివారం స్వామినైవేద్యం అతనినే సమర్పింపమని ఆదేశింపగా నాటినుండి అటులనే జరుగుచుండెడిది.

ఆరుమాసములు భక్తులు పుట్టవద్దే వంటచేసుకుతింటూ, శ్రీ చిన్నిస్వామి వండి శ్రీ నాగేంద్రస్వామికి నైవేద్యం అర్పించటం జరిగినది. ప్రతి ఆదివారం భక్తులు వేలాదిగా వచ్చి శ్రీ చిన్నస్వామి ఆశీర్వాదము పొంది, భవిష్యద్వాణి చెప్పించుకోసాగిరి. దినదినమునకు మహిమలు కానరాసాగెను. ఈ విధముగా 6 మాసములు గడచెను. అప్పుడు శ్రీ చిన్నిస్వామి గృహమునకేగెను. అప్పటి నుండి ప్రతి ఆదివారము శ్రీ చిన్నిస్వామి శ్రీ నాగేంద్రస్వామి ఆవాహముతో పుట్టవద్ద పూజాకార్యక్రమములు, ప్రశ్నాకార్యక్రమములు నిర్వహించసాగిరి.

తండ్రి సాంబశివరావు నాస్తికుడయినందున యింత జరుగుచున్నను, స్వామివద్దకు రాడాయె. అలాంటి సమయంలో ఓనాడు సాంబశివరావు యింటిలో నిద్రించుచుండగా ఒక నల్లపిల్లి పైనుండి ఆయనమీద పడినందున, వీపుమీద దానిగోళ్ళు గీరుకుపోయి మంటపుట్టసాగెను. క్రమముగా మంట ఎక్కువకాసాగెను. నూనెరాసినా, నీరుపోసినా తగ్గదాయె. భార్య సలహాపై, ఆదివారం కావున, పుట్టవద్ద స్వామికార్యక్రమం జరుగుతున్నందున భర్తను స్వామివద్దకు వెళ్ళమని కోరగా అంగీకరించి పుట్టవద్దకు వెళ్ళినను - స్వామిచెంతకు పోకపోయె. యింతలో స్వామియే భక్తుడిని పంపి తండ్రిని పిలిపించి, అతనికి ప్రమాదంరానున్నదనియు ప్రయాణం చేయబోతున్నాడనియు తెలిపి, కాపాడెదనని మంత్రించి ఒక నిమ్మకాయ దగ్గరుంచుకొనమని ఇచ్చెను. అసలే నాస్తికుడు - పైగా ఆ ఆదివారం ఏ ప్రయాణము లేదు - అందువలన అయిష్టతగా ఆ నిమ్మకాయ జేబులో వేసుకుని యింటికి వెళ్ళగా అక్కడ కారు సిద్ధముగానుండెను. స్నేహితుడయిన సేల్సుటాక్సు ఆఫీసరు విజయవాడనుండి కారుపంపి అర్జంటుగా హైదరాబాద్ వెళ్ళాలని పిలువనంపగా - స్వామి చెప్పినవిధముగా ప్రయాణమురాగా ఆశ్చర్యపోయిన సాంబశివరావు ప్రమాదము గురించి యోచించి స్వామి యిచ్చిన అభయమందు నమ్మకముండి బయలుదేరెను. కారు కంచికచర్లగ్రామము సా.07.30 గంటలకు దాటుచుండగా అదుపుతప్పి యీతచెట్లమధ్య ప్రక్కకు ఒరిగిపోగా కారులోని సాంబశివరావు, ఆఫీసరు, డీలరు, డ్రైవరు ఆ చెట్టుమీదపడిపోయి దెబ్బలు తగిలినవి. వారిని లారీ, బస్సు డ్రైవర్లు రక్షించి విజయవాడ చేర్చిరి. రాత్రి 2 గంటలకు చిరిగిపోయిన దుస్తులు, ఒంటినిండా ఈతముళ్ళతో సాంబశివరావు యింటికి చేరగా శ్రీ చిన్నిస్వామి దుఃఖిస్తూ స్వామిని సేవిస్తే కష్టాలుండ-వని వేడగా సాంబశివరావు అంగీకరించెను. తదుపరి ఆదివారం సాంబశివరావు శ్రద్ధగా భార్యా సమేతంగా శ్రీ చిన్నిస్వామిని దర్శించగా ఆశీర్వదించి శ్రీ స్వామివారిని ప్రతి ఆదివారం యింటివద్ద స్వామి కాళ్ళు కడిగి బొట్టుపెట్టి బయలుదేరదీయించమని ఆదేశించినారు. ఏ పరిస్థితులలోను యిరువురు రెండు ఆదివారములు ఈ కార్యక్రమములు నిర్వహించలేకపోయినచో, తప్పనిసరిగా మూడవ ఆదివారం ఎన్ని అవాంతరములున్నను ఈ కార్యక్రమము చేయవలెనని శాసించిరి.

శ్రీ చిన్నిస్వామి అనుగ్రహంతో చిరంజీవి, చందుజగన్నాధరావు, చందు వెంకట్రావు, ముళ్ళపూడి శ్యామసుందరప్రసాద్, దూళ్ళ శీతారామయ్య, ముళ్ళపూడి వసంతరావు, కందేపు సాంబశివరావు ఒక కమిటీగా ఏర్పడి ధనసేకరణ చేసి క్షేత్రంలో కళ్యాణమండపం రూపుదిద్దిరి.

ముళ్ళపూడి శ్రీనివాసరావు ట్రాక్టరు ప్రమాదములో తీవ్రముగా గాయపడి స్పృహలేని స్థితిలో కొలకలూరు - ఖాజీపేటల మధ్య పడిఉండగా అతనిని మరొక

ట్రాక్టరులో ఎరుకలపూడి తీసుకువచ్చిరి. యీలోగా ఆదివారం కాకపోయినప్పటికి శ్రీ చిన్నిస్వామి శ్రీ నాగేంద్రస్వామి ఆవాహముతో శ్రీనివాసరావుప్రమాదమెరింగి భక్తులకు తెలియపరచి అతనిరాకకై ఎదురుచూడసాగిరి. శ్రీనివాసరావు ట్రాక్టరులో రాగానే శ్రీ స్వామి అతనిని పుట్టవద్దకు తోడ్కొని పోయి, వంటినిండా గాయాలున్నా, బావినీటితో స్నానము చేయించి, పుట్టమీద మట్టితో గాయాలు కప్పి ఆశీర్వదించి ప్రదక్షిణలు చేయించగా ఏ వైద్యము లేకనే స్వస్థుడగుట స్వామి మహిమకు నిదర్శనం. మరొక ప్రియభక్తుడు ముళ్ళపూడి శ్రీహరి అస్వస్థులై ఉండగా స్వామి ఆశీర్వదించగా స్వస్థత పొందిరి. కాని వారికి సంతాన ప్రాప్తి లేదని స్వామి శలవిచ్చిరి.

ఖమ్మం జిల్లాకు చెందిన ఓ భక్తుడు రైతుకుటుంబీకుడు 9 ఆదివారములు శ్రీ చిన్నిస్వామిని దర్శించి భవిష్యత్తు తెల్సుకుని వెళ్ళినాడు. 10వ ఆదివారం ఆ భక్తుడు రాలేదు కాని స్వామి పుట్టమీద కూర్చుని కార్యక్రమములన్ని రద్దుపరచి పక్కనే వున్న 40 అడుగుల నిడివి, నిండుగా నీరుగల బావిలోనికి వెళ్ళి 5 నిముషముల తరువాత కార్యకర్తల, భక్తుల ఉత్కంఠ మధ్య పైకివచ్చి ఒక నిమ్మకాయ చూపిరి. బావినుండి బయటకు వచ్చిన స్వామి తలపై గాని ఒంటిపై గాని ఒక్క నీటిచుక్క లేకపోవడం కేవలం దైవమహత్యం మాత్రమే. యింత సాహసకృత్యమునకు కార్యకర్తలు వేదన వ్యక్తపరచగా, నిమ్మకాయ చూపి దానికొరకు వెళ్ళవలసి వచ్చినదని చెప్పి ఆ నిమ్మకాయని కాలిక్రింద వేసి పూర్తిగా రసం పోవునట్లు నలిపివేసిరి. ఏమని వేడగా, ఖమ్మం నివాసి పురాణం రామశేషయ్య అనునతడు యిచ్చట కార్యక్రమములగురించి యింతకు ముందు స్వామిని 9 వారములు దర్శించిన ఖమ్మం భక్తుని ద్వారా తెలుసుకొని, స్వార్థంతో స్వలాభం కొరకు ఆదివారం ఉదయమే 5 గంటలకు పుట్టవద్దకు వచ్చి క్షుద్రపూజ జరిపి నిమ్మకాయలు బావిలో వేసినాడు. ఎదురుగా ఉన్న జామాయిలు చెట్టును చూపించి అది సాయంత్రంలోగా చనిపోతుంది ఎందుకనగా అతడు ఆ చెట్టుకు కూడా పూజచేసి పసుపుకుంకుమలరంకరించాడని స్వామి చెప్పారు. ఆ చెట్టును ఎండబెట్టి స్వామి పొంగలిమంటలో వేయమని చెప్పారు. అటులనే తులసిమొక్క ప్రక్కనే తవ్వించి ఒక తాయెత్తును బయటకు తీయించినారు. దీనిని బావిలో పడవేయించిరి. దీనంతటికి కారణమే-మన స్వామి దివ్యదృష్టితో ఈవిధంగా శలవిచ్చిరి." ఖమ్మం భక్తుడు పొలంలోకి వెళ్ళగానే సర్పరాజు కానవస్తుండెను. ఆ పొలం మరొకరికిచ్చినా సర్పరాజు మసలుతూనే ఉండేది. అతని యింట్లో ప్రతిరాత్రి ఎవరో బాలిక నడుస్తూన్నట్లు ఘల్లుఘల్లుమని గజ్జెలశబ్దము నేనొస్తా నేనొస్తాననే భావనా కలుగుతుండేది. క్షుద్రోపాసకుడయిన రామశేషయ్య అతనితో 18 వారములు ప్రత్యేక పూజ పదివేలరూపాయల ఖర్చుతో చేయించి దోషనివారణ కాకపోగా మరింత ఖర్చుతో యింకా పూజలు చేయాలని ఆదేశించగా, అన్న కుమార్తె ద్వారా స్వామి మహత్యము తెలుసుకున్న ఆ భక్తుడు ఒక ఆదివారము శ్రీ చిన్నిస్వామి ఆశీర్వాదము

పొంది ఆ పూజలన్నీ వృథా అని క్షుద్రపూజలనియు చెప్పిరి. 9 వారములు స్వామి ఆశీర్వాదం పొందిన అన్ని దోషములు పోవుననగా అతడు అట్లే చేసెను.

ఈలోగా రామశేషయ్య ఆ భక్తుడిని మేకపోతు బలియిచ్చిన ధనలక్ష్మి కటాక్షించునని కబురుపెట్టగా అతడు శ్రీ చిన్నిస్వామిని అడిగెను. స్వామి అది ధనపిశాచి అనియు లక్ష్మి కాదనియు శలవిచ్చెను. ఈ విషయము అతడు రామశేషయ్యకు చెప్పి పూజలకు ఒప్పుకొనలేదు. అందులకు కోపించిన రామశేషయ్య ఎరుకలపూడి వచ్చి శ్రీ స్వామివారి మీద ప్రయోగము చేసినాడు అని చెప్పినారు. ముందుగానే స్వామి ఎందులకు ఈ విషయము పసికట్టలేదనగా, తెలిస్తే కార్యకర్తలు అతనిని చంపివేయుదురన్న దుగ్గతో తెలియుచేయలేదనియు, ఆ రామశేషయ్య కాళ్ళు చచ్చుపడిపోయి మంచాన ఉన్నాడనియు అనుభవిస్తున్నాడనియు శలవిచ్చిరి. ఈ విషయం నిర్ధారించుకొనుటకు ముగ్గురు కార్యకర్తలు ఖమ్మం వెళ్ళి రామశేషయ్యను చూసిరి. మంచాన పడి వున్న రామశేషయ్య వారిని తన భక్తులుగా తలంచి రూ.42/- తీసుకుని మూడు తాయెత్తులు ఇచ్చినారు. వాటిని తీసుకొని వూరుబయటకు రాగానే ఆ ముగ్గురు అపరిమితమైన దురదతో మంటలు రేగెను. సందేహించి వారు ఆ తాయెత్తులను నదిలో పారవేయగా మంటలు తగ్గెను. తదుపరి ఆదివారం శ్రీ స్వామివారు స్వయముగా ఆ ముగ్గురిని పిలిపించి వారు ఖమ్మం వెళ్ళటం మంచిపనిగాదని రామశేషయ్య శిక్ష అనుభవిస్తున్నాడని శలవిచ్చిరి. సుమారు 40 రోజుల తర్వాత శ్రీ స్వామి ఒక ఆదివారం కార్యక్రమములు రద్దుపరచి పుట్టపై కూర్చుని పూజచేసి బావిపై తాగాడిపై కూర్చుని ఒక నారికేళముపై పసుపుబొమ్మ చేసి కర్పూరం పెట్టి వెలిగించగా ఆ నారికేళము, పసుపుబొమ్మ, కాలి కాగితమసివలె ఆయెను. ఆ మసిని కాలితో రాసివైచి 1005 కడవల గంగాజలమును తనకు అభిషేకించుకొనిరి. కారణమడుగగా, ఆ దినమున రామశేషయ్య చనిపోయినాడనియు అతని కర్మకాండ జరిగెననియు శలవిచ్చిరి. (ఖమ్మంలో విచారించగా యిది యదార్థమని తెల్పినది.)

శ్రీ చిన్నిస్వామి పుట్టపై పూజచేయు సమయమున చేతులతోనే రుద్రాక్షలు, తాయెత్తులు, విభూది, వజ్ర, వైఢూర్య, మరకత, మాణిక్యాలు సృష్టించి భక్తులకు చూపెడివారు. అర్హతగల భక్తులకు మాత్రము రుద్రాక్ష అనుగ్రహించెడివారు. అటులనే శ్రీ స్వామి అమిత ఉగ్రరౌద్ర తేజస్సుతో స్వయముగా పుట్టలో నుండి శ్రీ నాగేంద్రస్వామిని వెలికితీసి చేతితో ఆవుపాలునైవేద్యం సమర్పించెడివారు.

శ్రీ చిన్నిస్వామి తమ పూర్వజన్మ వృత్తాంతం తెలియచేస్తూ ఖమ్మంలో తండ్రి సుబ్రహ్మణ్యశాస్త్రి, తల్లి అన్నపూర్ణమ్మలనియు వారి కుమార్తెగా జీవితం గడిపినదనియు చెప్పి దృష్టాంతరముగా మంచికలపూడి సైదులు అను ఒక ఇంజనీరు శ్రీ చిన్నిస్వామి భక్తుడు కూడా పూర్వజన్మలో అదేవూరిలో జీవిస్తూ తమ యింట్లో పూజాద్రవ్యములు

యిస్తూ ఉండేవాడనియు ఆ కారణంగా శ్రీ చిన్నిస్వామి అతనిని కూడా ఎరుకలపూడి రప్పించటం జరిగిందనియు శలవిచ్చిరి.

శ్రీ చిన్నిస్వామివారు నవంబరు - 1986 నుండి ప్రతిఆదివారము శ్రీ నాగేంద్ర స్వామి ఆవాహముతో ఈ పుణ్యవల్మీక క్షేత్రములో వేలాది భక్తులకు మానసిక, శారీరక మరియు ఆర్థిక చిక్కులనుండి తప్పించుకొను నివారణోపాయము అనుగ్రహిస్తూ, నిస్వార్థముగా ధనమాసించక ఎనలేని మానవకళ్యాణసేవ చేయుచున్నారు. యింత చిన్న వయస్సులో అంటే 12వ సంవత్సరము నుండియే ఈ తపోధనురాలు భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రురాలయి వేలాదిమంది భక్తుల మనస్సులనలరించుట దైవప్రేరేపణ. ఎక్సరే తీస్తే మానవ శరీరంలోని వివిధ అవయవాలను చూడగలిగిన శ్రీ చిన్నిస్వామికి భక్తుల మనస్సు గోచరించి సత్యవాక్కునుడివెదరు.

మరొక అపూర్వమైన అద్వితీయమైన దైవాంశ. శ్రీ చిన్నిస్వామి ప్రతిఆదివారం ప్రశ్నా కార్యక్రమానంతరము శ్రీ షిరిడిబాబా దివ్యాత్మతో ఆధ్యాత్మిక సంభాషణలు 7 భాషలలో - మరాఠీ, హిందీ, మలయాళం, అరవం, సంస్కృతం, ఇంగ్లీషు, తెలుగు - ఈ సంభాషణలలో శ్రీ స్వామి శ్రీ బాబాతో కృత, త్రేతా, ద్వాపర, కలియుగముల ఆధ్యాత్మిక విశేషముల గూర్చి తెల్సుకొనుచూ శ్రీ బాబాగారి దివ్యసందేశాలను ఉచ్చరించటం యిచట భక్తుల పూర్వజన్మల సుకృతం. ఈ సందేశాలలో రానున్న కలియుగ ప్రకృతి వైపరీత్యాలు, ప్రళయాలు, జననష్టం, పాపప్రక్షాళనం విశ్లేషించి వివరించుట అపూర్వం. జ్ఞాన, ధ్యాన, యోగ, కుండలినీ, సూత్రాల వివరణ, రుద్రాక్షల మహిమలు ఈ సంభాషణలో చోటు చేసుకుంటాయి.

శ్రీ చిన్నిస్వామి వారి ప్రత్యేక అనుగ్రహం, సంతానం కోసం సంవత్సరాలుగా పరితపించు దంపతులకు ప్రత్యేక పూజా విధానంతో సంతానవంతులు చేయడం - దీనికి దృష్టాంతముగా ప్రస్తుత శ్రీ విఘ్నేశ్వరస్వామికి రూ.15,000/- వెచ్చించి కట్టిన మందిరమే నిదర్శనము. చిలకలూరిపేట భక్తుడు శింగంశెట్టి బెనర్జీ, కలపవ్యాపారి, చిలకలూరిపేట చాలా సంవత్సరముల వరకు సంతానము లేక శ్రీ చిన్నిస్వామిని దర్శించి, వేడుకొనగా సంవత్సర కాలములోనే వారికి మగబిడ్డను అనుగ్రహించిరి.

శ్రీ చిన్నిస్వామివారి ప్రత్యేక ఆశీస్సులు వివాహం కానున్న కన్యలకు అపారంగా అనుగ్రహించెదరు. క్షేత్రమునకువచ్చి శ్రీ స్వామి ఆశీస్సులు పొందిన కన్యలు అనేకమంది అతిశీఘ్రగతిని కళ్యాణ ఘడియలందుకున్నారు.

శ్రీ చిన్నిస్వామి ఆదివారం నిరాహారంగా 30-40 కిలోల బరువైన పూలమాలంకృతులై, గంటసేపు పవిత్రపుట్టపై కూర్చుని వేదమంత్రోచ్చారణలు చేస్తూ పూజాక్రతువు జరిపి, 250-300 కొబ్బరికాయలు చేతులతోనే పగులకొట్టి, కర్పూర జ్యోతులను

శరీరంపై అలంకరించుకుని భక్తులను పారవశ్యం చేయుటయేకాక పాపప్రక్షాళన చేయుట నభూతో నభవిష్యత్తు చందం. ప్రశ్నాగదిలో 10-12 గంటలు కదలక పీఠంపై ఆశీనురాలై 400-500 భక్తులను ఒక్కొక్కరిగా ఆశీర్వదించి, అడుగకనే భూత, వర్తమాన, భవిష్యత్తులు విశదీకరించి నివారణోపాయం తెలుపుట ప్రత్యక్షంగా శ్రీ నాగేంద్రస్వామికే సాధ్యం కాని యిరువది సంవత్సరముల వయసు కల శ్రీ చిన్ని స్వామికి సాధ్యం కాదని ప్రత్యక్ష నిదర్శనం. వివరగా అనుగ్రహింపబడిన భక్తులకు "ప్రత్యేకపూజ" నిర్వహించి యంత్రం వేసి, పీచుకొబ్బరికాయ మంత్రించి కట్టియిచ్చి గృహ, గ్రహదోషముల నివారించుట దైవానుగ్రహమే.

శ్రీ చిన్నిస్వామి వారు పుట్టవద్ద చివరిగా తీర్దమొసంగుట శారీరక అస్వస్థత, కంటిచూపులోపం, ముక్కు, చెవి, తల, మెడ, ఛాతీ, కాళ్ళు, చేతులు, పొట్టకు సంబంధించిన రుగ్మతలకు దివ్యౌషధం.

శ్రీ చిన్నిస్వామి భక్తుల వాహనములకు కూడా పూజ నిర్వహణచేసి ఆశీర్వదింతురు.

శ్రీ చిన్నిస్వామి ఆదివారం కార్యక్రమములన్నియు ముగిసిన పిదప శ్రీ నాగేంద్ర స్వామికి టెంకాయ కొట్టి ఆవాహ విసర్జన చేసెదరు. శ్రీ షిరిడిసాయిబాబాతో ఆధ్యాత్మిక సంభాషణానంతరము శ్రీ చిన్నిస్వామి మరల యథాస్థితి సామాన్య మానవజీవనంలోకి వచ్చెదరు.

శ్రీ చిన్నిస్వామివారు అతి త్వరితగతిలోనే ఒక మండలము దీక్షచేయుదురనియు, దీక్షానంతరము శ్రీ చిన్నిస్వామి భూచరసిద్ధి కలిగి, సిద్ధత్వము పొంది, చంచలత్వము లేక పరబ్రహ్మ లక్ష్యముతో, అఖండ జ్ఞానస్వరూపముతో, మనోవాక్కుల కందని స్థితికి చేరుకుని పరంజ్యోతి అయిన సత్యజ్ఞానానందస్వరూపముతో భాసిల్లెదరని శ్రీ షిరిడిసాయిబాబా వారు సందేశాత్మకముగా ప్రకటించిరి. శ్రీ చిన్నిస్వామివారు ఈ దీక్షకు అంగీకరించి అతిత్వరలోనే దీక్షారంభం చేయుదురని దైవనిర్ణయము.

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి మహిమలు - మహత్యములు

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి భూత, ప్రేత బాధితులను గుర్తించి వారిని పుట్ట ప్రక్కనే గల బావిలో స్వయముగా ముంచి, వెలికితీసి ఆశీర్వదించగా ఆదోషం పూర్తిగా నివారణ అయి ఆ భక్తులు శ్రీ స్వామిని కలియుగ దైవంగా పూజిస్తూండటం

విశేషం.

శ్రీ స్వామి అనుగ్రహంతో తండ్రి సాంబశివరావు ఎన్నో సంవత్సరాల క్రితం మరుగున పడిపోయిన రూ.20,000/- బాకీ వసూలయి ఆర్థికంగా ఆదుకోవటం కేవలం శ్రీ స్వామి మహిమ మాత్రమే.

శ్రీ స్వామి ఎంతోమంది భక్తులు పోగొట్టుకున్న వస్తువులు, గేదెలు, ఆవులు, వాహనములు తిరిగి లభ్యమవుటకు తగు మార్గము చూపి వారి ప్రేమకు పాత్రులయిరి.

శ్రీ చిన్నిస్వామి అనుగ్రహంతో శ్రీ సిరిగిరి వీరస్వామి, సూర్యలక్ష్మి, బాపట్ల సంసారం కుదుటపడి సూర్యలక్ష్మికి పట్టిన పీడ - యింట్లో సామాను బయట పారవేయటం - గుడ్డలు చింపటం - పిచ్చిగా అరవటం - స్వామి అనుగ్రహం వలన స్వస్థురాలై గత 6 సంవత్సరముల నుండి స్వామిని సేవించుకుంటున్నారు.

శ్రీ స్వామివారి మహిమ మైసూరు రాష్ట్రములోని చందనూరు జిల్లా - మాండ్యం తాలూకా - శీతయ్య క్యాంపు వరకు ప్రసరింపబడినదంటే దైవశక్తిని గురించి వేరే ప్రస్తావింప పనిలేదు. చలపతి మరియు అతని ఇరువురు కుమారులు బుర్రిపాలెం (తెనాలి) గ్రామం నుండి వలస వెళ్ళి చందనూరులో పొలాలు కొనుక్కొని వ్యవసాయం చేస్తూంటారు. వీరికి ప్రతిరాత్రి ఒక పెద్ద పక్షి వచ్చి ఎవరో ఒకరిని పొడిచి వెళ్తూ ఉండేది. అయితే తగిలినప్పుడు చాలా మెత్తగా ఉండెడిది. వీరు ఎంత ప్రయత్నించినను ఆ పక్షి తాకిడి ఆగలేదు. ఉదయం వరకు బయటకు రాకున్నను, కాలకృత్యముల సమయములోనయినను ఆ పక్షితాకవలసిందే. అప్పుడప్పుడు గోళ్ళు గుచ్చుకుని నెత్తురు వచ్చెడిది. బుర్రిపాలెంలో శ్రీ చిన్నిస్వామి మహత్తువిని వారు శ్రీ స్వామిని ఒక ఆదివారం ఆశ్రయించగా శ్రీ స్వామివారు అడుగకనే ఆ పక్షిసమాచారము తెలియజేసి అది ఒక దుష్ట పరిణామమనియు మీరు ఎన్ని ప్రయత్నములు చేసినను అది నివారణ కాదనియు శ్రీ స్వామి స్వయముగా అక్కడికి వచ్చి పూజ చేయవలయుననియు శలవిచ్చిరి. అటులనే శ్రీ స్వామి తన శిష్యబృందముతో అంతదూరపు గ్రామము వెళ్ళి పూజ నిర్వహించగా అర్ధరాత్రికి శ్రీ నాగేంద్రస్వామి ఆవహించగా అచట వింతశబ్దములు వినబడెను. ఎల్లరూ భయభ్రాంతులై దూరముగా పోయిరి. శ్రీ స్వామి శిష్యబృందముతో అచటనే వున్న 5 అడుగులు త్రవ్వించగా ఒక బండరాయి - ఆ రాయిమీద ఒక శిలాశిల్పము రెండు బొమికలు 8 అంగుళములు ఒక పుర్రె కన్పించినవి. వాటిని తీయించి దగ్గరలో పారుతున్న నదిలో వేయించిరి. అంతటితో ఆ దోషం పూర్తిగా నివారణ అయి వారు నేటికిని స్వామివారిని ఆరాధించుకొంటున్నారు.

తెనాలిమండలం కఠివరం గ్రామంలో శివార్చకుడు ఆచారి యింట సుమారు

13 సంవత్సరముల నుండి దండెంపైనున్న బట్టలు కాలిపోవటం వస్తువులు ఒకచోట నుండి మరొక చోటికి జరగటం యింటి పై ఎక్కడినుండో పెద్ద నిప్పు కణికలు, బండరాళ్ళు పడడం జరుగుతూండేది. ఎన్నిమార్గాలు వెతికినా దోషనివారణ కాలేదు. శ్రీ చిన్నిస్వామి వారి యింటికి వెళ్ళి అర్ధరాత్రి పూజ జరిపి ఒక మూల గోయిత్రవ్వించి చూడగా అందు ఒక సీసా వెంట్రుకలు చుట్టినది కలదు. దానిని నదిలో పారవేయించిన పిదప దీర్ఘకాలపు దోషము నివారణైనది. అంతలో స్వామివారి ఉంగరం గోతిలో జారినందున యినుపకడ్డీ నీటిలో వేయగానే ఉంగరం ఆ కడ్డీపైకి తేలుకుంటూ రావటం చిత్రాతివిచిత్రం.

బాపట్లలో ఒక స్త్రీ గాలిచేష్టలతో పిచ్చివాగుడు, నిరాహారంగా పడిఉండటం, వెర్రిచూపులు, ఏ వైద్యానికి మంత్రానికి కూడా నయం కాలేదు. శ్రీ చిన్నిస్వామి అనుగ్రహించి వారి యింటికి భక్తబృందంతో వెళ్ళి ప్రత్యేక పూజ నిర్వహించి గోయి త్రవ్వించగా ఒక సీసా, కొన్ని వెంట్రుకలు వెలికి తీయించి బావిలో వేయించగా వారు స్వస్థులై స్వామిని సేవించుచుంటిరి.

ముళ్ళపూడి అనసూయమ్మ, ఎరుకలపూడి శ్రీ చిన్నస్వామి వారి ముఖ్య సేవిక. 7 సంవత్సరాలు స్వామితో పర్యటన చేసి పూజలలో ప్రక్కనే ఉండి అన్నియు నిర్వహించేది. భర్త వసంతరావు కాలగమనమైన పిదప ఈమె స్వామి సేవాకార్యక్రమములు చేయలేకుండినది. స్వామి దర్శనానికి కూడా రానందున 3 మాసములు కంటిచూపు (ఎడమకన్ను) పోయి, ఒకచేయి స్వాధీనం తప్పడంతో స్వామిని వేడుకొనగా కరుణించి అనుగ్రహించి ఆశీర్వదించగా తిరిగి స్వస్థురాలయి స్వామి సేవలో గడుపుతుంది.

తెనాలి వాస్తవ్యుడు గంగానమ్మ పేటలోనున్న లక్ష్మణాచార్యులు వైష్ణవార్చకుడు శ్రీ స్వామిని పొన్నూరు ఆహ్వానించగా శిష్యబృందముతో ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్ళారు. అక్కడ ఉన్న శ్రీ నాగేంద్రస్వామి వెలసిఉన్న చిన్నమందిరంలో పూజ నిర్వహించగా అచటి అశేషభక్తులు యింత చిన్నవయస్సులో ఈమెకేమి తెలుసునో పరీక్షించుటకు భజన ఏర్పాటు చేసి స్వామిని ఉత్తేజపరచిరి. పూజారి కుమార్తె పోస్టుగ్రాడ్యుయేట్ యైనను భక్తితో స్వామికి సహాయకురాలిగా ఉండగా, శ్రీ స్వామిని శ్రీ నాగేంద్రస్వామి ఆవహించగా ఆ కుమార్తె హఠాత్తుగా వెర్రికేకలు వేస్తూ పిచ్చిగంతులు వేయనారంభించింది. అక్కడి సమాచారం తెలిసి గుంపులుగుంపులుగా జనులు చేరగా స్వామి ఆ పూజారి కుమార్తెను తాకగానే స్వస్థురాలై స్వామి పాదములమీద పడి రోదించినది. అంతట అందరూ విస్మయము చెంది స్వామి మహిమను గుర్తించిరి. స్వామి ఆ ప్రాంగణంలోని అన్ని ఆలయాలు సందర్శిస్తూ 40

భక్తులకు దర్శనమిస్తున్న స్వామీజీ



"అన్నదానం" కార్యక్రమం సందర్భంగా
"అన్నపూర్ణ"కు పూజలు సలుపుచున్న చిన్నిస్వామి

శివరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామీజీ



ఉత్సవాలలో పాలుపంచుకొన్న "ముస్లిం" సోదరీసోదరులు



ఆలయంలో ఉత్సవాల సందర్భంగా
అధ్యక్షులు శింగంశెట్టి రాధాకృష్ణమూర్తి, కందేపి సాంబశివరావుగార్లు

ఉత్సవాలకు హాజరైన భక్తజనులకు "అన్నదానం"
నిర్వహణ : దేవిశెట్టి మల్లిఖార్జునరావు

శ్రీవారి కళ్యాణ మండపాన్ని 27-1-93వ ప్రారంభిస్తున్న
జాయింట్ కలెక్టరు శ్రీ A.P.V. సుబ్బయ్య I.A.S.

జన్మదినోత్సవం సందర్భంగా "గీతోపదేశం" చేస్తున్న స్వామీజీ

అడుగుల ఎత్తుగల ఆంజనేయస్వామి విగ్రహాన్ని దర్శించి, ప్రక్కనే వున్న శివలింగము వద్దకు పోగా ఒక వృద్ధపూజారి స్వామిని పరీక్షింపదలచి, ఆ శివలింగ విశిష్టత ఏమని అడుగగా, అది స్వయంభువశివలింగమనియు, దీని కారణముగా ఈ ప్రాంగణమంతయు యింత విశిష్టత పొందినదనియు శలవిచ్చిరి. ఈ ఆలయనిర్మాణం ఎవరు చేశారని అడుగగా జగన్నాధాచార్యులు కర్త అని చెప్పిరి. ఆయన మరణించాడనియు ఒక కుమార్తె కలదనియు ఆమె అప్పులపాలయి ఆస్థి చిక్కులలో కోర్టుచుట్టూ తిరుగుచున్నదనియు చెప్పిరి. (ఆమె తర్వాత శ్రీ స్వామివారిని ఆదివారం దర్శించి అనుగ్రహం పొంది చిక్కుల నుండి విముక్తురాలయినది.) జగన్నాథస్వామి అనుచరుల గురించి ప్రశ్నించగా వారు కడువృద్ధులయి మరణశయ్యపై నున్నారని చెప్పిరి. అంతేకాక పుణ్యముతో పాటు కొంత పాపము కూడా చేసుకున్నందున కొంతకాలం ఆ బాధ అనుభవింపవలెనని నుడివిరి. అతని అభిమానులు స్వామిని పదేపదే అతనికి విముక్తి కలిగించమని ప్రార్థించగా, స్వామి 42 దినములకు మరణము ప్రాప్తించునని తెలిపిరి. (అట్లే 42వ దినమున మరణించెను.) పిమ్మట అక్కడ వందలసంఖ్యలో ఉన్న శివలింగాలను చూపి, 19 వ లైనులోని 32వ సంఖ్యగల శివలింగం ఎవరు ప్రతిష్ఠించిరనగా స్వామి దంపతులపేర్లు చెప్పగా దగ్గరగా వెళ్ళి చూడ అవేనామములు ఆ శివలింగం క్రింద వ్రాయబడి వున్నవి. అటులనే మరికొన్ని శివలింగముల వివరముల స్వామి చూడకనే చెప్పగా అందరూ విభ్రాంతి చెందిరి. అక్కడి ఆశ్రమవాసుల సంఖ్య కూడా సరిగా 64 మంది వారిలో 31 స్త్రీలని కూడా శలవిచ్చిరి. అంతట ఆశ్రమవాసులందరూ కడుభక్తిశ్రద్ధలతో శ్రీ స్వామిని సేవించి, పాదపూజ సల్పగా సంతృప్తి చెంది స్వామి వారందరిని ఆశీర్వదించిరి.

శ్రీ చక్కారామమోహనరావు, గుంటూరు ఇనపకొట్టు వ్యాపారి అస్వస్థతో స్వామిని దర్శించగా వారి యింట దోషమున్నదని ఎరింగి స్వామి గుంటూరులో వారి యింటికి వెళ్ళి శ్రీ నాగేంద్రస్వామి ఆవాహంలో పూజ నిర్వహించి విరోధులు భూస్థాపితం చేయించిన ఏసిడుసీసాని వెలికి తీయించిరి. అందు నాల్గవవంతు ఏసిడు మిగిలిఉన్నది. దీనిని ఆగ్నేయమూల నాపరాయి క్రిందనుండి తీయించినారు. ఆ నాల్గవభాగం కూడా అయిపోయుంటే రామమోహనరావు, అతని భార్య మరణించెడివారని తెలియచేసిరి. అంత ఆ సీసాను దూరముగా తీసుకెళ్ళి పగులగొట్టి పారవేయించగా దోషముపోయి ఆ దంపతులు అత్యంత భక్తితో స్వామిని సేవించుకుంటిరి.

హైదరాబాద్ నారాయణగూడ విఠల్‌వాడి వాస్తవ్యులు శ్రీ ఎమ్. సురేందర్ అను ధనికుడు అనారోగ్యంతో క్రుంగిపోతూ శ్రీ స్వామి మహిమ ఎరింగి ఎరుకలపూడి వచ్చినారు. స్వామి అతనికి వారి దొడ్లో గల తులసి చెట్టుకు ఒక ఆకుమాత్రం తులసి ఆకు కాదనియు జాగ్రత్తగా పరీక్షిస్తే గుర్తించవచ్చునియు ఆ రెబ్బ క్రమముగా వృద్ధి

చెందుననియు దాని మూలముగానే వారికి ఈ కష్టములు కల్గెనని చెప్పి, యధావిధిగా తులసి పూజ చేస్తూ ఆ చెట్టును మాత్రం తాకవద్దని చెప్పిరి. వారికి పసుపు కుంకుమలిచ్చి నీటితో కలిపి చెట్టుమీద చల్లమని చెప్పి, కొన్ని దినములకు ఆ చెట్టు చనిపోవుననియు, దానిని తీసుకువచ్చి పుట్టదగ్గర స్వామికివ్వమని శలవిచ్చిరి. వారు ఆ విధముగా చనిపోయిన తులసి చెట్టును తెచ్చియివ్వగా దానిని పొంగలిమంటలో వేయించిరి. అప్పటినుండి వారికి ఆర్థిక శారీరక రుగ్మతలు తొలగి, పిల్లల వివాహములు జరిగి పరమానందభరితులయి, పుట్టక్షేత్రము ప్రక్కగల 18 సెం. భూమిని కొని రు.25,000/- చెల్లించి స్వామి అనుగ్రహానికి పాత్రులయిరి.

శ్రీ ఎమ్. సైదులు. B.E. (Electrical) చిలకలూరిపేట ఒక కంపెనీలో పెద్ద ఉద్యోగి. ధనార్జనకై ఉద్యోగంమాని పొగాకు వ్యాపారం చేయగా ఆర్థికంగా 1987 లో పతనమాయెను. ఎరుకలపూడి ఎలావచ్చాడో కూడా అతనికి గుర్తులేదు కాని దైవికంగా శ్రీ స్వామిని దర్శించగా స్వామి అనుగ్రహించి ఆశీర్వదించి పూర్వజన్మవృత్తాంతం ఖమ్మంలో జీవితం - స్వామికి పూర్వజన్మలో బాల్యంలో శూద్రకులంలోని సైదులు పూజాసామగ్రి అందించటం తెలియపరచి ఆ జన్మబంధమే ఈ జన్మలో యిక్కడకు రప్పింపబడినదని చెప్పగా ఆయన కదుసంతుష్టుడై స్వామి అనుగ్రహం వేడగా ఆశీర్వదించెను. అతి త్వరలో ఈయన అదేకంపెనీలో మరింత పెద్ద ఉద్యోగంలో చేరిరి. వీరికి స్వామి పూర్వజన్మలో తండ్రి శేషగిరిరావు తల్లి యశోదమ్మనాయుదు కులానికి చెందినవారని తమయింటి ప్రక్కనే ఉండేవారని శలవిచ్చిరి. శ్రీ సైదులు తన్మయిత్వంతో శ్రీ స్వామికి గణనీయమైన సేవలు చేసుకుని తరించారు. వీరికి స్వామియందున్న అభిమానం చూసి స్వామి వీరిని అన్నా అని ఆప్యాయతగా పిలుస్తారు. 10 వేల రూపాయల ఖర్చుతో వీరు శ్రీ స్వామికి వెండి కిరీటం సమర్పించగా స్వామి ప్రతి ఆదివారం ఆ కిరీటం ధరించి భక్తులకానందదృశ్యమలరించెదరు.

రైల్వేలో ఉద్యోగం చేసి రిటైరయి 3 సంవత్సరముల నుండి శ్రీ చిన్నిస్వామికి అంకితమై విస్తార్ధంగా - అంకురిత సేవాకార్యక్రమము నిర్వహించు స్టెనో ప్రసాదు, కరివరం నిరాశ-నిస్పృహలతో తగు ఆర్థిక వనరులు లేక కుమార్తె వివాహం చేయలేని పరిస్థితులలో, శ్రీ స్వామివారు అతని సేవలు గుర్తించి, అపారమైన కరుణతో అతని ప్రమేయము ఏమాత్రం లేకుండా ఆ కుమార్తె వివాహం కుదిరిన వారం రోజులలో జరుగుటకు వారి అన్నగార్కి, అక్కబావలకు దైవప్రేరణతో ఆజ్ఞాపించి తన ముఖ్య సేవికుడిని తరింపజేశారు. తండ్రి ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయకుండా కుమార్తె వివాహం జరిగిందంటే ఇది పరమసత్యం - శ్రీ చిన్నిస్వామివారి అనుగ్రహ ఆశీర్వాదాలకు మచ్చుతునక.

ఒక భక్తుడు 6 గేదెలు పోగొట్టుకుని శ్రీ చిన్నిస్వామి వద్దకు వచ్చి కార్యకర్తలతో వాదనకు దిగి - తను ఎందుకు వచ్చాడో ఒక కాగితం మీద వ్రాసి బయటనే ఉంచి - శ్రీ స్వామి ప్రశ్న గదిలోకి వెళ్ళి ఆ రాసిన సంగతి శ్రీ స్వామికి చెప్పగలిగితే రూ.1.116/- యిస్తానని చెప్పి ధనం కూడా కార్యకర్తలకు అందించాడు. అతని ఉద్దేశ్యం శ్రీ స్వామి చెప్పలేరనుకున్నాడు. కాని అతిసాధారణంగా ఆ భక్తుడు లోనికి వెళ్ళగానే శ్రీ స్వామి అడుగకనే గేదెల సంగతి చెప్పడమే కాకుండా 3 గేదెలు కోయబడినాయని యింకా 3 గేదెలు వున్నాయని వెళితే దొరుకుతాయని దిక్కు కూడా సూచించగానే పరవశుడయి ఆ భక్తుడు ఆ డబ్బు విరాళముగా యిచ్చి అప్పటి నుండి స్వామిని కొల్చుకుంటున్నాడు.

శ్రీ ఘట్టమనేని శేషగిరిరావు (సినీనటుడు కృష్ణ సోదరుడు) బుర్రిపాలెం (తెనాలి) 18 సంవత్సరాలుగా సంతానం లేక ఎన్నో వైద్యములు కూడా చేయించి ప్రయోజనం కలుగని పరిస్థితులలో శ్రీ చిన్నిస్వామిని దర్శించగా, వారిని అనుగ్రహించి పూజాక్రతువు తెలియచేసిరి. సంవత్సరకాలంలోనే వారికి సుపుత్రుడు జన్మించ వారుసంతుష్టులై స్వామిని కొలుచుకొంటిరి. తెనాలిలో శ్రీమతి బుల్లెమ్మాయి దంపతులు 8 సంవత్సరముల నిరంతర కృషిలో సంతానం కలుగక, శ్రీ స్వామిని ఆశీర్వాదనుగ్రహాలతో సంతానం పొంది నేటికి స్వామిని సేవించుకుంటున్నారు.

శ్రీ అంబటి రామయ్య, గుంటూరు రెండు సంవత్సరాలు స్వామివారి సేవలో అంకితమయినారు స్వామి అనుగ్రహంతో వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెంది స్వామి అభిమానపాత్రులయిరి. వీరికి స్వామి అనుగ్రహించిన పారవశ్యంతో దేవాలయానికి వలసిన స్థలం దానంగా కొని యివ్వడం ముదావహం.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు, సాయిరాం సినిమాహాలు, షిరిడి హోటలు, విజయవాడ శ్రీ చిన్నిస్వామికి అత్యంత ఆదరం పొందిన భక్తులు క్షేత్రంలో జరిగే ప్రతికార్యక్రమమునకు శ్రీ రావుగారు ప్రాముఖ్యత వహించి స్వామివారి ప్రతిభ చాటిచెప్పటకు వలసిన ముఖ్య వనరులు సమకూర్చి ప్రతి కార్యక్రమము విజయవంతం చేయటం వారి కళ. వారు కూడా దేవాలయానికి వలసిన స్థలం కొని దానం చేయుట సంతోషదాయకము.

1992 లో జూన్ మాసం చక్రాయపాలెంకు చెందిన ఒక భక్తుడిని పట్టిపీడిస్తున్న క్షుద్రదోషాన్ని పుట్టప్రాంగణంలో అర్ధరాత్రి ప్రత్యేక పూజసల్పి వారి దోషాన్ని పోగొట్టగా చక్రాయపాలెం గ్రామస్థులందరూ సంతోషితులయి స్వామిని సేవించుకుంటున్నారు.

గత 11 సంవత్సరాలుగా సంతాన ప్రాప్తికై పరితపిస్తున్న చందు రాంబాబు, చక్రాయిపాలెం వాస్తవ్యునకు 1994 లో శ్రీ స్వామి అనుగ్రహించి సూచించిన విధంగా

ప్రత్యేక పూజలు చేసుకొనగా 10 / 94 లో పుత్రుడు కల్గగా వారి ఆనందానికి అవధులు లేవు. వారి కుటుంబమంతయు నిత్యము స్వామిసేవ చేయుచున్నారు.

రైల్వేలో ఉద్యోగం చేసుకుంటున్న టికెట్ ఇన్స్పెక్టరుగారు తమ కుమార్తె వివాహం చాలాకాలంగా కుదరనందున శ్రీ స్వామివారిని దర్శించగా, స్వామి అనుగ్రహ ఆశీర్వాదాలతో ఆ కన్య వివాహం నెలలోనే జరుగుతుందని శలవివ్వగా వారు ఆనందంతో పరవశించిరి. ఆ వివాహం అలా జరుగగానే వారితోటి ఇన్స్పెక్టర్లు మరి ఆరుగురు వచ్చి స్వామి ఆశీర్వాదం పొంది వారి కుమార్తెల వివాహం జరుగుట స్వామివారి అనుగ్రహమని చెప్పవచ్చు.

శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీరావు దంపతులు 22 సంవత్సరములుగా సంతానం లేక పలు చింతాక్రాంతులై శ్రీ స్వామిని వేడగా కరుణించి అనుగ్రహింప వారికి ఒక సంవత్సరకాలంలోనే సంతానప్రాప్తి పొంది పరవశించిరి.

శ్రీ గురవయ్య, తెనాలి వాస్తవ్యులు వారి కుమార్తె వివాహం గురించి 2 సంవత్సరములు విశ్వప్రయత్నం చేసి కూడా విఫలులయ్యారు. వారి కుమార్తె శ్రీ స్వామి చెంతకు ప్రతి ఆదివారం వచ్చి సేవచేయనారంభించగానే కొలది కాలములోనే హైదరాబాద్ నుండి ఒక ఉద్యోగి ఆమెకు భర్తగా కరుణించటం స్వామి వారి ప్రత్యేక అనుగ్రహం.

హైదరబాద్ RTC హాస్పిటల్ డాక్టరు నాగమణికి పడుకుంటే కాలిలో మేకులు గుచ్చుకున్న భావన, ఖాళీ బిందెలు నీరు నింపబడటం, నింపిన బిందెలు ఖాళీ అవటం, ఎంగిలి కంచాలు, గిన్నెలు కడిగి ఉండటం - యిన్ని విచిత్రాలు ఎలాగవుతున్నాయని కాపలా ఉన్నా కూడా కనురెప్ప పాటులో ఈ విచిత్రాలు జరిగి అంతుపట్టలేదు. అంతదూరం నుండి కూడా డాక్టరు వచ్చి శ్రీ స్వామిని దర్శించగా శ్రీ స్వామి అభయమిచ్చి హైదరబాద్ వెళ్ళి పూజ నిర్వహణచేయగా వారు ఆ దోషం నుండి పూర్తిగా విముక్తులయి యిప్పటికి వచ్చి స్వామిసేవ చేసుకువెళ్తుంటారు.

హైదరాబాద్ - నారాయణగూడలో ప్రివెంటివ్ మెడిసెన్ డైరెక్టరేట్‌లో పనిచేయు గుమస్తా శ్రీ దామోదర్ శ్రీ స్వామిని దర్శించి ఆశీర్వచనం పొందగా స్వామి హైదరబాద్‌లో వారి యింటికి వెళ్ళి శ్రీ నాగేంద్రస్వామి ఆవాహంలో ప్రత్యేక పూజలు అర్ధరాత్రి జరుపగా నిరాధారంగా పైనుండి ఎండిపోయిన ఎముకలు మూడు స్వామి ముందు పడగా స్వామి ఒక ఎముకపై తుండువేయగా - అది ఆ గుడ్డక్రింద కదులాడసాగెను. స్వామి అంతట ఆ ఎముకలను తీసుకెళ్ళి పారుదల నీటిలో వేయించగా వారి దోషనివారణ అయి పెళ్ళిళ్ళు జరిగి సంతృప్తి చెంది స్వామిని సేవిస్తూ ఉండిరి.

శ్రీ బారం ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ డి.ఎస్.పి., హైద్రబాద్ (ప్రస్తుతం గుంటూరు) శ్రీ షిరిడి సాయిబాబా అనుగ్రహింపబడిన భక్తులు. వీరికి శ్రీ బాబా ఆజ్ఞానుసారం సందేశాలు యిస్తూంటారు. వాటిని వీరు పుస్తకరూపంలో విస్తృతంగా ప్రచారం చేస్తూంటారు. వీరికి శ్రీ చిన్నిస్వామి గురించి హైద్రాబాద్‌లో సందేశం రాగా వెంటనే ఎరుకలపూడి వచ్చి స్వామిని దర్శించినారు. అప్పటి నుండి శ్రీ సాయిబాబా అప్పుడప్పుడు వీరికి శ్రీ చిన్నిస్వామి గురించి సందేశములు వచ్చుచుండెడివి. వాటిని వారు స్వయముగా తెచ్చి శ్రీ స్వామివారికి చూపెడివారు. ఆధ్యాత్మిక సత్సంగములో శ్రీ ఉమామహేశ్వరరావు శ్రీ షిరిడిబాబా వారి దివ్యసందేశములు ప్రచారము చేయవలసినదిగా ఆజ్ఞాపించగా, వారు రెండు పుస్తకములు ముద్రించి ప్రచారం చేసిరి. వీరు శ్రీ స్వామివారిని నిత్యము కొలుస్తూంటారు.

శ్రీ అంబటి రామయ్యగారు శ్రీ వెంకటేశ్వర కళ్యాణము తిరుమలలో చేయిస్తూ శ్రీ చిన్ని స్వామివారిని, స్టెనో ప్రసాదును తీసుకెళ్ళిరి. శ్రీవారి కళ్యాణానంతరము శ్రీ చిన్నిస్వామి మరుదినము స్వామి రథోత్సవము తిలకించుటకు తిరుమలలో ఉండిరి. ఉదయం 9.00 గంటలకు శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీ నాగేంద్ర వాహనములో బయలుదేరగా స్టెనో ప్రసాదు శ్రీ చిన్నిస్వామివారిచే కర్పూరం వెలిగించపోగా పూజారి అభ్యంతర పరచి కర్పూరము తానే తీసుకుని హారతి యిచ్చి శ్రీ చిన్ని స్వామివారిని రథము క్రిందుగా వెళ్ళి స్వామి ఆశీర్వాదము పొందుమనిరి. శ్రీ చిన్నిస్వామి అట్లే వెళ్ళి వెనుక ఒక ప్రక్కగా నిలబడిరి. అంతలో ఇద్దరు పెద్ద ఉద్యోగులు స్టెనో ప్రసాదు సాయిబాబా వేషధారిఅయినందున కారణమేమని అడుగగా శ్రీ చిన్నిస్వామి వృత్తాంతమెరిగించెను. వారిరువురూ ఆశ్చర్యపడి యింత చిన్నవయసులో అంతటి సుకృతమా అని సందేహపడిరి. వారి సందేహనివృత్తికన్నట్లు, శ్రీ వెంకటేశ్వరస్వామి కందించిన సుమారు 15 హారతి పళ్ళెములు పూజారి క్రిందికి అందివ్వగా క్రింద నిలబడిన పూజారి ఆ పళ్ళెములను నేలపై నుంచెను. ఆ పళ్ళెములందించిన స్త్రీలు రథముక్రిందుగా వెళ్ళి జనంలో నుండి రాలేకపోయిరి. అంతలో ఒక పోలీసు కానిస్టేబులు తన చేతికర్రతో ఒక్కొక్క పళ్ళెము నెట్టుకుంటూ వచ్చి శ్రీ చిన్నిస్వామి నిలబడిన చోట సరిగ్గా కాళ్ళముందుంచసాగెను. ఈ విధముగా 7 ప్లేట్లు వెలుగుతున్న హారతితో నెట్టుకురాగా అదిచూచి ఆ మద్రాసు ఉద్యోగస్థులు "మురుగా - షణ్ముగా" అంటూ పెద్దగా రోదిస్తూ, తన్మయత్వంతో శ్రీ చిన్నిస్వామి కాళ్ళు పట్టుకుని ప్రార్థించసాగిరి. యిది చూచి విస్తుబోయిన స్టెనో ప్రసాదు వారిని అడుగగా ఆనందోద్వేగాలతో వారిరువురు ఆ హారతి పళ్ళెములు చూపించి - స్వయముగా శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీ నాగేంద్రవాహనంలో వెళుతూ శ్రీ చిన్నిస్వామిని శ్రీ నాగేంద్రస్వామి అంశగా గుర్తించి హారతులను పోలీసు ద్వారా 7 కొండలస్వామి

గనుక 7 హారతులు పంపించారని చెప్పగా గుంపుగా వున్న భక్తులు శ్రీ చిన్నిస్వామికి నమస్కరించి ఆశీర్వాదములు పొందిరి.

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి కార్యక్రమాలు - మనోగత భావాలు

శ్రీ చిన్నిస్వామివారి దైవానుగ్రహమును ఆస్వాదించిన భక్తాగ్రేసరులు శ్రీ స్వామి వారి అనుమతితో తమ తమ గ్రామములలో వివిధ ఉత్సవ పూజా కార్యక్రమములు, ఊరేగింపులతో శ్రీ స్వామిని సేవించి తరిస్తున్నారు. ఆదివారం శ్రీ చిన్నిస్వామి పుణ్యవల్మీక క్షేత్రమునకు మాత్రమే అంకితం కావున మిగిలిన దినములలో ఈ కార్యక్రమములు నిర్వహింతురు.

దుర్గి గ్రామ ప్రజలు వారి దేవాలయ ధ్వజస్థంభారోహణ కార్యక్రమానికి శ్రీ చిన్నిస్వామిని వేలాదిమంది భక్తుల సమూహంతో ఊరేగింపుగా ఆహ్వానించి, పూజా క్రతువు నిర్వహణచేయించుకుని శ్రీ స్వామి ఆశీర్వాదం పొంది పునీతులయిరి.

వల్లభరావుపాలెం, పొన్నూరు మండలం, బోడవాడ, బోయపాలెం, ఉన్నవ గ్రామాలలో భక్తకోటి శ్రీ చిన్నిస్వామివారిని కడుభక్తిపారవశ్యంతో ఆహ్వానించగా, శ్రీ చిన్నిస్వామి ఆ గ్రామాలకు వేంచేసిరి. పరవశమొందిన భక్తులు, ఊరేగింపు, భజనలు, కోలాటములు ఏర్పాటుచేసి, శ్రీ స్వామివారిచే పూజా క్రతువు నిర్వహింపజేసుకుని పరమానందభరితులయిరి.

ద్రోణాదులలో నిర్మింపబడిన శ్రీ షిరిడిసాయిబాబా మందిర కార్యకర్తలు శ్రీ చిన్నిస్వామివారిని ఆహ్వానించగా శ్రీ చిన్నిస్వామి ద్రోణాదుల వేంచేసిరి. వేలాది భక్తజన సందోహముతో, నృత్య, నాట్య, మేళతాళములతో ఆ స్వామివారిని పూలరథంపై అలరించి, ఊరేగింపుగా శ్రీ బాబా మందిరం తీసుకెళ్ళగా, శ్రీ స్వామి అనర్గళమైన మంత్రోచ్చాటనలతో శ్రీ సాయినాథునికి పూజాకార్యక్రమము నిర్వహించి, వచ్చిన భక్తులను ఆశీర్వదించిరి. భక్తులందరికి ప్రత్యక్షముగా శ్రీ నాగేంద్రస్వామియే ఈ కార్యక్రమ నిర్వహణ చేసినారను అనుభూతిని వారు పొందుటయేగాక-విస్తృతముగా శ్రీ స్వామివారి దైవశక్తిని ప్రచారంచేసి ఆపదలలో, కష్టాలలో ఉన్న మానవాళికి దివ్య దైవమార్గం తెలియచేసి శ్రీ చిన్నిస్వామివారి ప్రేమాదరణలకు పాత్రులయిరి.

మనోగత భావాలు

1. అన్నదానం :

శ్రీ చిన్నిస్వామివారు మరణశయ్యా నుండి ఏ వైద్యములేక ప్రజలందరూ అచ్చెరు వొందునట్లు స్వస్థులయి, ఏ గురువు నుండి అభ్యసింపకయే-వేదమంత్రోచ్చాటనలతో శ్రీ నాగేంద్రస్వామి ఆవాహం ఆపాదింపబడిన దైవాంశసంభూతురాలు కావున, శ్రీ స్వామికి ధనవ్యామోహం శూన్యం. 8 సంవత్సరముల నుండి నిర్విరామంగా పుణ్యావ ల్మీకము వద్ద కార్యక్రములు, మరియు ఎంతోదూరము నున్న భక్తుల భూత, ప్రేత, క్షుద్రశక్తుల బాధలను గ్రహించి, ప్రత్యేక పూజలు నిర్వహించుచూ రుసుము ఏమియు తీసుకొనక భక్తులను పరవశింపచేయుట శ్రీ స్వామివారి గొప్ప ఔన్నత్యము.

మరణశయ్యాపై నుండి అత్యంత మహిమాన్విత దైవ ప్రేరిత సంఘటనగా శ్రీ చిన్నిస్వామి మృత్యుంజయురాలై, ఆ పరమేశ్వరునికి అత్యంత ఋణగ్రస్తురాలై, ఈ కలికాలపు విభిన్న సంస్కృతుల వ్యాపార సరళిలో సాగే భక్తి, పూజా మార్గములకు భిన్నముగా, యింతటి అపారమైన దైవాంశను ఉచితముగా వేలాదిభక్తులకు అనుగ్రహ ఆశీర్వాద రూపంలో ప్రసాదించటం మానవ మనుగడలోనే అపూర్వము, అద్వితీ యము, అనన్యమానవాతీ శక్తి ప్రదర్శ నిదర్శనము. కావున, శ్రీ స్వామివారి నిరంతర చింతన, తోటి దివ్యాత్మల సంతోష జీవనసరళి. మానవుడు జన్మరాహిత్యాన ఏ విషయంలోను సంతృప్తిచెందటం అసంభవం-కాని అన్నదాన కార్యక్రమములో-ఈ సంతృప్తి స్పష్టముగా గోచరిస్తుంది. అందువలన శ్రీ చిన్నిస్వామివారి కత్యంత ప్రీతిపాత్రమయినది అన్నదానం, భక్తులర్పించే కానుకలతో వార్షికోత్సవ, శివరాత్రి, జన్మదిన, నాగులచవితి పర్వదినాలలో అన్నదానమునకు వెచ్చించుట దైవత్వానికి నిరూపణ.

2. ధనమూలం మిదంజగత్

లక్ష్మియుండు ధర్మమార్గ ధనార్జనాపరుండు
అతని చెంతయుండు హరుండు

అన్నది ఆర్యోక్తి. చరిత్రలో మానవుల జనన మరణ సమయాలకు ఈ ధనం వలన ఏమీ ఉపయోగంలేదు-తోడురాలేదు-రాబోదు కనుక. అయితే జీవించటానికి ధనమవసరమే-కాని అధర్మమార్గంలో అత్యంత ధనసేకరణ చేసి కూడబెడితే అది, అగ్నివలన, దొంగల వలన, లేక రాజ్యాధికారము వలన నశింపు చెందుతుంది.

ధనాన్ని సన్మార్గంలో ఆర్జించి వ్యయము చేస్తూ, దానధర్మాలు చేయువారు ఉత్తములు.

ధనాన్ని తమకొఅకు మాత్రమే వెచ్చించువారు మధ్యములు.

పేరాశతో అమిత ఐశ్వర్యమును కూడబెట్టువారు అధములు.

కలియుగములో ధర్మము ఒక్కపాదంపై నడుస్తూందంటే కారణం మానవులు స్వార్థంతో, ఇంద్రియలాలసతో ధనమే ప్రాణమన్నట్లు జీవితం గడపుతూ, మానవ జీవితాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు. శ్రీ చిన్నిస్వామివారు ఈ నేపథ్యం లోనే చరిత్ర పుటలలో ఆధార ప్రమాణంగా మానవులకు కను విప్పుకలుగునట్లు ధనానికి ఏమాత్రము విలువనీయక-అంత దైవశక్తితోనూ భక్తి, ముక్తి, రాహిత్యాలకు మార్గదర్శకులయ్యారు:

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి దివ్య స్వప్నానుభూతులు

శ్రీ గాయత్రీదేవి

గాయత్రీలోని ప్రతి వర్ణమునకు ఋషులు, చందస్సు, దేవతలు, శక్తులు, రంగులు, తత్వములు, ముద్రలు పొందుపరచబడినవి.

"దేవిప్రసాద జనక ముఖాను స్థాన సిద్దికం
తత్కర్మ వరదయే స్వామి వ్కృపా పూర్వం మరేశ్వర
సదాచార విధౌయశ్చ గాయత్రీ విధిరీరిత:
అస్మిన్మఖ్య తమంకిం స్వాత్కింవా ప్రజ్యాదిత ప్రదంగ
యేగాయత్రీ గతా వర్ణాస్తత్వ సంఖ్యాత్స్య యెరితా:
తేషాం కాఋషయ: ప్రోక్తా: కావిచ్చం దాంపి వైమువే
తేషాంకా దేవతా: ప్రోక్తా: సర్వ కదయమే ప్రభో
మహత్కా తూహలం యే ద్రవ్య మానసే పరివతంతే"

శ్రీ పార్వతి

ఉప్పొంగుతున్న అమృత సముద్ర మధ్యప్రదేశంలో తేజరిల్లే మణిద్వీపంలో, కల్పత రువువనంలో కదంబోద్యానంలో సహస్రస్తంభాలతో, చింతామణి రత్నాలతో నిర్మించబడ్డ సింహాసనాన్ని అధిరోహించి ఆశీనులయి ఉన్నారు. చంద్రాగ్ని సూర్యమండలాలలో భాసిల్లే శ్రీచక్ర మధ్యలో వసిస్తూ బాలభాస్కర ప్రభలతో ప్రకాసిస్తూ ఓ చేత పాశము,

ఓ చేతిలో బాణము, మరో చేతిలో గొడ్డలి, ఇంకో చేతిలో చక్రము, ఇంకో చేతిలో ధనుస్సు, మరో చేతిలో శంఖు, ఇంకో చేతిలో కలువ, ఇంకో చేతిలో గద-మందస్మిత సుందర వదనారవిందముతో ఎర్రని పట్టుబట్ట ధరించి శశిరేఖా మకుటంతో, ప్రసన్న వదనంతో దర్శనమిచ్చారు.

ధ్యాన శ్లోకము

అచల మచల వర్ణం వర్ణం రూపం తమేకం
త్వఖిల మఖిల గుహ్యం గుహ్య మేకంతు సూక్ష్మమ్
అమల మమల తత్త్వం మే భజన్తీహ దీరాః
హృదయ కమల మద్యాతే భవంతహ ముక్తాః
హరిఃఓం సహనావ వత్వితి శాంతిః
నమస్కృత్వ భగవాన్ యజ్ఞవల్క్యః
స్వయం భువం పరిప్రపచ్ఛ తత్వం బ్రూహి
బ్రహ్మగాయత్ర్యా ఉత్పత్తి శ్రోతుమిచ్ఛామి.

బ్రహ్మ పూజితం

శబ్ద బ్రహ్మేతహః ప్రణవో విరంజనో విత్సోభవతి ప్రణవేన వ్యాహృతయః
ప్రవర్తంత ఇది యజ్ఞవల్క్యః ప్రపచ్ఛ కదం పునః
ప్రపంచస్యోత్పత్తిరితి తస్మై సహోమానతమనస్తు
పరంజ్యోతిః ఓం పురుషః స్వయం భుర్విష్ణు రితిహసః
స్వాయశీర్మం ధయతి మద్యమా వాత్వేవో భవతి
ధేనాద్భుదం భవతి బుద్భుదాదండం భవతి
అందాదాత్మా భవతి ఆత్మన ఆకాశానో భవతి
ఆకాశాద్వాయుర్భవతి వాయోరగ్నిర్భవతి అర్వేలోంకారో భవతి

దేవలోకం

బ్రహ్మలోకానికి వుపరి భాగంలో సర్వలోకం వుంది. యిది వైకుంఠ కైలాస గోలోకాది లోకాల కన్నా గొప్పది. సర్వలోకాన్ని పరమేశ్వరి తన సంకల్ప మాత్రం చేత సృష్టించింది.

బ్రహ్మాండ సర్వస్వానికి సర్వలోకం మణిద్వీపము వలె వెలుగొందుతుంది. అనేక యోజనాల పొడవు వెడల్పులతో తేజరిల్లే ఆ మణిద్వీపం చుట్టూ అమృత సాగరం వుంది. అది నిర్విరామంగా తుంపరులు వెదజల్లుతున్న తరంగాల సముదాయంతో, రత్నవాలుకలతో నిర్మల శంఖమత్స్యాదులతో పతాక శోభిత నౌకల సమూహంతో మనోహరంగా భాసిల్లుతున్నది. దాని తీరంలో అసంఖ్యాక రత్న వృక్షాలు వున్నాయి. వాటికి అవతల ఆకాశమంత ఎత్తులో సప్త యోజనాలు వెడల్పూ, పొడవుగల లోహమయప్రాకారముంది. దానికి నల్దిశలలోను నాలుగేసి వంతున ద్వారాలు బురుజులు వున్నాయి. ఆ ప్రాకారాన్ని ఆవరించి సాయుధ పాణులైన రక్షకభటులు పహరాయిస్తూ అర్బుదాల సంఖ్యలో ఉన్నారు. ఈ ప్రాకార ప్రాంగణములో పరమేశ్వరిని సందర్శించాలని అశ్వ, గజ, విమానాదులపై విచ్చేసిన అమరగణాలతోను వారి వాహనాలకు సంభందించిన గంటల గణ గణ రావాలతో, వారి గుస గుసలతోను, గజ ఘీం కారాలతో, హయహేషలతోను, శీతలోదక సంభరిత స్వచ్ఛ జలాలతో నిండిన సరోవరాలతోను కొలువుతీరి యున్నది. వీటన్నిటిని దాటి ముందుకెళితే దర్శనమయ్యేది కాంశ్య ప్రాకారము. ఇది కూడా ఆకాశాన్ని అంటుతూ ఏడు యోజనాల వెడల్పు కలిగి గోపుర ద్వారాలతో కనులు మిరిమిట్లు గొలిపే స్థాయిలో మెరిసిపోతూవుంది. యింకా ముందుకు వెళితే పనస, మామిడి, అరటి, ద్రాక్ష, కర్జూర, నిమ్మ, కొబ్బరి, నారింజ, తాలత, యోల, తక్కోల, మింతాల, సాల,కదంబ, పున్నాగ, చంపక, అశోక, చందన, హరిచందన, మందార, సంపెంగ, మల్లి, జాజి, రాదివనాలు, తులసీ, బల్వమారేదు, నేరేడు వనములు కలవు. అవి భ్రమరనాదాలతో, శుకపిక శారికాది పక్షిమతులతో, పరుగుతీసే లేళ్ళ గుంపులతో, సుగంధాలతో, నయనమనోహరంగా వున్నాయి.

శ్రీదుర్గామాత

లోకమాత పూజకు తద్భావంగా ఆవిర్భవించి ఆదిపరాశక్తి విశ్వ వికృతం చేయడం జరిగింది. పూజ చేసిన ముల్లోక అరిషడ్వర్గాలు ఈ భూలోకమాతగా కైంకర్యముచేసి ఆదిపరాశక్తిగా అనుస్తానం చేయడం జరిగింది. దత్తాత్రేయులువారుకూడా ఈ పూజకు అనుగ్రహించినారు. యిదేరోజు ముల్లోకములలో పూజాకార్యక్రమములు అన్యధాయుక్తముతో ఆత్మార్పణ చేసుకోవటం జరుగుతుంది. లోకమాత-ఆదిపరాశక్తి భూలోకంలో అవతరించింది. యుగాంతరంలో భూగర్భదేవత తన భగవత్ప్రభావంతో యిలా అవతరించింది. ఈ అమ్మవారు ఎంత దేదీప్యముగా జీవము ఉట్టిపడుతూ సర్వాలంకృతమై, పూజచేయుటకు, భక్తిపారవశ్యం పొందుటకు కొందరికే అర్హత కలదంటారు.

శ్రీ చిన్నిస్వామివారి దివ్యసందేశములు-సూక్తులు

నమస్తే ఆదిత్య - త్వమేవప్రత్యక్షం

ఓ సూర్య భగవానుడా-నమస్కారం.
నీవు ప్రత్యక్షముగా కర్మకర్తవు
బ్రహ్మవు, విష్ణువు, రుద్రుడవు
ఋగ్వేదానివి, యజర్వణ వేదానివి, అధర్వణ వేదానివి
నీవే సమస్త ఛందస్సులు.

ప్రకృతిలో అన్నిటియందు పరమాత్మ ఉన్నాడని విశ్వసించు. కోర్కెలకదుపులేదు. తృప్తిపడటంలోనే సచ్చిదానందమున్నది. జరుగబోవునది నిర్ణయించే ఉన్నది. ఆశ మానవుని హక్కు-హద్దులు ఏర్పరచుకోవటంలోనే శాంతి సుఖం ఉన్నాయి.

మానవుడు ధనము కావాలి-యింకా కావాలి అనుకుంటాడేగాని తగిన కర్మలు ఆచరిస్తున్నాడా? జీవులన్నింటిలో మానవుడు వివేచనా శక్తి, బుద్ధికలవాడు. పంచేంద్రియములను అదుపు చేసుకుని ఆధ్యాత్మిక మార్గములో ఏకాగ్రతను అభ్యసించగలిగితే సృష్టిలో ఉన్న గ్రహానుకూలతకు అర్హుడవుతాడు.

ఆత్మవిడిచిన దేహమగ్నిపాలు
మీదగప్పిన బట్ట మేటి చాకలిపాలు
కలినపల్యము తెల్లగంగపాలు
కొడుకు వండిన కూడు కాకిపాలు
ఇల్లుసొమ్ము లెల్ల ఇతరులపాలు
ఏదీ తనవెంట రాదు ఎరుగమూఢ

సృష్టిలో కొందరు ఐశ్వరవంతులు-కొందరు అతి బీదవారు
కొందరు ఆరోగ్యవంతులు-కొందరు రోగపీడితులు
కొందరు బలవంతులు-కొందరు బలహీనులు

ఈ విభిన్న ప్రవృత్తులకు మూల కారణం ఏమిటి? అసలు ఈ సృష్టి ఎవరు

చేస్తున్నారు. యింతవరకు ఏ గ్రంథంగాని, ఏ మత ప్రవక్తలుగాని వీటిని బహిర్గతము చేయలేకపోయాయి. అంటే యిది పూర్తిగా రహస్యముగానే వుండిపోయినది. ఈ రహస్యాన్ని తెలుసుకోవావటానికి ఏదైనా మార్గముందా? ఈ కలికాల ప్రభావంలో మానవులు దురాలోచనలతో, జారత్వముతో, దొంగతనము హత్యలతో, లోభముతో, నిర్లజ్జగా వ్యభిచారముతో కలుషితపూరిత కృత్రిమ జీవితం గడుపుతుంటే ప్రకృతి రహస్యాలు ఛేదించే మార్గం ఎలాగో చరమవుతుంది. కాని ప్రకృతిలోని విచిత్రం తాజ్‌మహల్ కట్టడాన్ని చూసికాదు-అతిసూక్ష్మజీవియైన చిన్నచీమ బియ్యం పలుకును నెట్టుకుంటూపోయే కదలిక. చిత్రాతి విచిత్రం. ఆ జీవిలో కూడా ప్రాణమున్నది.

మానవ దేహానికి యోగ్యమైన ఆచరణ ఉంటే ఒక విషయం వెలుగులోకొస్తుంది. చలికాలం దళసరిబట్టలు ధరించడం కిటికీలు, తలుపులు మూసివేయటం చేసి కాలానికి ప్రతికూలంగా దేహాన్ని ఎలా రక్షిస్తామో అలాగే ఆధ్యాత్మిక జీవనానికి ఏ సత్కర్మల మూలంగా ఈ మానవ దేహం ప్రాప్తించిందో గ్రహించి సన్మార్గంలో జీవించాలి. పూర్వ యుగాలలో మాదిరి తపస్సు చేయకుండా మానవులు జ్ఞానంతో సకాములై పుణ్యకార్యాలు చేస్తే శాంతసుఖాలు లభిస్తాయి

ఏ జీవియైనా ఏ కాలంలోనైనా సంతోషాన్ని-శాంతిని పొందాలనుకుంటాడు. డబ్బు, అధికారం, విద్య, కీర్తి సంపాదిస్తాం-కాని సుఖంగా ఉండగలుగుతున్నామా. లేదు. అశాంతి-సమస్యలు-ఏమిటి కారణం. ప్రతి ఒక్కరు జరిగిన జీవితాన్ని నెమరువేసుకుని, వలిగి, పశ్చాత్తాప్తమయిన హృదయంతో ఆత్మశుద్ధిచేసుకుని జ్ఞానముతో ప్రేమతో సన్మార్గములో జీవించగలిగితే శాంతంగా ఉండవచ్చు.

ప్రపంచంలో ఏ మూల ఏ జ్ఞాని ఏ భాషలో ఏది చెప్పినా భగవంతుడని మనం పిలిచేది ఒక కన్పించని చైతన్యం. ఆ చైతన్యం సాకారుడా-నిరాకారుడా? రెండూనూ. ఎందుకంటే మానవుల్ని సృష్టించాడు కాబట్టి సాకారుడు-ఎవరూ చూడలేదు కాబట్టి నిరాకారుడు.

"పద్మపత్రమివాంభసా"-తామరాకుమీది నీటిబొట్టులా ఏ కల్మషం అంటకుండా ఆత్మశుద్ధితో యోగవిద్య కరతలామలకం చేసుకుంటే మానవుడు మహాపురుషుడవుతాడు. అయితే మానవుడు అనుభవించే వ్యాధులుగాని కష్టాలుగాని తగ్గించాలంటే వారి కర్మానుసారాన్నిబట్టి సిద్ధపురుషులు బాధ తీవ్రతలను తగ్గించగలరు.

మానవుడు ధనం ఎంత సంపాదించినా సద్వినియోగం చేయకపోతే ప్రయోజనంలేదు. ఏలనంటే విచక్షణాజ్ఞానంతో యోచిస్తే ఆ ధనం దాచుకుంటే ఏమీ ఉపయోగంలేదు-కష్టాలలో ఉన్నవార్కి కనీసం అన్నదానం చేయగలిగితే ఆ జీవితం చరితార్థమవుతుంది. అయితే మన యింద్రియాలు తమ చిత్తంవచ్చినట్లు

ప్రవర్తిస్తాయి-ప్రధానంగా నాలుక అదుపులో ఉంచుకోవడం అవసరం.

మానవులు కొద్దిపాటి డబ్బుకోసం, జబ్బుగురించి, కష్టాలగురించి ముక్కుతూ మూలుగుతూనే గడిపెదరు కాని ధర్మమార్గాన్ని విశ్వసించి జీవనం గడిపితే ఈ భౌతిక బాధల్ని అతిక్రమించవచ్చు. మనస్సును చెడుమీద కేంద్రీకరిస్తే చెడు, మంచిమీదయితే మంచి శక్తినిస్తుంది. సత్సంగం సజ్జనులతో కూడితే లాభం పొందగల రనేది నిర్వివాదాంశం. ఏ గుడిలో-చర్చిలో-మసీదులోనైనా చూడండి మానవులు ఎంత భక్తిశ్రద్ధలతో కూటమి జరుపుతారో. హిందూ దేవాలయాలలో, మక్కాలో లక్షలమంది మానవులు సత్సంగముగా కూడెదరు. క్రిస్మస్‌కు ప్రపంచ వ్యాప్తంగా చర్చిలలో పండుగ జరుపుకుంటారు. స్వస్థత ప్రార్థనలు చేస్తారు-యివన్నీ సత్సంగాలే. దీనిని యింకా పెంపొందిస్తే మానవులు అమితమైన లాభాల్ని పొందగలరు. మానవులు ఒకరోజులో ఎన్నో గంటలు వృథాచేయడం మనం చూస్తూనేవున్నాం. కేవలం ఒక్క గంట సత్సంగానికి కేటాయిస్తే ఎంతో అద్భుతంగా వుంటుంది. ప్రతి వీధికి ఒక సత్సంగం ఉంటే మంచి చెడుల అవగాహన, సమాజ ఉద్ధరణ, సేవాభావం నిర్వహించటానికి చక్కటి అవకాశం.

సత్సంగత్వే నిస్సంగత్వం-నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వేనిశ్చలతత్వం-నిశ్చలతత్వే జీవన్ముక్తి

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి

వాగేంద్ర ఘన మంత్రపుంగరిమ వ్యాఖ్యానించు విఖ్యాతయై
జ్ఞానముక్తురాలగు పుణ్యవతీ ఎందరో భక్తులకు
కాప్యాయమ్మందగా పారిజాతమును నీవు అందించినావమ్మా
చిన్నిస్వామి యాయుర్బలవృద్ధి సంపదలతో వెల్వరుమా సర్వదా

శ్రీ షిరిడిసాయిరాం వారి దివ్యసందేశములు

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి ద్వారా ప్రవచింబడినవి

[శ్రీ చిన్నిస్వామివారి ద్వారా శ్రీ షిరిడిబాబావారు [ప్రతి ఆదివారం] ఆధ్యాత్మిక సంభాషణలో తెలియచేయబడిన సందేశములు వ్రాతపూర్వకముగా 1991 నుండి పొందుపరచబడినవి]

నువ్వెప్పుడూ నన్నే చూస్తూ ఉండు
నేను నిన్ను చూస్తూ ఉంటాను

భాష, మతం, కులం, జాతి విభేదాలు యీ విశ్వ ప్రపంచంలో ఎంతో తీవ్రంగా ప్రజ్వరిల్లుతున్నాయి. ఐక్యమత్యము, సామరస్యము, ప్రేమ కరువయ్యాయి. పవిత్రమైన ఆదర్శములను గుర్తించి తాను అనుభవించి అన్యులకు అందించి ఆనందించటయే గౌతమ బుద్ధుడు, జీసస్‌క్రీస్తు, మహమ్మద్, ఆత్మసాక్షాత్కారమైన యోగులు, ప్రవక్తలు గడిపిన ఆధ్యాత్మిక జీవనము.

"నేను స్వయంప్రకాశకుడను. నిత్యబ్రహ్మమును జగత్‌కంతకూ సాక్షీభూతుడను. నన్ను యోగబలముతో బందీ చేసుకొనండి. అంతరేంద్రియ, బాహ్యేంద్రియముల నిగ్రహము, ఋజుమార్గవర్తనము, శాంతియుతజీవన ప్రమాణాలు. మాయ, కరుణ అంటే ఏమిటి? దైవసామ్రాజ్యములో అందరూ సత్పురుషులే. నిర్మలమైన బుద్ధికలిగి, మనస్సును నిగ్రహించుకుని, శబ్దస్పర్శాదివిషయాదులను విడిచి, రాగ, ద్వేషములను పరి త్యజించి వాక్కును స్వాధీనమందుంచుకొని, ధ్యానచిత్తులై నా-నామము స్మరించండి నా అనుగ్రహానికి పాత్రులు అవుతారు.

నేను సర్వాంతర్యామిని. నేను ఆదిదేవతగా ప్రపంచమంతా ఆవరించియున్నాను. సర్వరక్షాకారుడను. సర్వమంగళాకారుడను. శరణాగత దీనార్తుడను. సర్వపాప క్షయకారకుడను. నా నిజస్వరూపము సత్య, జ్ఞానానంద, నిత్య, నిర్మల, నిరాకార పరిపూర్ణ, పరబ్రహ్మ స్వరూపము.

సర్వులను ప్రేమించే సమతత్వము, ఆకలితో అలమటించువానికి అన్నదానము, ఎవరేమన్నను, ఎంత బాధించినను సహించటం దేముడిచ్చిన శరీరాన్ని ఆ దేముని కొరకు అర్పించటం నాకు అత్యంత ప్రీతికరమయిన మానవతత్వములు.

చిన్న చేపపిల్ల అంత అనంత సముద్రంలో ఆనంద డోలాయమానంగా జీవి స్తుంది-కాని ఎంతో పెద్దదైన ఏనుగు ఆ సముద్రంలో ఉంటే ఈతరాక మరణిస్తుంది.

ఎంతో అహంకారం పెంచుకున్న మానవుడు ఇసుకలో కలిసిపోయిన పంచదారను వేరుచేయలేడు కాని అతి సూక్ష్మమైన చిన్న చీమ ఆ పంచదారను ఆరగిస్తుంది.

ప్రకృతిలోని యీ వింత జ్ఞాన మార్గానికి ఒక చింతన.

బాబాను మనం ఎంత నిస్వార్థంగా ప్రేమించి, పూజిస్తామో-ఆయన కరుణ మనకు అంత మేరకు లభిస్తుంది. మానవులు అహంకారంతో ప్రేరేపింపబడక ధ్యాన నిర్వహణచేస్తే మోక్షసాధన ఉంటుంది కాని మానవులు అతీతమయిన కోర్కెలతో ముక్తిసాధన నిర్వహించలేకపోతున్నారు. కొందరు మాత్రమే సద్వినియోగం చేసు కుంటూంటే ఎక్కువమంది దుర్వినియోగం చేసుకుంటున్నారు. శరీరాన్ని శుద్ధి

చేయటానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, మనస్సుద్దికి కూడా అలానే ఆచరించాలి. ఎల్లవేళలా దైవజ్ఞానంతో ధ్యానంచేయగలిగితే ఆత్మసాక్షాత్కారం అవుతుంది. ఈ దైవజ్ఞాన ధ్యానం త్రికూటములోనే చేయాలి. లోకంలో సూర్యకాంతి కిరణాలు ఏ విధంగా ప్రసరిస్తున్నాయో అదే విధముగా జ్ఞానదృష్టి కేంద్రీకృతంకావాలి. కాని బుద్ధిమాంద్యంతో, చంచలత్వంతో, మానవుడు తాను చంద్రుని మాదిరిగా మారుతూవుంటాడు. సంసార భాధ్యతలో కొట్టుమిట్టాడుతూ మానవుడు దైవత్వం పొందాలనే కోరికలున్నా ధ్యాన నిమగ్నుడుకాలేకపోతున్నాడు. ఆత్మ శుద్ధి పొందుటకు సర్వ ఇంద్రియములను నిగ్రహించలేక, తపనతో, లోకభవ భాందవ్యములు విడలేక కర్మను అనుభవిస్తున్నాడు. శరీరాకృతిలోని శక్తి సామార్థ్యాలు క్షీణిస్తున్నా మానవుడు యీ ప్రకృతి ఒడిలో నిబిడీకృతంగా ఉన్న భూతాలను జయించలేకున్నాడు కాని దైవ సాన్నిథ్యం చేరటానికి తహ తహలాడుతూ కొంతవరకు ప్రాకులాడుతూన్నాడు. కాని, స్వార్థచింతనలేని మానవుడు మానవుడే కాదు. మానవుడు లోకంలో అన్ని కార్యక్రమములు తనయుక్తితో చేస్తున్నానని భ్రమిస్తాడు. మానవుని ఏకాగ్రతకు, చిత్తశుద్దికి రుద్రాక్షలు దోహదంచేస్తాయి. దేహధారుఢ్యంతో రుద్రాక్షలు ధరించి కొంతవరకు భావనిబిడీకృతం చేసుకోవచ్చు.

"నా ఆత్మస్వరూపము దైవానుభూతితోకూడి, మానవాకృతిలో దైవాంశసంభూతుడిగా అవతరించాను. మానవాకృతిలోని దైవాంశసంభూతులు వాక్చాతుర్యముతో ధ్యానమార్గమును భోదించారు. ప్రకృతిలో కండోబాదేవాలయము ఎంతో ప్రాముఖ్యత చెందినది. ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు ఇచటనే ఆరాదింపబడ్డాడు".

కలికాలం ప్రభావం వలన మానవుల దుష్టభావం కలి ప్రళయాలను సృష్టించబోతుంది. అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు ప్రబలి, అధిక ఉష్ణపాతంతోపాటు వేడివాయువుతోడయి అల్లకల్లోలు సంభవించి మానవ నష్టం జరుగుతుంది. మానవ మారణకాండ, యుద్దకాండ సంభవిస్తాయి.

మానవులు మనస్సును కేంద్రీకృతంచేసి, తమ నవనాడులు, జిహ్వాసత్యమును కోల్పోవడంతో లోకంలో ఉన్నటువంటి దేహభావాదర్శమును విడనాడలేక దైవత్వ మును నిర్వహించలేకపోతున్నారు. జ్ఞానజ్యోతిలోని కాంతిపుంజమును అందుకోలేక, పూజా, జ్ఞానయజ్ఞము కొంతవరకయినా చేయలేకపోవడంవల్ల ఈ ప్రకృతి వికృతిగా మారి వైపరీత్యములు రానున్నవి. మానవుడు తన దుష్కార్యముల వలన, స్వలాభముతో, అంధత్వములో ప్రాకులాడుతూ, జ్ఞానప్రకాశమును పొందలేకున్నాడు. మానవుడు తనలోని దుష్టభావములు, దేహాభిమానము పారద్రోలలేకపోవడం వలననే పాపం ప్రజ్వరిల్లిన కారణంగా, దేవతలు దైవాంశసంభూతులుగా యీ భూమిపై

అవతరిస్తున్నారు. అయినా రాక్షసప్రవృత్తి సంహారం ధర్మరక్షణమే.

'ఓం'కారము విశ్వ జగత్తుకు మూలకారణము. సత్యాన్వేషణ, తత్వము, తపోధ్యానము, సమకాలీన భావము మానవులలో ప్రజ్వరిల్లాలి. మనిషి నరములలో, రోమ రోమములలో జీవులు చేసిన కర్మలు నిబిడీకృతమయి మానవ మనుగడకే నష్టం వాటిల్లబోతుంది. వృద్ధాప్యంలో, అవసానదశలో కూడా మానవులు ఐహికేంద్రియ జ్ఞానదృష్టిని కేంద్రీకృతం చేయలేకపోతున్నారు. సృష్టిలో మానవులు తమలోని మేధస్సును కేంద్రీకృతం చేసుకోలేక, గ్రహబలమున, ఉద్రేక భావముతో ప్రకృతిలోని వనరులు, ఋతుపవనములు మార్చివేసి ప్రకృతిని అతిక్రమించడం జరిగింది-ఫలితం విళయతాండవాలు-భావయుక్తంగా చెప్పినా నమ్మడం లేదు-ఎందుకని మనిషి దుష్కార్యములు చేస్తున్నాడు-నాడీమండలంలోని గ్రంధులు కేంద్రీకృతం చేయలేక అధోగతిపాలయిపోతున్నాడు. సంస్కృత జ్ఞానంతో తన మనోవాక్కాయ కర్మలు ఏ విధంగా మందబుద్దిని పారద్రోలగలవో తెలుసుకోలేక దుష్కార్యములకు, పాపకృత్యములకు పాల్పడుతూన్నాడు. మంత్రం ఎందుకు చదవాలి అంటే మానవునిలోని మలిన కార్యప్రవృత్తిని పోగొట్టుకోటానికి.

ప్రారబ్ద కర్మలో మూడు అంశాలు-కర్మ, జ్ఞానం, నేత్రధ్యానం. మానవులు చింతనాభావంతో కుండలిక శరీరాన్ని పాప ప్రక్షాళనం చేసుకోలేకపోవటం జరుగుతుంది. ధ్యానం అవతార పురుషునికి కూడా అహంకారాన్ని ఉద్భవిస్తుంది. నేను ఈ అవతారం-నాదేయిది-అంతా నేనే అనే అహంకారచింతనా భావంతో యోగశక్తిని కేంద్రీకరించలేక, భావబంధములతో పరివర జ్ఞానం కోల్పోవటం జరుగుతుంది. యోగిపుంగవులు సాధన చింతనలో ఏకాగ్రతసాధించలేక, ఆగ్రహంతోఇంద్రియ జ్ఞానం కోల్పోయి, కఠిన నియమాలు, అభ్యాసాలు పాటించక, గ్రంథసాదనతోనే మానవులకు అవతార ప్రమాణాలను ప్రేరేపించడం జరిగింది. దీనివలన కర్మజ్ఞానం, కర్మయోగం, బ్రహ్మజ్ఞానం పొందలేకపోవుచున్నారు. ఈశ్వరజ్ఞానం వదిలి ఐశ్వర్యజ్ఞానం కొరకు తపస్సుచేస్తున్నారు.అధర్మం మూడుపాళ్ళు ధర్మం ఒకపాలే విలసిల్లుతుంది. అణుశక్తి పరిమాణాలతో మానవుడు తనలోని స్వయంకృతాపరాధాన్ని గుర్తించే సమయంరానున్నది.

అపరాధములకు ఎవ్వరూ అతీతులుకారు. అతి ఎప్పుడు బాధలను తెచ్చిపెట్టును. దశేంద్రియాలలో జిహ్వ గొప్పమోసకారి. పిల్లల చిరునవ్వులలోను, బాధితుల కన్నీటిలోను, హిమాలయ పర్వతములందలి ప్రాతర్విత శిఖరములందును, సూర్యచంద్రుల కిరణములందును బాబా కానవచ్చుచున్నారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆయువు స్వల్పం-కాలము పరిగెత్తుచున్నది. ప్రపంచమంతయు వ్యామోహములతో నిండియున్నది. పృథ్వికన్నా జలము శక్తివంతమైనది. జలము పృథ్విని కరిగించగ

లదు-అడ్డుకట్టలను త్రెంపగలదు. జలముకన్నా అగ్ని శక్తివంతమైనది అగ్ని జలమును ఆవిరిగా మార్చగలదు. అగ్ని కన్నా వాయువు శక్తివంతము. వాయువు అగ్నిని అటు నిటు తరమగలదు-ఆర్పగలదు-అన్నిటికంటే ఆకాశము శక్తివంతమైనది. ప్రతి వస్తువు ఆకాశములో నుండును కాని ఏదియు ఆకాశము గ్రహింపనేరదు.

ఏ వ్యక్తి తన జీవితకాలంలో మరుక్షణంలో దాగి ఉన్న రహస్యాన్ని ఏమిటో తెలుసుకోలేడు. మృత్యువు ఎపుడు పైన బడుతుందో తెలియదు. క్షణ క్షణం మానవులు మరణం ఎదుర్కొన్నట్లే. అందుకే అనుక్షణం మంచిమనిషిగా జీవించాలి. సుఖం, కోరికి, మృత్యువుల స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. నిష్కల్మషమైన జీవితం గడపటమే ప్రస్తుత ప్రపంచములో నెలకొని ఉన్న ఉన్మాదాన్ని, ఆందోళనలను మార్చుతుంది. ప్రకృతిని, ప్రాణకోటిని ప్రేమించడం నేర్చుకోవాలి.

కదిలించనిదే కొరివి మండదు. దెబ్బ తగలనిదే బాధతెలియదు. సంక్షోభములేనిదే దైవమహిమలు తెలియదు. భ్రూమధ్యన జ్యోతి కలదు. సహస్రారమున వెలుగు కలదు. సర్వేంద్రియములు సర్వకాలములందు సర్వావస్థలయందు బాబాలోనే లగ్నముచేయ గలిగితే వారి క్షేమములు సర్వదా బాబానే చూసుకుంటారు. మానవులు చంచలత్వము విడనాడలేక స్వార్థముతో, ఇంద్రియలాలసతో పాపకార్యములు చేస్తున్నారు. ఐహికకేంద్రియ జ్ఞానదృష్టితో కేంద్రీకృతముచేసి దేహదారుఢ్యముతో నిష్టాయోగములతో ఆయుష్షు పెంపొందించగలరు. పంచేంద్రియములను అదుపుచేసుకుని ఆధ్యాత్మిక మార్గంలో ఏకాగ్రత అభ్యసించగలిగితే, సృష్టిలో ఉన్న గ్రహబలానుకూలతకు అర్హుడవుతాడు. మనస్సును పూర్తిగా దైవభక్తిమార్గంలో నిల్పటం అందరికి అవకాశం ఉన్నా, కొందరే ఆ మార్గంలో సాధన చేయగలరు. మానవ మనుగడలోని మాలిన్యాన్ని పోగొట్టబడాలంటే మనోవాక్కాయశుద్ధిగా దుష్కార్యములను పాపకృత్యములను విడనాడి సంస్కృతమంత్రోచ్చాటనలతో ఆత్మసాక్షాత్కారం పొందగలదు. అభ్యాసము-వైరాగ్యము అపురూపమైన మార్గాలు.

కలియుగ ప్రళయాలు

ప్రియమైన మానవజీవా!

కలియుగ ప్రళయాల గురించి ఆందోళన చెందుటలేదా! కారణం ప్రకృతిసహజం. జాతస్య మరణంధ్రువం-యిక కలియుగ ప్రళయాలేంచేస్తాయి. యీ విశాల విశ్వంలో ఎన్నోవేల సంవత్సరాల నుండి మానవకోటి పుట్టూనే ఉంది- మరణిస్తూనే ఉంది.

మానవుడు పుట్టుకను క్రమబద్ధం చేసుకోగలిగాడు. సంతానాన్ని మితంచేయగలిగాడు. రాబోయే సంతానాన్ని నిరోధించగలిగాడు. కాని, మరణాన్ని శోధించలేకపోయాడు. ఎందుకని? అది ఇంతవరకు ఏ మతంగాని, ఏ ప్రవక్తగాని, ఏ ఋషియోగికాని, ఏ శాస్త్రం గాని విశదీకరించలేకపోయింది. అంటే మానవ మేధస్సుకు అందని ప్రక్రియ 'మరణం'. ఎవరు ఎన్ని ప్రవచించినా, నేటివరకు మరణాన్ని పరిశోధించి వివరించగల్గిన మేధావి యింతవరకు యీ భూమండలం మీద అవతరించలేదు.

కాబట్టి మానవుడు ముఖ్యంగా తెలుసుకోవలసినది మరణానికి తరుణోపాయం లేదు. ప్రతి జీవి మరణించవలసినదే. మరియిప్పుడు యీ రాబోయే కలియుగ ప్రళయాల హడావిడి ఏమిటి. ఓ ప్రక్క ప్రపంచంలో ఎక్కువ మానవాళి విశ్వసించిన క్రైస్తవమతం, మరోప్రక్క హిందూమత ప్రచారకులు, వీరివెనుక ముస్లిం ప్రవక్తలు మరియు ఇతర ప్రవక్తలు పదే పదే ప్రచారం చేస్తున్నారు. కలియుగాంతమని, కల్కి అవతారమొస్తోందని-ధర్మం ఒక పాదంమీద నడుస్తుంది కాన, క్రీస్తు మళ్ళీ పుడ్తాడని, పాపాత్ములందరు శిక్షింపబడతారని. వీరి ప్రచారానికి తోడుగా- భవిష్యద్రష్ట ఫ్రెంచి డాక్టరు నోష్టర్ డామస్-శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రులు విరచించిన భవిష్యత్తుకూడా ప్రళయాలను సూచిస్తూంది. యిదిలా ఉండగా డా.వేదవ్యాస్ అనే జ్ఞాని ఎన్నో సంవత్సరాలుగా పరిశోధనలు చేసి వెలుగులోకి తెచ్చిందేమనగా 1999 సంవత్సరానికి మూడవ ప్రపంచయుద్ధం వస్తుందని, అణ్వాస్త్రాల మారణహోమం జరిగి మూడువంతుల మానవజాతి నశిస్తుందని, కలిపురుషుడు దుష్టులను శిక్షించి కృత(సత్య) యుగము ఆరంభమవుతుందని. యీ ప్రసహనం యిలా వుండగా-

కలి ప్రళయాలు ఎలావుంటాయన్న వివరణలో-అగ్నివర్షం, సముద్రాలుపొంగి భూమిజలప్రళయంగా మారటం, సముద్రంలోని జీవరాసి పూర్తిగా నశించటం, భూభ్రమణం స్థంభించి సూర్య చంద్రుల గమనం మారిపోవటం, ప్రకృతి వికృతిగా మారటం, ఆకాశంలో పెద్దతోకచుక్క కనబడి భూమిని ఢీ కొనడం, ఆసియాఖండంలో (Anti-christ) క్రీస్తువిరోధి వేయుమారణహోమాలు, కలి అవతారం దివినుండి తెల్లటిగుర్రంమీద భూమిపైకొచ్చి (Anti-christ) క్రీస్తువిరోధిని హతమార్చి శాంతిస్థాపనచేసి సత్యయుగం ఆరంభమవటం-

ఓ చదువరీ! యీ దారుణమారణహోమాలు ఎందుకు రాపోతున్నాయో కూడా వివరించారు కదా-హింస, దోపిడీ, స్త్రీసంగ్రహము, మత్తుకు దాసత్వము, స్వార్థము, ధనార్జన యీ విధంగా మానవజాతి కడుహీనదశకు చేరినందువల్ల-దేమునిఎడల నిర్లక్ష్యభావం చూపడంతో-క్షామాలు, భూకంపాలు, తుఫానులు, తెగుళ్ళు, వాతావరణ కలుషితం, తప్పుడు సిద్ధాంతములు, అబద్ధపు ప్రవక్తలు, మాంత్రిక విద్యలు, ప్రబలిపోయి ప్రళయాలకు సూచనగా నిలిచాయి.

కాని మానవులేమంటున్నారు-దేముడిని విశ్వసిస్తున్నాం అంటున్నారు. ఏ దేవుడ్ని? ధనదేవతనా, విజ్ఞానదేవతనా, భోగదేవతనా, లైంగికదేవతనా? మానవులు నిష్కల్మషంగా-నిస్వార్థంగా, చిత్తశుద్ధితో, భక్తి, ధ్యాన, జ్ఞాన మార్గాలలో దేవుని ఆరాధిస్తే యీ కలిప్రళయాలు సంభవించేవి కావు కదా! మరి యిప్పుడు ఏమిటి మార్గము?

ఓ జీవుడా! యింతవరకు చదివాక నీకేమనిపిస్తుంది? ఏది నిజం? సరే ప్రస్తుతానికి వద్దాం. అంటే మనం యిప్పుడు వున్న నిజ పరిస్థితిని విశ్లేషిద్దాం-ఎందుకంటే గతం గతః-భవిష్యత్తు భయానకమంటున్నారు-తత్వ, ఆర్థిక, శాస్త్రవేత్తలు-లోకంనాశనం కావలసిందేనా-ఆర్థిక యిబ్బందులు, ధాన్యపుకొరత, వాతావరణం కలుషితమగుట-దుర్మార్గము పెరుగుట-ఆయుధములు కొల్లలుగా తయారుచేయుట, చిన్న చిన్న దేశాల మధ్య నిరంతర యుద్దజ్వాల, అణుయుద్ధం ఏ ఘడియలో జరగబోతోందన్న భయం, సాంఘిక-రాజకీయ కలహాలు-ఓసారి వార్తాపత్రిక చూడండి-ప్రపంచంలో ఎక్కడ చూసినా అల్లకల్లోలములు-అశాంతి. రాజకీయనాయకులు కూడా ఈ సమస్యలను ఎదుర్కోలేకపోతున్నారు. యీ సూచనలన్నీ ఏమిటి? అంటే భవిష్యత్తులో రాబోయో ప్రళయాలు తప్పవిసరేగదా! వేరే మార్గం ఏంవుంది యీ పాప భూయిష్టమైన మానవమనగడను సరిదిద్దటానికి! ఎవరికివారే అన్నది మన ప్రస్తుత నినాదం. నిన్ను నీవు పూర్ణశక్తితో ప్రేమించుకో-అన్నీ సంపాదించు అనుభవించు-నీ పొరుగువాడిని నరకాన్ననుభవించనియి అనేదేగా యీ నాటి సిద్ధాంతం.

దేముదున్నాడో లేడో! మనకి తెలిసిన ఒక అతీత శక్తి యీ భూమి - భూమిమీద ప్రకృతిని శాసిస్తుంది. చరిత్ర మనకందించిన సత్యాలను అవలోకిస్తే ప్రాచీన పూర్వ కాలానికి యిప్పటికి గల తేడా స్పష్టంగా విదితమవుతుంది. మానవ జీవనం క్రమక్రమంగా ఎంత నికృష్టపు స్థితికి చేరిందో అదే ప్రమాణంలో మానవ జీవితం అంచెలంచెలుగా లయబద్ధం చేయబడాలి. అంటే ప్రస్తుత వికృత పరిస్థితుల ప్రభావం నుండి మానవులను మళ్ళించాలంటే క్రమేణా మానవ జీవన సరళిని మారుమార్గం పట్టించాలి. ఇది ఎవరివల్ల సాధ్యం అవుతుంది. దేశాలనేలే నేతలా - మతప్రవక్తలా - లేక మానవులే తమంత తాము మార్పు చెందటమా - ఏది కాదు. ఎందుకంటే వారెవ్వరికి ఆ అవకాశము లేదు. సువిశాలమయిన యీ భూగోళం ఏ ఒక్కరి ఆజ్ఞానుసారం పరిభ్రమించటం లేదు. కేవలం ప్రకృతి లయతోనే జీవనం సాగిస్తుంది. కాబట్టి సర్వాధికారాలు ఆ ప్రకృతికే ఉన్నాయి. అందువలన మానవులు చేయగలిగినది ఏమీలేదు. రానున్న కాలంలో ఏ పరిణామాలు సంభవించినా, ఎవ్వరూ భరించలేనంత కష్టసమయ మాసన్నమయినా, ఆహార కొరత ఏర్పడినా, సముద్రాలు విషపూరితమయినా, సూర్యుని ఎండ తీవ్రంగా ఉన్నా,

నక్షత్రాలు భూమిపై రాలినా, క్రీస్తు విరోధి కొంతకాలం మారణహోమం జరిపినా, నిస్సహాయంగా అన్నీ భరించవలసిందే. కారణం మానవ స్వయంకృతాపరాధం.

జూన్ 21 (2002వ సంవత్సరం) సప్తర్షిమండలం సమీపంగా ఓ భయంకర నక్షత్రం పుట్టి, రోజురోజుకూ పెరుగుతూపోయి చివరకు అది పట్టపగలే కనిపించేంత పెద్ద నక్షత్రంగా మారి, విశాలమైన తోకతో ఆకాశమంతటా కనబడుతుంది. యీ తోకచుక్క డిశంబరు-13 అర్ధరాత్రి అంతమవుతుంది. ఇదే అర్ధరాత్రి రోమన్ కాథలిక్ పీఠాధిపతి పోప్ వాటికన్ నగరాన్ని వదిలిపెట్టి పలాయనం చిత్తగించి యొనాకో దేశములో క్రాపెని దాటాక లియోన్‌లో దారుణంగా హత్యచేయబడతాడని ఆంగ్లవేత్త నోష్టర్ డామ్స్ కాలజ్ఞానం వ్రాశారు. ఈ సమయంలోనే మూడవ ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లుతుంది.

నదీనదములు పొంగుట - భూమి నిరంతర భూకంపములతో గడగడలాడుట - సూర్యచంద్రులు గతి తప్పి నడచుట - పట్టపగలు సూర్యుడు నల్లనై కనబడకుండా పోవుట - ఆకాశమున భయకంరమైన ధూమకేతువులు కనిపించుట. ఈ కలియుగ ప్రళయములకు సంభవించుటకు మొదట అడుగుగా ఒకటవ పాదములోనే ఉన్నారు. పదవ పాదము వచ్చుసరికి మానవులు అధోగతిపాలయి పలు సమస్యలపాలవుతారు. ప్రళయకాలమందు దుష్టభావం విపరీతంగా మారుతుంది. భూదేవి ఉగ్రరూపం దాల్చి అధికవృష్టి-అనావృష్టి ప్రబలిపోతాయి. అధిక ఉష్ణపాతంతో పాటు వాయువు కూడా తోడయి అల్లకల్లోలాలు సంభవిస్తాయి. మానవులు సాలెగూడువలె సంసార, మోహ, స్వార్థ బాంధవ్యములు విడనాడలేక, ఇంద్రియలాలసతో, ఇంగితజ్ఞానం నశించి ఆధ్యాత్మికంగా ఎంతో చేయవలసింది దుర్వినియోగం చేయడం వలన ఈ వైపరీత్యములు రానున్నవి. మానవాకృతిలో ఉన్న దైవాంశ సంభూతులు వాక్పటిమతో ఈ కాలజ్ఞానము, ధ్యానమార్గము బోధించగలరు. 1996లో ఉపద్రవములు మొదలయి మానవ మారణకాండ యుద్ధకాండ ప్రారంభమయి 1998కు ఉధృతమయి 1999 చివరకు మూడువంతుల జననష్టం జరుగుతుందని బైబిలు, బ్రహ్మంగారి కాలజ్ఞానం సూచించటమేకాక యిప్పటి లోకరీతి ప్రకృతి పరిణామాలు పెరిగే జనాభా విశ్లేషిస్తే ఈ పరిణామాలు తప్పక సంభవమనే నమ్మకం కలుగుతుంది. 1998 బహుధాన సంవత్సరం - పాపభూయిష్టమైన జీవితాలు గల పాపులందరూ క్రమేణా నశించిపోయి పుణ్యాత్ములు మాత్రమే ఈ భూమ్మీద మిగిలిపోతారు. ఉత్పాతాలు పుట్టాయి. 1996లో మూడవ ప్రపంచ యుద్ధానికి నాంది అని ప్రముఖ కాలజ్ఞానవేత్తల అభిప్రాయం.

మానవులు జ్ఞానజ్యోతిలోని కాంతిపుంజమును అందుకోలేక, పూజాక్రతువులు, ధ్యాన యజ్ఞములు, భక్తిమార్గము కొంతవరకయినా చేయలేకపోవడం వలన యీ

ప్రకృతిలో వైపరీత్యములు విడనాడకున్నవి. మానవులు తమ దుష్కార్యములతో, దుష్ట భావములతో దేహాభిమానముతో అంధకారంలో పాపం ప్రజ్వరింపజేయుచుండుటవల్ల, ఆదిపరాశక్తి, లోకమాత, జగజ్జననీ సర్వలోకశ్రేయస్సు కొరకై యీ ప్రకృతిని వికృతిగా మార్చడం జరుగుతుంది.

సర్వేభవంతు సుఖినః - సర్వేసంతు నిరామయాః
సర్వేభద్రాణి పశ్యంతు - మాకశ్చిత్ దుఃఖాభాగ్భవేత్

ఓం శాంతి శ్శాంతి శ్శాంతి

మానస సరోవర సందర్శనం - కైలాస పర్వత ప్రదక్షిణం

భారతీయ సంస్కృతిలో ఉత్తరాన ఉన్న కైలాసపర్వతం - మానస సరోవరం దేవతల నివాస స్థానమని భారతీయుల నమ్మకం. ఇతిహాసాలలో, పురాణాలలో పదేపదే హిమాలయాల ప్రస్థావన వుంది. దేవతలకు సంబంధించిన అనేక అంశాలు హిమాలయాల్లోనే జరిగాయని చెప్పబడింది. కైలాసశిఖరంలో శివుడు నివాసముంటాడని హిందువుల నమ్మకం. ఇంత విశ్వాసానికి మూలమైన కైలాస పర్వతం - మానస సరోవరాలు టిబెట్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాలకు భారతీయులు తీర్థయాత్రగా వెళ్తారు. ఈ యాత్ర ప్రతిసంవత్సరము జూన్-సెప్టెంబరు నెలలో వుంటుంది. ఫిబ్రవరి-మార్చి నెలలో భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ఈ యాత్రకు వైద్య పరీక్షచేసి తగిన ఆరోగ్యం వుందని వైద్యులు నిర్ధారించిన వారిపేర్లను లాటరీలో ఉంచుతారు. యాత్రకు 30 మంది చొప్పున మొత్తం పలు బ్యాచ్‌లకు పలు యాత్రలు నిర్వహిస్తారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా పాస్‌పోర్ట్ వుండి తీరాలి. మన దేశరాజధాని నుండి బయలుదేరే ఈ యాత్రకు 865 కి.మీ. ప్రయాణం చేయాలి. మానససరోవరం 4,550 మీటర్ల ఎత్తున, కైలాసశిఖరం 6,690 మీటర్ల ఎత్తున ఉన్నాయి. ఈ యాత్రకు మనిషికి రూ.20,000/- ఖర్చవుతుంది. రోడ్ ప్రయాణం అంతమయ్యే ప్రదేశం నుండి, తిరిగి అక్కడికి వెళ్ళి వచ్చేవరకు చార్జీ, శాఖాహారభోజనం, అల్పాహారం, టీ, వసతి, 25 కిలోల బరువు మోసేందుకు ఏర్పాటు, వెంట గైడ్ అన్ని ఈ యిరవై వేలరూపాయలలో సరిపోతుంది. యాత్రికులు తమతో పాటు తప్పనిసరిగా రెయిన్‌కోటు, చేతికర్ర, వర్షంలో సామాను తడవకుండేందుకు ప్లాస్టిక్ కవరు, నిద్రించేందుకు ప్రత్యేకమైన

స్లీపింగ్ బాగ్, సన్‌గ్లాసెస్, మంకీటోపి, ఉన్నిదుస్తులు, మంచినీళ్ళ సీసా, పర్వతాలు ఎక్కేందుకు పనికివచ్చే బూట్లు తెచ్చుకోవాలి.

ఢిల్లీ నుండి బయల్దేరి దివ్యమైన యాత్ర ముగించుకుని తిరిగి రాజధాని చేరుకోవడానికి 32 రోజులు పడుతుంది. ఈ సాహసయాత్రలో మనస్సు నిర్మలమై మానససరోవరంలా మారి, ఆలోచనలు సమున్నత కైలాసశిఖరంగా ఎదుగుతాయంటే అతిశయోక్తి కాదు.

యాత్రారంభం ఉదయం 5 గంటలకు ఢిల్లీ జనపథ్‌లోని చంద్రలోక్ బిల్డింగ్ దగ్గర కుమావన్ మండల్ వికాస్ నిగమ్ వారి కార్యాలయం నుండి బస్సు బయలుదేరుతుంది. 458 కిలోమీటర్లు ప్రయాణం తర్వాత కౌసాని పట్టణం చేరుతుంది. ఆ రాత్రి బస. రెండవరోజు రాత్రికి కాళినది ఒడ్డున గల ధార్‌చుల అనే అందమైన గ్రామం చేరుతుంది. మూడవరోజు నుండి కాలినడక మొదలవుతుంది. 'ధార్‌చుల' కి 30 కిలోమీటర్ల దూరంలో వున్న థానిదర్‌లో సామానును గాడిద మీదికి మార్చి నడక మొదలెట్టాలి. 2,200 మీటర్ల ఎత్తు వున్న పంగుకి నడిచివెళ్ళాలి. ఇదే ధౌలిగంగ, కాళీనదుల సంగమస్థలం. నాలుగవరోజు ప్రయాణంలో హిమకోల నదిని దాటి సోసా గ్రామం చేరతారు. సోసా నుండి తర్వాత మకాం నారాయణ్ ఆశ్రమం. అతి అరుదైన పుష్పాలు ఆశ్రమంలో కనబడతాయి. కొంత క్రిందికి దిగి, రాతికొండల మీదకు ఎక్కి, దట్టమైన అడవి గుండా ప్రయాణం చేసి సి.ఖోల నదిని దాటి 2440 మీటర్ల ఎత్తున గల గలగాడ్ గ్రామం చేరడంతో అయిదవరోజు యాత్ర ముగుస్తుంది. తెలతెలవారుతూనే నడక మొదలు. 4,444 మెట్లు దిగి కాళినది జన్మస్థానానికి చేర్తారు. తిరిగి బోలకనుమ పైకి ఎక్కాలి. మధ్యలో ఛాత్, నజంగ్ అనే జలపాతాలు చూడవచ్చు. కాళినది పాముమెలికలు తిరుగుతూ కనువిందు చేస్తుంది. తర్వాత మజిలీ 2740 మీటర్ల ఎత్తున గల బుధిగడ్. మొదటివారం యాత్ర యిక్కడ ముగుస్తుంది. ఎనిమిదవరోజు మధ్యాహ్నానికి గుంజి చేరతారు. చెట్టోధంగ పీఠభూమి, చియలేక్ కనుమగుండా ప్రయాణంలో అద్భుతమైన రంగులపూలు దర్శనమిస్తాయి.

10 కిలోమీటర్లు విస్తీర్ణం గల పీఠభూమిలో రకరకాల చెట్లుపూలు కళ్ళురెప్పలు పడనీయవు. కుట్టి అనే నదిని దాటగానే గుంజి చేరతారు. యిక్కడికి తూర్పుగా ఆపి నంప పర్వతశ్రేణులు కనిపిస్తాయి. కుట్టుఘాట్‌లో ఆదికైలాస్ వుండగా, లిపుఘాట్‌లో కైలాస్ పర్వతం, మానససరోవరం వున్నాయి. గుంజి తర్వాత మజిలీ కాలపానికి ప్రయాణిస్తుంటే, మంచు కప్పబడిన పర్వతశ్రేణులు దర్శనమిస్తాయి. కాలపాని నుండి నవిధంగ్ చేరి, లిప్రకనుమ గుండా పైకిచేరి, 4 కిలోమీటర్లు గుర్రాలమీద, 5 కిలోమీటర్లు బస్‌మీద ప్రయాణం చేసి తక్లకోట్ చేరేసరికి 11 రోజులు గడుస్తుంది. యిక్కడనే చైనా భూమి మీద అడుగుపెట్టడం జరుగుతుంది. చైనా భూభాగంలో

మానససరోవరంలో స్నానం చేసి, కైలాస పర్వత ప్రదక్షిణ చేసి తిరిగి భారః భూభాగానికి వచ్చేందుకు 11 రోజులు పడుతుంది. మానస సరోవర విస్తీర్ణం 90 చదరపు కిలోమీటర్లు లోతు 90 మీటర్లు, కైలాస పర్వత ప్రదక్షణ 58 కిలోమీటర్ల నడక. కైలాస పర్వతం కనబడగానే ఒళ్ళు పులకించిపోతుంది. అంత ఎత్తున మంచుతో కప్పబడి వున్న ఆ కైలాస పర్వతాన్ని చూస్తూనే భక్తి ప్రపత్తులకు లోనవుతారు. మానస సరోవరంలో ప్రశాంతంగా కదిలే నీటిలో పవిత్రత ప్రస్ఫుటమవుతుంది. కాలు పెడితే మలినమవుతాయేమోననేంత స్వచ్ఛత ఆ నీటిది. మానస సరోవరం అంచున నిలబడి కైలాస పర్వతాన్ని దర్శిస్తుంటే మనస్సు అలా ధ్యానంలోకి వెళ్ళిపోతుంది. ఆ ధ్యానంలో ఆధ్యాత్మికంగా శివుడు నివసిస్తున్న కైలాసగిరిని దర్శించుకున్నామన్న ఆత్మానందం అనుభవించినవారిది అదృష్టం - అలౌకికానందం. మరలి రాలేక రాలేక ఆ తీర్థస్థలానికి కడసారిగా నమస్కరించి యాత్రికులు తిరిగి ప్రయాణం మొదలు పెట్టి రాజధానికి 11 రోజులకు చేరుతారు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

దైవదూతలు

స్త్రీ పురుషులు భూమి మీద చరించే దైవ ప్రేరిత జీవరాసులు. వారికి విచక్షణా జ్ఞానం యివ్వబడింది. సృష్టి మొదలయినప్పటి నుండి భూమి, ఆకాశం, నీరు, గాలి, వాటి ప్రకృతి ధర్మాలు నిర్వర్తిస్తూనే వున్నాయి. మానవులకు జీవనావసరములు సర్వకాలముల యందు యివ్వబడుతూనేవున్నాయి. అయితే మానవునికి మేధాసం పత్తిని యిచ్చి, వాక్కు, స్పర్శ, దృష్టి, వినికిడి లాంటి శక్తులేకాక కాళ్ళు చేతులు, రాగద్వేషాలు కుడాయివ్వబడ్డాయి. యివన్ని మానవునిలో పొందుపరచినందువల్ల, అతని జీవనసరళిలో సంతోషంగా, విజయవంతంగా జీవించటానికి, తనకి కావలసిన వనరులు సమకూర్చుకొనటానికి ఉపయోగపడ్డాయి. ఉదాహరణకు పుట్టేప్రతి బిడ్డను చూడండి చూడటానికి కనులు, వినిటానికి చెవులు, గాలిపీల్చుకోటానికి ముక్కులు, పట్టుకోటానికి చేతులు, నడవటానికి కాళ్ళు, ఆలోచించటానికి మనస్సు యివ్వబడ్డాయి. అదే బిడ్డకు కావలసిన పాలు కూడా ఆ తల్లి శరీరానికి అనుగ్రహింపబడ్డాయి. కాబట్టి ప్రతి అవసరమును ముందుగనేయోచించి సృష్టింపబడ్డాయి. అలానే ప్రకృతి ధర్మాలు, ఋతుక్రములు, ఉష్ణోగ్రత, వర్షపాతము, పంటలు, ఫలములు, పుష్పములు-అన్నియు ఆయాకాలములలో అందజేయబడుతున్నాయి. మానవులు పుట్టిన దగ్గర నుండి పెరిగి పెద్ద వారయేవరకు వారికి కావలసిన మానసిక, శారీరక మరియు నీతి సూత్రాలు నిర్దేశింపబడి అనుసరించడానికి అవకాశం యివ్వబడింది.

ప్రపంచంలో ఎక్కడపరిశీలించినా యిదేపరిస్థితి అనాది కాలంనుండి నడుస్తుంది. ఎవరు యీ సృష్టినియిలా శాసించగలుగుతున్నారు? యింత క్రమ బద్ధంగా లయచేయటంలో అంతర్యమేమిటి?

మనకున్న గ్రంధాలు, అనుభవంగల పెద్దలు, ప్రవక్తలు, చేప్తున్నదేమంటే సృష్టికి మొదలు ఆడమ్-యీవ్ అని యిద్దరే స్త్రీ-పురుషులు భూమిపై సృష్టింపబడ్డారు.

వారిద్వారా సంతానోత్పత్తి జరిగి క్రమేణా విస్తరించింది. యీజీవన పరిణామంతోపాటు, పశువులు, పక్షులు, జంతువులు, కీటకాలు కూడా సృష్టింపబడి క్రమబద్ధీకరణచేయిబడ్డాయి. ఇవన్నీ ఎవరు ప్రతిపాదించి, సృష్టించి లయబద్ధం చేస్తూన్నారు? ఎందుకంటే మనగ్రంధాలు, పెద్దలు, ప్రవక్తలు చెప్పిన విధంగా యీసకలచరాచర సృష్టియింత వరకు ఎప్పుడు క్రమం తప్పినదువలేదు-కారణమేమంటే ఆక్రమాన్ని తప్పించటానికి ఆసృష్టించిన శక్తికే తప్పుమరెవ్వరికి ఆపాదించబడలేదు. యింత బ్రహ్మాండ బాండమును సృష్టించినదెవరు అంటే అతిసామాన్య మానవునికి కూడా స్పురణకు వచ్చేది భగవంతుడు. మరి ఆ భగవంతుడు ఈ సృష్టిని ఎందుకు మొదలు పెట్టాడు? మొదట ఆడమ్- యీవ్‌లతో ప్రారంభమయి, భూగోళమంతా విస్తరించి బిలియన్ల సంఖ్యలో ప్రాణకోటి పెరిగిపోయింది. దీనివల్ల ఆభగవంతునికి ఏమిటి లాభము?

మొదటి దిశగా మానవజీవనానికి నిర్దేశిపబడిన సూత్రాలను నిబంధనలను పరిశీలిద్దాం. పురాతన గ్రంధాలు-ప్రవక్తలు- జ్ఞానులు విశ్లేషించిన దేమంటే - భగవంతుడు ఉన్నాడు విశ్వసించు-నీతినియమాలతో జీవించు-మనశ్శాంతితో జీవనం గడిచిపోతుందిఅని. ఈ ప్రమాణకాలు ఆరంభదశలో అనుసరించబడినా, కాలక్రమేణా జనాబా పెరుగుదలతో పాటు- వివిధ భాషలు, విబిన్న ప్రవృత్తులు- ప్రజాజీవనాన్ని అదృక్పధం నుండి దారిమళ్ళించాయి. తద్వారా మానవమనుగడలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. స్వార్థము వృద్ధిచెంది మానవులను తప్పుమార్గంలోకి నడిపించాయి.

అప్పుడు భగవంతుడు ఏం చేశాడు? ఆడమ్-యీవ్‌లకయితే తెలియచేశాడు జీవన ప్రమాణాలు-వారు తరతరాల వారికి తెలిసేవిధంగా ప్రచారం జరిగింది. కాని అపారమైనమేధాసంపత్తి గల మానవులు ఆనీతి సూత్రాలను తిరస్కరించటం మొదలు పెట్టారు. అరాచకం పెరగటం మొదలయింది. ప్రేమ-ఆప్యాయత-సహృదయతలోపించాయి. అందువలననే భగవంతుడు తన దూతను మొదటి శతాబ్దంలో మానవ రూపంలో సృష్టింప చేశాడు - ఈ దూత సామాన్య మానవ జీవితంగడుపుతూనే ప్రపంచానికి దైవసందేశాలను ప్రవచించటం ప్రారంబించాడు. కాలగర్భంలో కొన్నివందల సంవత్సరాలు గడిచాయి. దైవదూత తన కాదేశింపబడిన

కార్యక్రమాన్ని ముగించుకుని నిష్క్రమించాడు. అపారమైన తెలివితేటలతో మానవులు మరింత పురోభివృద్ధి సాధించటం మొదలు పెట్టారు. కాని మరోవైపు నుండి కొంతమంది మానవులు అన్యాయాలు-అక్రమాలు చేస్తూమానవ జీవితాన్ని వక్రమార్గం లోకి మళ్ళించటం మొదలు పెట్టారు. ప్రపంచంలో నీతినియమాలు కుంటుబడ్డాయి. దైవదూత అందించిన న్యాయనిబంధనలను మార్పులు చేసుకుని కొందరు ఒకమత మనే ముసుగు కప్పి జీవనంసాగించడం మొదలుపెట్టారు. ఇది చూసిమరి కొందరు వారికనుకూలమయిన మరొకమతం అనుసరించటం మొదలుపెట్టారు. ఈవిధంగా నిబంధనలను అతిక్రమించి మానవులు వారి అనుకూలతకొరకు యుద్ధములను కూడా ప్రారంభించారు. దీనితో మరణహోమాలు మొదలయ్యాయి.

భూమి మీద ముఖ్యముగా గమనించదగిన విశేషం ఏమంటే భారత దేశంలో హిందూమతము వేదప్రామాణికముగా క్రమేణా విగ్రహారాధన అత్యంత వేగంగా ఆకర్షణలోకి రాగలిగింది. మానవులు కష్టములనెదుర్కొనలేక దైవంపేరుతో విగ్రహారాధనల కొరకు వివిధ రకముల రూపాలలో దైవాన్ని రూపుదిద్ది, దేవాలయాలు నిర్మించి, పూజలు, బక్తి కార్యక్రమాలు ప్రారంభించారు.

భారతదేశంలో ఈ పరిస్థితి నెలకొని వుండగా, గౌతమబుద్ధుడు వెలుగులోకి వచ్చాడు. భగవంతుని ప్రవక్తనని ప్రచారం చేయకుండా, అహింస, ప్రేమ-ధర్మసంరక్షణ ఉపదేశించి ఆకాలంలో అపారమైన జనాకర్షణ పొందగలిగాడు. ఎన్నోదేశాలలో బౌద్ధఆరామములు నెలకొల్పి మానవ సేవకు అంకితమయ్యాడు. కావి, ఆయన పరమపదించిన తర్వాత అతి శీఘ్రకాలంలోనే ఆయన అహింసావాదము-ధర్మరక్షణమరుగున పడ్డాయి. ఈ సమయంలోనే ఏసుక్రీస్తు మొదటి శతాబ్దంలో కన్య అయిన మేరీకి జన్మించి అచిరకాలంలోనే దైవదూతగా గుర్తింపబడ్డాడు. మానవుల కష్టాలకు కారణం వారిలోని ప్రేమరాహిత్యలోపమేనని ఎలుగెత్తిచాటాడు. తానుదేవుని కుమారుడని నిరూపించి మానవులకు పది నిబంధనలను అందజేసి ప్రపంచ వ్యాప్తంగా శాంతి దూతగా గుర్తింప బడ్డాడు. చివరిగా శిలువ వేయించుకుని మానవులకు కను విప్పుకలుగ చేశాడు. కాని ఆయన ప్రవచించిన జీవనప్రమాణాలను తారుమారు చేసి ఆయన వద్ద శిష్యరికంచేసిన మానవులు ఆయున పేరుమీదుగా ఆనిబంధనలను తమకణుగుణంగా మార్చివేసి, ప్రచారంచేసి ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు మతాన్ని అభివృద్ధి చేశారు.

ఎన్నోదేశాలలో ఈ క్రీస్తమతం బహుళప్రచారంలోకి వచ్చి భారతదేశంలో కూడా ప్రవేశించింది. అయితే వారు కూడా ఒక సిద్ధాంతం పైనిలబడక, శాఖోపశాఖలుగా విడిపోయి ఆ దివ్య ప్రవక్త ప్రచారాన్నిగూడా వక్రమార్గంలోకి మళ్ళించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో చర్చిలునిర్మింపబడి క్రీస్తు ఆరాధన శిలువరూపంలో ప్రచారంలోకి

వచ్చింది.

ఇది యిలా ప్రచారం మొదటి శతాబ్దం నుండి 6వ శతాబ్దం వరకు జరుగుతుండగా, మహ్మదు అను ప్రవక్త అరేబియా దేశంలో జన్మించి పెద్దవాడయి, యిస్లాం అను నిబంధనను ప్రపంచానికి విశదీకరించాడు. ఆ కాలంలో భూగోళంమీదున్న మానవులలో అరేబియాదేశంలో జీవన ప్రమాణం చాలా క్రమబద్ధంగా వుండేది. నీతినియమాలతో, నిస్వార్థంతో, త్యాగభావంతో నివసిస్తూండేవారు. క్రీస్తు మతం వారిని ఆకర్షింపలేకపోయింది. అయితే ఎల్లకాలం మానవ జీవితంలో ఒకే విధమైన యాంత్రిక జీవనం కూడా అనర్ధదాయకమే అందువలననే అరబ్బీయుల క్రమశిక్షణా జీవనసరళిని మరింత క్రమబద్ధంచేసి ప్రపంచానికి శాంతి-ధర్మమార్గాన్ని సూచించ వచ్చనే ప్రామాణికంగా మహమ్మదు అనే ప్రవక్త జన్మించడం జరిగింది.

ఎంతో కష్టపడి అతినిరుపేదజీవనాన్ని గడుపుదూ మహమ్మదు ప్రపంచ ప్రక్షాళనకు పూనుకున్నాడు. అతని మార్గంలో అరబ్బీయులతోనే ఎన్నో అవాంతరాలు-ఒడుదుడుకులు అతని ప్రచారాన్ని ఆపటానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అతనికి ఎన్నోప్రలోభాలు చూపబడ్డాయి. ఆకాలంలో మానవులజీవనం మరింత దిగజారింది. అవినీతి, విగ్రహారాధన, అక్రమధనార్జన, క్రమశిక్షణ లోపం మరింత పుంజుకుంటు న్నాయి. యివన్నీ ఒక చీకటి రాజ్యం ప్రపంచమంతటా ఆవరించి ఉన్నాయి. మహమ్మదు భగవంతుని దూతగా ఈ జీవన వ్యవస్థను మార్చటానికి కంకణం కట్టుకున్నాడు.

దైవబలంతో మహమ్మదు స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ పగలురేయనక కొండ లలో తిరుగుతూ భగవధ్యానం చేస్తూ ఈ దారుణమారణ చీకటి జీవనాన్ని పారద్రోలే కాంతి కిరణం కోసం తపస్సు చేశాడు. అతని తపస్సు ఫలించి మార్గాన్వేషణ పూర్తియింది ఎంతోకాలంగా తపస్సు ధ్యానంలో ఉన్న గుహలోంచి వెలుగులోకి వచ్చాడు. ప్రవచనం ప్రారంబించాడు.

ఈ ప్రపంచంయావత్తు ఒకే భగవంతుని ఆధిపత్యంతో నడుస్తుంది. ఆయన వక్కడే సృష్టి, స్థితి, లయలకుకారకుడు. ఆయన ముందు తలవంచండి. ఆయన నిర్దేశించిన నిబంధనలను నిర్ద్వంద్యముగా పాటించండి. దేవుని దృష్టిలో యుద్ధములు, హత్యలు, అక్రమములు, అన్యాయము, కపటత్వము, దోపిడీలు, మానభంగములు-అన్నియు కడు నీచ నికృష్టకృత్యములు. వాటిని దేముడు సహించడు. మానవులకు న్యాయసమ్మతముగా కావలసినవన్నియు ప్రకృతి అందిస్తూనేవుంది. తప్పుమార్గాన్నెన్నుకుని, దోషపూరితమయిన ప్రకృతారాధన, మతారాధనలు చేస్తూ మోసపోకండి. మానవజీవన విధానాలన్ని దేమునికి తెరచిన పుస్తకములాంటివే. మానవుల భవిష్యత్తు-మరియు వడవడికపైనే ఆధారపడి ఉన్నది. కపటప్రార్ధనలు, కల్లబొల్లి భక్తిఆరాధన,

విగ్రహారాధన మానవులదుష్ట కార్యాలను దాయలేవు - మన్నింపు పొందలేవు. కావున మానవులంతా పాశ్చాత్తప్తులయి భగవంతుని యందు విశ్వాసముంచి సన్మార్గములో జీవించటం ప్రారంబించండి అని ప్రవచించాడు.

6వ శతాబ్దంలో మహమ్మదు ఈ సత్యం దేశానికి ఎలుగెత్తి చాటినప్పుడు యీరోజులలోలా రేడియోలు, టివిలు, టెలిఫోనులు, ముద్రణయంత్రాలు లేవు ఈ దివ్యసందేశాన్ని ప్రపంచమంతటా చాటి చెప్పి మానవులను సన్మార్గానికి మళ్ళించ టానికి. పైగా ఈ సందేశానికి వ్యతిరేకులు అయిన అరబ్బీయులు మహమ్మదును అతిక్రూరంగా హింసించి, శిక్షించి, రాళ్ళతో కొట్టి తరిమి వేశారు. ఈ విధంగా పదమూడు సంవత్సరాలు ఆదైవదూత నిర్దాక్షిణ్యంగా శిక్షలనుభవించినా మోక్షం కలుగలేదు. అరేబియాదేశమంతా అతనిని మరొక 8 సంవత్సరాలు తరిమి తరిమి శిక్షించింది ఎందుకు మహమ్మదు ఇన్ని శిక్షలకు గురయ్యాడు? నిర్మలమైన - నిజమైన భగవంతు డొక్కడివే విశ్వసించి, పూజిస్తూసత్యమార్గంలో జీవించమని ప్రవచించటం అతను చేసిన నేరం.

అన్ని సంవత్సరాల హింసాకాండ తదుపరి ఆ మహాత్ముడు దైవానుగ్రహంతో తన దైవసందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసి దైవబలాన్ని నిరూపించాడు. ఎప్పుడ యితే గుహలో దైవానుగ్రహబలం ఆవరించిందో అప్పటినుండి తిరుగులేని ప్రవక్తగా రాణించాడు. మహమ్మదు ఉచ్చరిస్తూన్న దైవసందేశాన్ని మరెవ్వరూ ఉచ్చరింపలేకపో యారు. అరబ్బుదేశంలోని కవులు, మేధావులు, ప్రవక్తలు మహమ్మదు ప్రవచనధాటికి సరితూగలేకపోయారు. 9 సంవత్సరములనిర్విరామ కృషితో మహమ్మదు అరబ్బుల హృదయాలను గెలుచుకుని అందరికి ఒక గొప్పనాయకుడిలా నిల్చి, ధర్మసూత్రాలను, న్యాయనిబంధనలను, సామాజిక ఆర్థిక ప్రమాణాలను అమలుపరిచాడు. ఎంతోమంది మేధావులున్న ఈ భూగోళంపై అచంచలమైన దైవశక్తిని నిర్దేశించి, నిరూపించి దేశదేశాలలో అత్యున్నతస్థానాన్ని అలంకరించాడు. మహమ్మదు జీవితములో ఎన్నడు రాజకీయమార్గాన్ని సూచించలేదు, అనుసరించలేదు. అందరికి ఒకేన్యాయం, ఒకే మతం, ఒకేనాగరికత, ఒకటే ప్రభుత్వం అని నొక్కివక్కాణించాడు. అరబ్బీయులందరిని ఒక్కత్రాటిపై నిల్పాడు.

మహమ్మదు యింత విప్లవాన్ని సాధించాడంటే కేవలం ఆత్మబలంతో న్యాయ రక్షణ కొరకు పోరాడుతూ, నిస్వార్థంగా, చాపపై నిద్రిస్తూ, చివిగిన దుస్తులు ధరిస్తూ అతిసాత్విక ఆహారం తీసుకుంటూ, ఒక్కొక్కసారి అదీలేక నిరాహారంగా జీవిస్తూ, ఒంటరిగా అనేకరాత్రులు నిలబడి దైవప్రార్థన చేస్తూ, అన్నిసంవత్సరాలు అన్నిహింసలను భరిస్తూ, ఏ విధమైన ప్రతిఫలము ఆశించకుండా, అంతిమవిజయం సాధించి దైవవిశ్వాసాన్ని మానవాళికి స్పష్టంగా కనువిప్పు కలిగేలా చేశాడు.

మహమ్మదు ప్రవచించిన దైవాజ్ఞలు సందేశాలు 1400 సంవత్సరముల తర్వాత నేటికి యధాతథంగా 'దివ్యకురాన్'గా ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయబడ్డాయి. వీటిని ఎవ్వరూ కలుషితం చేయలేదు. మరుగుపర్చలేదు. ఎందుకంటే మహమ్మదు ఈ దైవవాక్యాలను తనవిగా చెప్పకోలేదు. భగవంతుడి ఆజ్ఞగా ప్రవచింపబడినవి కనుక మిగతా మతాలలో వలే 'దివ్యఖురాన్'కు మార్పులు, చేర్పులు జరుగలేదు.

ఇక్కడ ముఖ్య విశేషమేమంటే మొదటగా ప్రవచింపబడిన బౌద్ధమత గ్రంధాలు, క్రీస్తుమత గ్రంధాలు, మరే యితరమత గ్రంథాలు గాని ఆ ప్రవక్తలు ఏమి ప్రవచించారో ఆ రూపంలో లేవు. కాని మహమ్మదు అందించిన 'దివ్యఖురాన్' 6వ శతాబ్దం నుండి నేటికి అలానే వుండటం దేవీకం. అంతేకాక మహమ్మదు ప్రవచించిన విధంగా ఆయనే ఈ ప్రపంచానికి ఆఖరి దైవదూతగాను, రాబోవు కాలంలో మరే దైవదూత అవసరం కూడా రాదనియు చెప్పడం జరిగింది.

భగవంతుని ఆధ్యాత్మిక తత్వాన్ని పూర్తిగా పొందుపరచి చెప్పటం జరిగింది. కనుక మరల మానవుల శ్రేయస్సు కొరకు మరొక ప్రవక్త అవసరం లేదని చెప్పడం సబబే.

ఈ సందర్భంలో భారతదేశంలోని ఆధ్యాత్మిక పరిణామాలను ఒకసారి మననం చేసుకోవాలి. భారతదేశంలో మూడు మతాలు - యిస్లాం, క్రిస్టియానిటి, హిందూ మతము ఆదరించబడుతూనే వున్నాయి. హిందూమతపర్వంగా ఎందరో జ్ఞానులు జన్మించారు. వారి కాలానుసారంగా ప్రచారాలను చేశారు. వరుసక్రమంలో శ్రీ శంకరాచార్యులు, శ్రీ రామానుజాచార్యులు, శ్రీరామకృష్ణ పరమహంస, శ్రీ అరబిందో, శ్రీ వివేకానంద, శ్రీ జిడ్డు కృష్ణమూర్తి, శ్రీ షిరిడిసాయిబాబా వీరందరిలో శ్రీ షిరిడిసాయిబాబా భక్తి, విశ్వాసం మార్గంలో బహుళప్రచారం పొంది యావత్ బారతదేశంలో గణనీయంగా గుర్తింపులోకి రావడమే కాకుండా, కుగ్రామాలలో సైతం శ్రీ సాయిబాబా మందిరాలు నిర్మించి ఆరాధింపబడుతున్నారు.

ఈ దశలోనే నేడు బారతదేశంలో శ్రీ సత్యసాయిబాబా, శ్రీ చినజీయర్ స్వామి, శ్రీ గణపతి సచ్చిదానందస్వామి శ్రీ సుందరచైతన్యానంద తమ జ్ఞానసంపదను భక్తులకు ప్రచారం చేస్తున్నారు. వీరందరికి ముఖ్య ప్రామాణికం భగవద్గీత. తమతమ ఆత్మసంస్కారానుసారము తమను ఆశ్రయించిన భక్తులకు జ్ఞానబోధలు చేస్తున్నారు.

యీ మార్గంలోనే హిందూమతస్థులకు భారతదేశంలో అత్యంత పుణ్యస్థలము తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయము అత్యంత పవిత్రపుణ్యతీర్థముగా విల సిల్లుతున్నది. కోట్లకొలది భక్తులు ఈ పుణ్యక్షేత్రాన్ని నిర్విరామంగా సంవత్సరాల తరబడి కొలుస్తూనేవున్నారు. ఈ పుణ్యస్థలవిశేషం భారతదేశంలో మరెక్కడా కానరాదు. కారణం ఏమిటి?

మానవుడు ప్రత్యక్షంగా చూస్తున్నాడు, పుట్టుక, చావులు, సూర్యచంద్రుల గ్రహ గమనాలు, నక్షత్రాల చలనాలు, ప్రకృతి వైపరీత్యాలు, సముద్రకల్లోలాలు - వీటన్నింటి శక్తిముందు మానవజీవితమెంత - క్షణభంగురం - ఏకారణంగానయినాముగియవచ్చు - ఈ అభిప్రాయమే మానవుడి బలహీనతకు కారణం. ఈ బలహీనతకు తోడుగా మానవుడు నిత్యం చూస్తాండేది. ఓ పెద్ద ఏనుగ చిన్నకీటకంలా చనిపోవటం, నదులు ఎండిపోవటం, పర్వతాలు ప్రేలిపోవటం, నీరులేక భూమి ఎండిపోయి పంటలు పండకపోవటం, వేలాది మానవులు శారీరక బాధలతో కృశించడం - యివన్నీ తోడయి మానవుడి మేధస్సును ప్రభావితం చేసి - చెట్లను, జంతువులను, నదులను, పర్వతాలను, గాలిని, వర్షాన్ని, దైవత్వప్రేరణగల మానవులను పూజిస్తున్నాడు.

ఈ బలహీనతలోనే, తనకున్న కొంచెం జ్ఞానంతో యీ ప్రకృతిని శాసిస్తున్నవి యివి కావేమోనని సందేహించి, వీటికంటే అతీతమయిన శక్తి ఉందని ఊహించి, ఆ ప్రకారంగానే విగ్రహాలను - గుర్తులను మలచుకొని ఆరాధిస్తున్నాడు. కాని అదే మానవులలో జ్ఞానం పెరిగినకొద్దీ, ఈ విశ్వంలో జరిగే కార్యక్రమాలు - ఆకాశంలో నిరంతరం క్రమానుసారంగా కదిలే సూర్య, చంద్ర, నక్షత్రాలు, గాలి, వర్షం యివన్నీ ఎవరి ఆజ్ఞతో ఎవరి ఆధీనంలో పనిచేస్తున్నాయి అని ఘర్షణపడి, చివరికి ఏ నిర్ణయానికి రాలేకపోవటం మరల కొన్ని యాదృచ్ఛిక సంఘటనలు ప్రకృతిలో జరిగి, వాటి క్రమబద్ధీకరణకు విస్తుపోయి అన్నింటికంటే అతీతమయినశక్తి వీటన్నింటి వెనుక ఉన్నదని నిర్ధారణకు వస్తున్నాడు. అలాకాకుండా వేర్వేరు దైవగణాలున్నాయని నమ్మితే - మరి అవి అన్ని కలిపి యింత విశ్వాన్ని, ప్రకృతిని ఎలానడపగలుగుతాయన్నది సందేహమే కదా! ఎంత తార్కికంగా ఆలోచించినా అంచనాకు అందని తత్వం - ఎందుకంటే వేర్వేరు దైవబలాలు ఒకే దేముని ఆధీనంలో ఉండి ఈ కార్యక్రమాలు నిర్వహణ చేస్తున్నాయేమో! తీవ్రంగా విశ్లేషించి, లోతుగా పరిశీలిస్తే ఈ చిల్లర దేముళ్ళఉనికి విశ్వశించటానికి సరియైన తార్కాణాలు కనబడటంలేదు.

యింకా లోతుగా ఆలోచిస్తే, కొందరు దేమునికి రూపం ఉందని, ఏదో ఒకప్రదేశంలో ఉంటాడని, అప్పుడప్పుడూ మానవరూపంలో భూమిపైకి వచ్చి యిక్కడి కార్యక్రమాలను క్రమబద్దీకరణచేసి, మరల తన ప్రదేశానికి వెళ్ళి విశ్రాంతి తీసు కుంటున్నాడని ప్రచారం చేస్తారు. అలానే ఆ దేముని ప్రార్థించడానికి ఎవరినైనా సాధువును గాని లేక ఒక ఆత్మను కాని ప్రేరేపించగలగాలని విశ్వసిస్తారు.

ఒక అవగాహన ఏమంటే ఈ భూగోళమంతా ఏమిటి? ఎప్పుడు సృష్టింపబడింది? ఎంతకాలం జీవరాశి ఉంటుంది? ఎన్నో బిలియన్ల జీవరాశులు కనబడుతున్నాయి ఈ భూగోళంపై - యింకా వస్తూనే ఉన్నాయి. ఆలోచించగలిగే మనస్సుకు యిదంతా ఒకపెద్ద జటిల సమస్య - గందరగోళం. తనకున్న జ్ఞాననేత్ర పరిధిలో మానవుడు ఈ

పరిస్థితిని అవగాహన చేసుకోలేదు. అలా అని యిదంతా అసత్యమని ఒప్పుకోలేదు. ఈ భూగోళం - జీవరాసులు ఏదో ఒక ఆస్థికత్వంలోంచి వచ్చినవి కావు. అర్ధంపర్ధంలేని ప్రకృతి వైపరీత్యాలు కావు. అంటే వీటన్నిటి వెనుక మూలకారణం ఉంది. అదే మనం భగవంతుడు అనుకుంటున్నాం.

ఆత్మూరి సర్వేశ్వరరావు
సాయిరాం థియేటర్
హోటల్ షిరిడి
విజయవాడ.

ఓం శ్రీ షిరిడిసాయిరాం
ఓం నమో శ్రీ నాగేంద్ర
ఓం నమో శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామియేనమః

మాట్లాడే దేవుడు

లింగంశెట్టి రాధాకృష్ణమూర్తి
అధ్యక్షులు
అమరనాగలింగేశ్వర సేవాసమితి.

దివ్యాత్మ స్వరూపులారా –

పరిత్రాణాయ సాధూనాం - వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే ||

ఈ కలియుగమందు మానవులు స్వార్థపూరిత జీవనాధోరణిలో బహుకష్టతర జీవితం గడుపుతూ దైవానికి అయిష్టులయిపోతూన్న పరిస్థితులలో కారణజన్మురాలు, దైవాంశ సంభూతురాలు, తపోధనురాలయిన శ్రీ చిన్నిస్వామి ఈ పవిత్ర పుణ్యావల్మీక క్షేత్రంలో అశేష భక్తకోటిని రప్పించుకుని ప్రతి ఆదివారం దైవానుగ్రహాన్ని కరుణించటం భక్తుల పుణ్యఫలం. ఏ విధమైన భయాందోళనలతో, మానసిక రుగ్మతలతో ఈ క్షేత్రానికి భక్తులు వచ్చెదరో వారినందరిని, ఏ రుసుమూ అనుమతించక, ప్రతిఒక్కరితోను మాట్లాడుచూ వారి భూత, వర్తమాన, భవిష్యత్తులను విధాత అనుగ్రహించిన నగ్న సత్యాలను వివరించి, సమస్యలకు నివారణావిధానము తెలియచేయుట, పూజాక్రతువు నిర్వహించుట భక్తకోటి జన్మ సుకృతమవుతుందంటే - దేవుడే మానవరూపంలో భక్తులతో మాట్లాడుచున్నాడు. బీద, ధనిక భేదము లేక, నిరంతరము క్షేత్రానికి వచ్చిన భక్తుల క్షేమ, సేవాకార్యక్రమములకు అంకితమయిపోయి ప్రత్యక్షంగా మాట్లాడి, అభయమిచ్చి, భయ, బలహీనతలను పోగొట్టి, మానసికంగా వారిని ఆధ్యాత్మిక స్థితిలోకి తీసుకెళ్ళ గలగడం ఈ భూమండలం పై మరెక్కడ కానరాదని సగర్వంగా చెప్పవచ్చు.

శ్రీ చిన్నిస్వామి ఔన్నత్య స్థితిని పొందిన అవధూత స్థితిలో వాంఛలు, కోరికలతో వచ్చు భక్తకోటిని 'న భూతో న భవిష్యత్' చందాన భక్తులకు ఆధ్యాత్మికానందము కలుగచేయుట గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ఉదహరించిన భవిష్యద్వాణి "సంభవామి యుగేయుగే" అను ఆర్యోక్తి ప్రత్యక్ష నిదర్శనమే కదా.

మాట్లాడే దైవశక్తి శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి. ఈ పుణ్యావల్మీక క్షేత్రాన్ని తమ నివాసముగా ఏర్పరచుకొని అనేక మహిమలను, సృష్టి రహస్యములను ఛేదించి మానవాళికి దివ్య దైవ ఆధ్యాత్మిక మార్గమును చూపుతూ భక్తకోటిని ప్రమాదముల నుండి రక్షించువారలై, వారి క్షేమ, ధైర్య, అభయ, ఆరోగ్యమునకై ఆశీర్వదించి అనుగ్రహించుట –

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామియే కలియుగ ప్రత్యక్ష మాట్లాడే దైవము.

ఓం నమో శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామియేనమః

శ్రీ చిన్నిస్వామిని గురించి-

శ్రీ మల్లంపాటి శ్రీరాం
డిప్యూటి తహశీల్దారు
గుంటూరు.

శ్రీ చిన్నిస్వామివారు అత్యంత మంగళాకృతులై పవిత్రవల్మీకముపై ఆశీనులై అనర్గళమైన వేదమంత్రోచ్ఛరణలు చేస్తూ, కర్పూరజ్యోతుల అలంకరణ, శ్రవణ నేత్రానందాలయితే, వీక్షించు భక్తులకు ప్రత్యక్షదైవదర్శనమనుటలో అతిశయోక్తి లేదు.

శ్రీ చిన్నిస్వామి వర్చస్సుకాంచిన మానవజన్మ పునీతమయి ఆత్మానందాన్ని పొందటం ముదావహం.

సమస్త జీవరాసులందు పరిపూర్ణముగా నిండియున్న పరబ్రహ్మస్వరూపము శ్రీ చిన్నిస్వామి.

అఖండ జ్ఞాన స్వరూపిణియై, కంటికి తెలియనిది, అతిసూక్ష్మమైనది, మనోవాక్కులకందనిది, జ్ఞానాకారమైనది, వర్ణింపనలవి కాని పరబ్రహ్మము ఆవహించి సాక్షాత్తు విశ్వరూపసందర్శనముగా శ్రీ చిన్నిస్వామి వల్మీకముపై దర్శనమివ్వటం సత్సంగ భక్తుల పుణ్యఫలం.

నేను శ్రీ చిన్నిస్వామివారి అనుగ్రహపాత్రుడనయి, మానవ రుగ్మతలన్నింటిని అధిగమించి శ్రీ చిన్నిస్వామివారి కరుణానుగ్రహాలతో అమృతప్రాయమైన తీర్థానుగ్రహంతో, ఈ చిన్నిజీవితం పునీతమయిపోయి, అంతటి దైవానుగ్రహం పొందగలిగినందుకు ఎంతో ఆనందముతో నా మనఃపూర్వక అశ్రానందాలను శ్రీ చిన్నిస్వామివారి దివ్యపాదపద్మములకు సమర్పించుకుని ధన్యుడనయ్యాను. ఆపదలో ఆదుకునే కలియుగదైవంగా శ్రీ చిన్నిస్వామివారు ఈ దివ్యమానవ కళ్యాణసేవలో మరింత భక్తకోటికి వారి కరుణాకటాక్షములను ప్రసరింపచేయగోర్తూ –

మనఃపూర్వక నమస్సుమాంజులలతో

శ్రీరాం

— ఓం సాయిరాం —

శ్రీ అమరనాగలింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న స్వామీజీ



స్వామీజీ పాదస్పర్శకోసం బారులుతీరి పరుండిన మహిళా భక్తజనులు



శ్రీ అయ్యప్పస్వామి సేవలో చిన్నిస్వామి

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామికి నిరంతర సేవలోనున్న సేవకులు



పుట్టపై పూజలు నిర్వహిస్తున్న స్వామీజీ

వార్షికోత్సవాల సందర్భంగా ఆలయంలో "హోమం" నిర్వహిస్తున్న స్వామీజీ

ప్రశ్నామందిరంలో కొలువుదీరిన స్వామీజీ

హోమంలో పాల్గొన్న హైద్రాబాదుకు చెందిన యం.సురేంద్ర దంపతులు, తదితరులు

సంతానదేవత - శ్రీ నాగేంద్రస్వామి

దేవిశెట్టి మల్లిఖార్జునరావు
రెవిన్యూ డిపార్టుమెంటు
గుంటూరు.

నేను రెవిన్యూ డిపార్టుమెంటునందు చిరుద్యోగిని. నాకు 1987 వ సంవత్సరమందు వివాహము జరిగినది. నాకు 5 సంవత్సరముల వరకూ సంతానము కల్గుకపోవుటచేత 1991వ సంవత్సరమునందు సెప్టెంబరు మాసమున ఒక ఆది వారము రోజున గుంటూరుజిల్లా, తెనాలిమండలము, ఎరుకలపూడి నందలి శ్రీ చిన్నిస్వామివారిని దర్శించగా, నాగదోష కారణంగా సంతానపు యిబ్బందులు కల్గి నవనియూ దరిమిలా మూడు వారములు వరుసగా శ్రీ అమరనాగలింగేశ్వర స్వామివారిని దర్శించిన ఎడల సకలదోషములు తొలగి సంతానము కల్గునని స్వామీజీ ఆశీర్వదించినారు. అంతట నా భార్య యగు రాధిక 1992 సంవత్సరము డిసెంబరు 25 వ తారీఖున శుక్రవారమునాడు బంగారుఛాయ గల ఆడశిశువును ప్రసవించినది. నాకుమార్తెకు "నాగశ్రీ" గా శ్రీ స్వామీజీయే నామకరణము చేసియున్నారు. శ్రీ చిన్నిస్వామివారి దర్శనమునకు పూర్వము నాకు స్వప్నములో నాగుపాములు పెనవేసికొన్నట్లుగానూ, రక్తము భయంకరముగా కనబడుచుండె డివి. కాని శ్రీ చిన్నిస్వామివారి దర్శనానంతరము అట్టి దృశ్యములు ఏనాడూ స్వప్నములో కన్పించియుండలేదు. అప్పటినుండి నాకు ఎరుకలపూడినందలి శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి (శ్రీ చిన్నిస్వామి) పై పూర్తివిశ్వాసము కల్గి స్వామివారిని ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో పూజించుచున్నాను. దేవస్థానపు కార్యక్రమములలో ఒక భక్తునిగా భాగస్వాముడినై, శ్రీ చిన్నిస్వామివారి ఆశీస్సులతో "అన్నదానము" అన్ని దానములకంటే గొప్పదని స్వామీజీ ప్రవచించినందున, దేవాలయము నందు ప్రతిఏటా నిర్వహించు ఉత్సవములకు హాజరగు భక్తకోటికి "అన్నదానము" కార్యక్రమమును నాతోటి భక్తుల సహాయముతో నిర్విఘ్నముగా నిర్వహించుచున్నాను. నా ఉద్యోగ సంసారాది వ్యవహారాలలో కలుగు కష్టసుఖములన్నింటిని, శ్రీ చిన్నిస్వామివారికి అంకితము చేయుచూ, వారి అనుగ్రహముతో నేను తలంచు మంచి పనులకు సత్ఫలితములను పొందుచున్నాను.

అందువలన భక్తజనులెల్లరూ, చిత్తశుద్ధితో, ఏకాగ్రతతో లోకకళ్యాణార్థం వెలసిన శ్రీ స్వామివారిని సేవించిన ఎడల, పలువిధములుగా మరుగున పడిన మన ఆత్మజ్యోతిని ప్రజ్వలింపజేసి, మోక్షసాధనకు కృషిచేయగలరనియూ, ఆ శక్తిని భక్తకోటికి భగవంతుడు చేకూర్చుగాక అని ప్రార్థించుచున్నాను.

ఓం నమో శ్రీ నాగేంద్రాయనమః

శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి వారి ఆశీస్సులతో

శ్రీ అమరనాగలింగేశ్వర స్వామివారి దేవస్థానం దినదినాభివృద్ధి

ఒక సమీక్ష

* * *

గుంటూరు జిల్లా తెనాలిమండలం ఎరుకలపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అమరనాగలింగేశ్వర స్వామివారికి చరిత్ర ప్రసిద్ధమైన వల్మీకములేగాక సుందర మైన దేవాలయము, శ్రీవారి కళ్యాణ మండపములను శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి ఆశీస్సులతో ఏర్పాటు చేయడమైనది.

కమిటీ ఉపాధ్యక్షులగు శ్రీ బొంతా హరిశంకరరావుగారు దానంజేసిన వారి స్వంతభూమిలో ఒకవైపున శ్రీ అమరనాగలింగేశ్వరస్వామివారి దేవస్థానము నిర్మితమై, ఎనిమిది సంవత్సరముల క్రిందట విగ్రహప్రతిష్ఠ జరిగినది. ఇపుడు గోపురం నిర్మాణం జరిగి శిఖర ప్రతిష్ఠకు సిద్ధముగానున్నది. దాని ప్రక్కనే స్వయంభువ విగ్రహమైన విఘ్నేశ్వరుని విగ్రహానికి చిలకలూరిపేటకు చెందిన శ్రీ శింగంశెట్టి బెనర్జీ వగయిరాలు గుడిని నిర్మించినారు. సదరు దేవాలయమునకు గోపురం నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం గుంటూరుకు చెందిన శ్రీ మల్లంపాటి శ్రీరాంగారు చేపట్టినారు. శ్రీ ముళ్ళపూడి శ్యామశివప్రసాద్‌గారు కొంత స్థలాన్ని దానంగా ఇచ్చారు.

ఈ దేవాలయ సముదాయాల ప్రక్కనే ఇప్పటివరకు అంచనాల ప్రకారం ఆరులక్షల రూపాయల విలువగల కళ్యాణమండపం నిర్మించడం జరిగింది. శ్రీ స్వామి అభీష్టం మేరకు అందులోనే స్వామివారి ప్రశ్నామందిరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ కందేపి సాంబశివరావు వగయిరాలు శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారి అవిశ్రాంత కృషివల్ల ఇంతగొప్ప పథకాన్ని ఇంతవరకు పూర్తిచేయ గలిగారు. ప్రశ్నామందిరాన్ని అప్పటి తెనాలి మునిసిపల్ ఛైర్మన్, ప్రస్తుత తెనాలి శాసనసభ్యులు, స్వామి అత్యంత ప్రీతిపాత్రమైన భక్తుడు డాక్టర్ రావిరవీంద్రనాథ్‌గారు ది.27-1-91 న ప్రారంభించారు. తదుపరి ఇతరదాతలు, వితరణశీలులు, శ్రీ జాష్టి రాధాకృష్ణమూర్తి వగయిరాల సహకారంతో శ్రీవారి కళ్యాణ మండపం కొంతవరకు పూర్తిచేసి దాన్ని ది.27-1-93 న అప్పటి గుంటూరు జిల్లా జాయింటు కలెక్టరుగారు శ్రీ APV సుబ్బయ్య, IAS గారిచే ప్రారంభోత్సవం గావించబడింది. అసలు ప్లాను ప్రకారం ఇప్పటివరకు జరిగింది అసంపూర్తి కార్యక్రమమే. దాతల సహకారముంటే

కళ్యాణమండపాన్ని సంపూర్ణరూపంలో చూడవచ్చును.

ఆలయానికి ప్రాంగణం వుండాలనీ, అందులోనే శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారికి ఆశ్రమం నిర్మించాలనీ ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీలు సంయుక్తంగా నిర్ణయం గైకొన్నవి. ఆ పిలుపుమేరకు హైదరాబాదుకు చెందిన శ్రీ యం. సురేంద్ర దంపతులు 18 సెంట్ల భూమిని కొనుగోలు చేసి దానం చేశారు. ఇంకనూ, శ్రీ చక్కారామ మోహనరావు, మంచికలపూడి సాంబశివరావు, శ్రీ అంబటిరామయ్య, శ్రీ మంచిక లపూడి సైదులు చౌదరి, శ్రీ ఆత్మూరి సర్వేశ్వరరావుగారు, శ్రీ కృష్ణప్రసాద్‌గారు మిగతా స్థలసేకరణ, ఆశ్రమ నిర్మాణం వగయిరాలకు వాగ్దానాలు చేసియున్నారు. శ్రీ స్వామివారి ఆశీస్సులతో ఆ కార్యక్రమాలు సఫలీకృతం అవుతాయని ఆశిద్దాం.

శ్రీ అమరనాగలింగేశ్వర స్వామివారి దేవస్థానంలోని పుణ్యయజ్ఞవల్మీక క్షేత్రములో

విశేష పర్వదినములు

* * *

జనవరి - 26-27

శ్రీ అమరనాగలింగేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవములు అత్యంత వైభవోపేతముగా జరిపించుట. ఈ పర్వదినాలలో శ్రీ చిన్నిస్వామివారు శ్రీ అమ రనాగలింగేశ్వరస్వామివారికి వేదపండితుల సమక్షములో అభిషేకములు నిర్వహించి, 15 వేల మందికి అన్నదానముచేయుట విశేషము. సాంస్కృతిక కార్యక్రమములు, భజనలు, సత్సంగములు, నృత్యవేడుకలు కనులవిందుగా నిర్వహించుట.

శివరాత్రి పర్వదినం

శివరాత్రి పర్వదినాన శ్రీ చిన్నిస్వామివారి ఆధ్వర్యంలో శ్రీ అమరనాగలింగే శ్వరస్వామివారికి అభిషేకములు, భజన కార్యక్రమములు, సాంస్కృతిక వేదిక, శివరాత్రి జాగరణ నిర్వహింపబడును. పుణ్యదంపతులచే కదువేదోక్తముగా, పండితుల మంత్రోచ్ఛారణలతో "పార్వతీ పరమేశ్వర కళ్యాణము" కనులపండుగగా నిర్వహించి పాపప్రక్షాళనముగావించుట.

జూన్ - 8

శ్రీ చిన్నిస్వామివారి జన్మదినవేడుకలు వేలాది భక్తుల సమక్షములో వైభవముగా జరుపుట. సాంస్కృతిక కార్యక్రమములు, భజనలు, నాటకములు, నృత్యగీతాలాపనలు ప్రత్యేకత. జన్మదినవేడుక సందర్భంగా అన్నదానం.

నాగులచవితి

శ్రీ చిన్నిస్వామి ఈ పర్వదినాన శ్రీ నాగేంద్రస్వామి ఆవహించగా వేలాది భక్తులు ఓంకారనాదములతో, మేళతాళములతో, నాదస్వరముల మేళవింపుతో, గృహమునుండి ఊరేగింపుగా పూలబాటపై వచ్చి వల్మీకముపై ఆశీనురాలై వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ నాగేంద్రస్వామిని ఆవుపాలతో అభిషేకించుట. పూజాక్రతువులో అతిరౌద్రరసరౌద్రసత్యాత్మికయగు శ్రీ చిన్నిస్వామి వారి "అపూర్వ నాగనృత్య విన్యాసకేళి" ఈ నాగులచవితి పర్వదినాన చూచి తన్మయులై ధన్యతనొందవలనేగాని వర్ణింపనలవి కాదు. ఈ నృత్యవిన్యాసకేళిలో శ్రీ చిన్నిస్వామి ఆడుతూ కళ్యాణమండపంలో ప్రత్యేకంగా నిర్మించిన పీఠంపై ఆశీనులవుతారు. వేలాదిభక్తవరేణ్యుల సమక్షంలో కనులవిందుగా అలంకరింపబడిన వేదికపై, నిష్ణాతులయిన పండిత ప్రకాండుల దివ్యవేద మంత్రోచ్ఛాటనల ఘోషతో, పెక్కుమంది పుణ్యాదంపతులు వేలాది కలశములక్షీరము (ఆవుపాలు), కలశముల గంగాపన్నీటితో శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామివారికి "క్షీరాభిషేకము" తిలకించుటకు రెండు కన్నులు చాలవు. సామాన్య బాలికగా జన్మించి, 19 సంవత్సరముల వయస్సులో శ్రీ నాగేంద్రస్వామి ఆశీస్సులు - ఆవాహనతో శ్రీ చిన్నిస్వామి ఈ క్షీరాభిషేకము, గంగాజలము ఏకధారగా తలపై అభిషేకించుట శ్రీ నాగేంద్రస్వామియే ప్రత్యక్షముగా సాక్షాత్కరించినట్లుగా భక్తులను పునీతులను చేయుట అత్యంత అపురూపమైన దైవకార్యము. ఈ కలికాలములో మానవులు అతికొద్ది క్షీరముతోనే పుణ్య శివలింగమునకు అభిషేకము చేయుదురు. కాని మానవ అవతారంలో దైవాంశతో అలరించు శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి క్షీరాభిషేకము సాక్షాత్తు ఆ పరమాత్మ దర్శనభాగ్యముగా భావించుచూ, భక్తులు పరవశంతో పునీతులుగా తరియించు మహదవకాశముగా ఆనందించవలసిన రమణీయ దృశ్యము.

శ్రీ శ్రీ శ్రీ చిన్నిస్వామివారి

పూజా, ప్రశ్న కార్యక్రమములు - ఆదివారం

ఉదయం

09.30 శ్రీ చిన్నిస్వామి వారి పూజామందిరంలో పూజ - శ్రీ నాగేంద్ర స్వామి శ్రీ చిన్నిస్వామిని ఆవహించుట. మేళతాళములతో భక్తుల ఓంకారనాదములతో శ్రీ చిన్నిస్వామి పుణ్యవల్మీకక్షేత్రముచేరి, ప్రదక్షణములనంతరము భక్తులకు బొట్టుపెట్టుట.

10-11 పవిత్రయజ్ఞ పుణ్యనాగాభరణ వల్మీకముపై ఆశీనులయి, అనర్గళము, అపూర్వమైన, వేదమంత్రోచ్ఛాటనలతో, వెలుగుతూన్న కర్పూరజ్యోతులను తనపై అలంకరించుకుని, భక్తులు అందించు నారికేళములను (250-300) చేతులతోనే పగులగొట్టుట.

11-01.30 కళ్యాణమండపములోనున్న ప్రశ్నామందిరములో ఆశీనులై భక్తులను ఆశీర్వదించి నిమ్మకాయలు మంత్రించుట. ప్రశ్న కార్యక్రమముతో భక్తులకు భూత, వర్తమాన, భవిష్యత్తులను అడుగకనే వివరించుట. గృహ, గ్రహ దోష నివారణోపాయాలు తెలుపుట. అన్న ప్రాశన, నామకరణ, చెవులుకుట్టుట, ప్రత్యేక నిమ్మకాయ ప్రసాదించుట, దుష్టగ్రహపీడితులను దోషమునుండి విముక్తులు చేయుట, బాలకన్యలను దివ్యదృష్టితో కళ్యాణప్రాప్తిగా ఆశీర్వదించుట, సంతానములేక మానసికముగా కృంగిపోవుచున్న దంపతులకు పూజాక్రతువు నిర్వహించి, పూజావిధానము తెలియపరచి సంతానప్రాప్తి కలుగజేయుట. భక్తుల పలుసమస్యలకు పరిష్కారమార్గం చెప్పెదరు. వ్యాధిగ్రస్థులకు ఉపశమన మార్గము వివరించుట.

01.30-02.00 దేవాలయ ప్రాంగణప్రదక్షిణలు - ప్రత్యేక పొంగలి ప్రసాదములతో, మేళతాళములతో, భక్తుల ఓంకారనాదములతో శ్రీ మహాగణపతి, శ్రీ నాగేంద్రస్వామి, శ్రీ తులశమ్మ, శ్రీ అమరనాగలింగేశ్వరస్వాములకు నైవేద్యసమర్పణ. భక్తులకు తీర్థప్రసాదములనుగ్రహించుట.

ప్రత్యేక పొంగలికి దాతలెవరయినను ప్రతి ఆదివారము రుసుము చెల్లించి శ్రీ స్వామివారితో పొంగలికార్యక్రమము నిర్వహించవచ్చును.

02.00 భక్తుల ప్రశ్నా కార్యక్రమములు కళ్యాణమండపంలో నిర్వహించుట.

ఎంతమంది భక్తులు వచ్చినను శ్రీ స్వామి రాత్రివరకు ప్రశ్నాకార్యక్రమము జరుపును. పిదప శ్రీ చిన్నిస్వామి అనుగ్రహించిన భక్తులకు 'ప్రత్యేకపూజ' నిర్వహించి 'పీచుకొబ్బరికాయ' మంత్రించి 'యంత్రము' వేసి, కట్టియిచ్చెదరు. గ్రహ, గృహదోష నివారణకు ఈ క్రతువు జరిపెదరు.

ప్రశ్నా కార్యక్రమానంతరము శ్రీ స్వామి వాహనపూజ చేసి, భక్తులకు దివ్యతీర్థమును స్వయముగా అనుగ్రహింతురు. శ్రీ స్వామివారి తీర్థము దివ్యఔషదము శారీరక రుగ్మతల నుండి భక్తులకు విముక్తి.

శ్రీ నాగేంద్రస్వామి శ్రీ చిన్నిస్వామిని వీడి యజ్ఞవల్మీకముకేగుట. శ్రీ చిన్నిస్వామిగా గాఢసుషుప్తిలో, ధ్యానములో శ్రీ షిరిడిసాయిబాబా ఆత్మతో "ఆధ్యాత్మిక సంభాషణ" ఏడుభాషలలో - మరాఠీ, హిందీ, అరవం, మళయాలం, ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు - కృత, త్రేతా, ద్వాపర యుగముల జ్ఞాన, ధ్యాన, యోగ విధానాల వివరణలు - కలియుగ మారణహోమాల విశ్లేషణ - శ్రీ షిరిడి సాయిబాబా వారి దివ్యదైవ సందేశముల వివరణ.

ఆలయకమిటీ సభ్యులు

1. శ్రీశ్రీశ్రీ చిన్నిస్వామి వారు, గౌరవ అధ్యక్షులు
2. శ్రీ శింగంశెట్టి రాధాకృష్ణమూర్తి, అధ్యక్షులు
3. శ్రీ కందేపి సాంబశివరావు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు
4. శ్రీ బొంతా హరిశంకరరావు, ఉపాధ్యక్షులు
5. శ్రీ పసుపులేటి సాంబశివరావు, కార్యదర్శి
6. శ్రీ ముళ్ళపూడి శ్యామశివప్రసాద్, సంయుక్తకార్యదర్శి
7. శ్రీ దూళ్ళ శీతారామయ్య, కోశాధికారి

ఓం శ్రీ నాగసాయిరాం

శ్రీ నాగేంద్రస్వామి - శ్రీ షిరిడిసాయి - శ్రీ చిన్నిస్వామి

సాయిప్రభ మాసపత్రిక

హైద్రాబాద్

ఎడిటర్ : శ్రీభారం ఉమామహేశ్వరరావు

శ్రీభారం ఉమామహేశ్వరరావుగారు శ్రీ షిరిడిసాయి అనుగ్రహ ఆశీర్వాదాలతో గత 8 సంవత్సరములుగా శ్రీ సాయి ఆధ్యాత్మిక తమస్సులో తెలియచేయు సందేశాలను సాయిప్రభ మాసపత్రిక ద్వారా భక్తికోటికి అందజేస్తున్నారు. హైద్రాబాద్‌లోనే శ్రీ సాయి శ్రీ ఉమామహేశ్వరరావుగారికి శ్రీ చిన్నిస్వామివారి గురించి తెలియపరచిన దైవానుగ్రహ జీవనసరళి, దైవప్రేరిత ఆధ్యాత్మిక భవిష్యద్వాణి:-

"త్రేతాయుగములో మహర్షి వాల్మీకి తపస్సులొనరించిన పుణ్యస్థలము ఈ కలికాలమందు శ్రీ నాగేంద్రస్వామి ఆశీస్సులతో లోకోద్ధరణ కొరకై "పుణ్యక్షేత్రము"గా 1988వ సంవత్సరములో వెలుగులోనికి వచ్చినది.-శ్రీ చిన్నిస్వామి, ఎరుకలపూడి గ్రామమున శ్రీ షిరిడీబాబా అంశతో జన్మించి [శ్రీ నాగేంద్రస్వామి ఆశీస్సులు-ఆవాహనతో] ప్రతి ఆదివారం పవిత్ర వాల్మీకముపై ఆశీనురాలై వేదోక్త మంత్రోచ్చాటనలతో పూజా కార్యక్రమములు నిర్వహిస్తూ అశేషభక్తులను పునీతులను గావించుచున్నారు.

శ్రీ చిన్నిస్వామి ప్రారబ్దకర్మలను కలికాల దోషములను రూపుమాపు మాత. వాంఛలు, కోరికల కొరకే శ్రీ చిన్నిస్వామి వద్దకు వెళ్ళుచున్నారే కాని ఆధ్యాత్మిక ఉన్నతస్థితికి వెళ్ళుటలేదు. శ్రీ చిన్నిస్వామి సౌభాగ్య బ్రహ్మానంద ప్రసాదమును ప్రసాదించే ఆత్మస్వరూపురాలు. శ్రీ చిన్నిస్వామివారిని దర్శించిన భక్తులకు కష్టములు పరిష్కారమగు మార్గము అనుగ్రహించెదరు.

శ్రీ చిన్నిస్వామి సర్వగత సంస్థితురాలు. శ్రీ చిన్నిస్వామివారికి గృహస్థాశ్రమ ధర్మములు కానరావు. శ్రీ చిన్నిస్వామివారికి సాధుజన గోష్ఠి, సత్‌సంభాషణ, సాధుజన సంరక్షణ, పరోపకార చింతనగల సుగుణములన్నియు యున్నవి.

పూర్వజన్మలలో శ్రీ చిన్నిస్వామి యోగాభ్యాసముచేసి పరమహంస సచ్చితానంద యోగేశ్వర జ్ఞానము పొందినారు కావున ఈ జన్మలో శ్రీ సాయి అంశతో కారణజన్మురాలుగా దైవ ప్రచారమునకు నిర్దేంచింపబడినారు.

పుట్ట పూజ ముగిసి, ప్రశ్నాకర్యక్రమములు నిర్వహించిన పిదప శ్రీ చిన్నిస్వామివారిపై నుండి శ్రీ నాగేంద్రస్వామివారు నిష్క్రమింతురు. అంతట శ్రీ చిన్నిస్వామివారు బాహ్యస్మృతి కోల్పోయి పూర్వజన్మ స్మృతులు మేల్కొనగా తాతాజీ-తాతయ్య అని సంభోదించుచూ- 7 భాషలలో-ఒక్కొక్కసారి హిమాలయములకు, మానస సరోవరమునకు వెళ్ళినట్లుగా చెప్పచూ, చలిలో వణికిపోయినట్లు, శ్రీ చిన్నిస్వామి వారు బాహ్యస్మృతిలేకపోయినను ఒణికిపోవుటలోని అంతరార్థము-శ్రీ సాయిబాబా శ్రీ చిన్నిస్వామివారిని ఆధ్యాత్మిక స్థితిలో మానస సరోవరము చూపుతున్న కారణముగా భౌతికముగా శ్రీ చిన్నిస్వామివారు పుట్టక్షేత్రంలో బాహ్యస్మృతి లేకుండినను, ఒణికిపోవుట మానస సరోవరమును ఆవరించిన ప్రకృతిలోని వాతావరణ ప్రభావముగా భావించుట ఆధ్యాత్మిక విశ్లేషణ.

భవిష్యత్తులో శ్రీ సాయిబాబా శ్రీ చిన్నిస్వామివారిని దీక్షాపరురాలినిచేసి ఈషణత్రయముల నుండి విముక్తి గావించి, స్థూల, సూక్ష్మ, కారణ శరీర లక్షణములను విడదీసి, చూపించి, శరీరంలో ఉన్న దశవాయువులు చేయుపనులను భోదించి, ఆపైన జీవాత్మ పరమాత్మలకు కల బేధములను భోదించి, పరబ్రహ్మ మంటే ఏమిటో తెలుసుకొనగల స్థితికి తీసుకెళ్ళి యోగసిద్ధత్వమును పొందింపచేసి, సంచిత, ప్రారబ్ద, అగామి కర్మలు నశించగా అవధూతస్థితికి చేర్చెదరు."

ఓం నమశ్శివాయః
ఓం నమో శ్రీ నాగేంద్ర
ఓం నమో షిరిడి సాయిరాం